VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 8 పేజీలు : రెండణాలు

విశాలాంధ్ర

705335

సంపుటి 2 ★ విజయవాడ : ఆదివారం; జూన్ 21, 1953 ★ సంచిక 95

నిన్న ఖైదీల విడుదల : నేడు రిక్రూట్

కొరియా యుద్ధఖైదీలవిడుదలలో సింగ్మన్‌రీ కుట్ర

ఫ్యూసాన్ జూన్ 19

నిన్న కొరియా యుద్ధ ఖైదీల శిబిరంనుంచి సింగ్మన్‌రీ విడిచిపెట్టిన కమ్యూనిస్టులు కాని ఉత్తర కొరియా ఖైదీలను నేడు దక్షిణ కొరియా సేనలో రిక్రూటు చేసుకొంటున్నట్లు నేడొక ప్రకటన తెలుపబడింది.

మలయా స్వాతంత్ర్య వీరుల కోసం 300,00 యిండ్లు గాలింపు

సింగపూర్, జూన్ 19

అడవుల్లో దాగివున్న మలయావిప్లవకారులను సర్వనాశనం చేయడానికి పెద్ద ఎత్తున పదాతి, వైమానిక దాడి ప్రారంభించబడింది. కమ్యూనిస్టు తదితర స్వాతంత్ర్య యోధులకు అన్నం పెడుతున్నారని మలయాలో పోలీసులు 30 వేల యిండ్లు సోదా చేశారు.

ఇంతవరకు జరిగిన సోదాల్లోకెల్లా ఇది పెద్ద సోదాగా భావించబడుతున్నది.

అమెరికా రక్త పిపాసకు రోజెన్‌బర్గు దంపతుల బలి

ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కాలదన్ని, అమాయకులైన విజ్ఞానవేత్తల హత్య

మృత్యుముఖంలో సైతం తప్పుడు వాఙ్మూలంతో ప్రాణాలు రక్షించుకోడానికి శాస్త్రజ్ఞుల నిరాకరణ

న్యూయార్కు, జూన్ 19

అమెరికా ప్రభుత్వంవారు రోజెన్‌బర్గు దంపతులపై మరణశిక్షను ఈవేళ రాత్రి అమలుజరిపారు. ఎలక్ట్రిక్ కుర్చీలో వారిని కాల్చి చంపారు. మరి కొద్ది నిమిషాలకు ఇది జరుగుతుందనగా, ఎథెల్ రోజెన్‌బర్గు తనకూ, తనభర్త జూలియస్‌కూ ప్రాణభిక్ష పెట్టవలసిందని ఐసెన్‌హోవరుకు అభ్యర్థనను పంపింది. దాని నతడు నిరాకరించాడు.

సింగ్ సింగ్ జైలులో ఈవేళ రాత్రి (ఇండియా కాలమానం ప్రకారం 20 వ తేదీ తెల్లవారుజాము 5 గంటల 36 నిమిషాలకు) మొదట జూలియస్ రోజెన్‌బర్గ్‌ని చంపారు. ఆతరువాత పది నిమిషాలకు అదేకుర్చీలో ఆయన భార్య ఎథెల్‌ను చంపారు.

ఐసెన్‌హోవర్ కసాయి బేరాలు

అమెరికాకు వ్యతిరేకంగా సాగుతూన్న ఇతర కుట్రలను గురించి తమకు ఆచూకీ ఇస్తే, తమను క్షమించి విడిచి పెడతామని అమెరికా ప్రభుత్వం లోగడ ఒక బేరం పెట్టింది. ఇప్పుడు, చివరి ఘడియలోనైనా రోజెన్‌బర్గు దంపతులు తమకు లొంగివచ్చి, ఈ షరతుకు ఒప్పుకుంటారని, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అనుకున్నట్లుంది. అటువంటి వార్త రోజెన్‌బర్గు దంపతులనుండి వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకునేందుకు ఐసెన్‌హోవరూ, అతని అటార్నీ జనరలూ (ప్రభుత్వ న్యాయవాది) తమ కార్యాలయాలలో సిద్ధంగా కూర్చున్నారు.

కాని రోజెన్‌బర్గు దంపతులు పల్లెత్తు మాటకూడా పలుకకుండా, చనిపోయారన్న వార్త మాత్రమే వారికి అందింది.

మృత్యుముఖంలోకూడా చలించని ధీరులు

దంపతులను వధ్యశాలవద్దకు తీసుకు వెళ్ళేటప్పుడు, ఒకరికొకరు కనబడకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వాధికారులన్నారు. అందుకే ముందు జూలియస్‌ను తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు.

జూలియస్ తెల్లనిచొక్కా, గోధుమరంగు పంట్లాము తొడుక్కొని ఉన్నాడు. చెక్కుచెదరని మనోనిబ్బరంతో, ధీరంగా, ఒకరి సహాయం లేకుండానే నడిచివెళ్ళి ఎలక్ట్రిక్ కుర్చీలో కూర్చున్నాడు. ఆయన మొహంలో భయమూ, విచారమూ ఏకోశానాలేదు. గాంభీర్యం ఉట్టిపడుతూంది.

ముందు యూదుమత గురువు, వారి మతగ్రంథంలోని భాగాలను చదువుతూ వధ్యశాలద్వారంవరకు నడిచివెళ్ళాడు.

ఎథెల్

జూలియస్ చంపిన తరువాత, పదినిమిషాలకు ఎథెల్‌ను తీసుకువచ్చారు.

ఆమెకూడా, తన భర్తలాగానే, తన నెవరూ పట్టి నడిపించనక్కరలేదని చెప్పి, గంభీరంగా నడుచుకుంటూ వెళ్ళింది.

“మృత్యు గహ్వరంలోకి నేను పోతున్నప్పటికీ, దుష్టశక్తులకు జంకను,” అని యూదుమత గురువు, తమ మత గ్రంథంలోనుంచి, ప్రార్థన వాక్యాలు చదువుతూ ముందు నడిచాడు.

ఎథెల్ వెంట, జైలులో ఆమెదాదిగా ఉండిన ఇవాన్సుకూడా వధ్యశాలవరకు వెళ్ళింది. ఎలక్ట్రిక్ కుర్చీ చేరువకు రాగానే, ఎథెల్, ఇవాన్సు దగ్గర వీడ్కోలు తీసుకుంటూ, ఆమెను కౌగిలించుకొని, ముద్దుపెట్టుకుంది. జైలు ఉద్యోగినిఐనా, ఇవాన్సు కన్నీరు ఆపుకోలేకపోయింది. అక్కడ ఉండి ఆ ఘోరాన్ని చూడలేక, పారిపోయింది.

ఊహింపరాని ఘోరం

ఎలక్ట్రిక్ కుర్చీ అంతా ఇనుముతో చేసినది. అందులో కూర్చోబెట్టి, గుండెకు, కాళ్ళకు ఇనుప పట్టీలను బిగించికట్టి, తలపైన ఒక ఇనుపటోపీ పెట్టి విద్యుత్ ప్రసారం పోనిస్తారు. కొద్ది సెకండ్లకు మనిషి చనిపోతాడు.

కాని, రోజెన్‌బర్గు దంపతుల విషయంలో ఇలా జరుగలేదు. జూలియస్‌కు మూడుసార్లు విద్యుత్ ప్రసారం చేశారు. ఆయన చనిపోవడానికి 2 3/4 నిమిషాలు పట్టింది.

ఎథెల్ విషయంలో మరీ ఘోరం జరిగింది. ఆమెపై అయిదారుసార్లు విద్యుత్ ప్రసారం చేశారు.

మొదటి ప్రసారం అయిన తరువాత వైద్యులు వచ్చి ఎథెల్‌ను తనిఖీ చేశారు. బాధతో ఆమె శరీరం విరుచుకుంది. అక్కడున్న పక్కన ఉద్యోగులతో గుసగుసలు జరిగిన పిమ్మట ఆమెను కట్టిన పట్టీలను సరిచేశారు. ఆ విధంగా అయిదుసార్లు జరిగింది. ఆ తరువాత, వైద్యులు తనిఖీచేసి, ఆమె చనిపోయిందన్నారు. ఈ విధంగా, ఆమె చనిపోవడానికి 4½ నిమిషాలు పట్టింది.

విద్యుత్ ప్రసారంతో కాలిపోయిన వారిద్దరి శరీరాలను, జైలు అధికారులు హాస్పిటలు మంచంమీద పెట్టి త్వరత్వరగా తరలించుకుపోయారు.

చనిపోయిన తరువాతకూడా వారి ముఖం గంభీరంగానే ఉన్నాయి.

వీరిద్దరిపై మరణశిక్ష అమలుజరగడాన్ని పదిమందిసాక్షులు తిలకించారు. గదిలో ముగ్గురు, ప్రత్యేకంగా నియమించబడిన విలేఖరులున్నారు.

సుప్రీంకోర్టుజడ్జీల నిర్ణయం

రోజెన్‌బర్గు దంపతులను ఈవిధంగా చంపడానికి కొంత ముందుగా వారిపై మరణశిక్షను ఆపుచేయుటకు వీలులేదని సుప్రీంకోర్టు జడ్జీలు అధికసంఖ్యాక వోట్లతో నిర్ణయించారు.

ఈ మరణశిక్షను తాత్కాలికంగా ఆపుతూ జస్టిస్ విలియండగ్లస్ (జడ్జీలందరిలోకి చిన్నవాడు) [illegible] చేసిన నిర్ణయం చెల్లనేరదని జడ్జీలు తీర్పు చెప్పారు. తీర్పుకు అనుకూలంగా 6 గురు జడ్జీలు, వ్యతిరేకంగా ముగ్గురు వోటు చేశారు.

ఈతీర్పు జరిగిన వెంటనే, క్రొత్తగా క్షమాభిక్షకు అర్జీ పెట్టుకునే అవకాశం [illegible], మరణశిక్ష [illegible] రోజెన్‌బర్గు దంపతుల తరఫు న్యాయవాది ఇమాన్యుయల్ బ్లాక్ [illegible] కాని, జడ్జీలు [illegible] నిరాకరించారు.

ఆ పైన, [illegible] ఐసెన్‌హోవర్‌కు ప్రాణభిక్ష అభ్యర్థన పంపించి, న్యాయవాది బ్లాక్ [illegible] అధ్యక్షుని [illegible] తీసుకువెళ్ళారు.

ఐసెన్‌హోవర్ నుండి యేలాంటి సమాధానం రాకుండానే, అక్కడి కాపలాసైనికులచేత అతనిని బయటకు పంపించారు. “ఇక లాభంలేదు” అని ఆ న్యాయవాదిఅంటూ వచ్చేశాడు. ఐసెన్‌హోవర్ నిరాకరణ తెలిసిన కొద్ది నిమిషాలకు రోజెన్‌బర్గు దంపతులను చంపారు.

రోజెన్‌బర్గు దంపతుల ప్రాణాలకోసం రెండేళ్ళ పోరాటం

సోవియట్ ప్రభుత్వం తరఫున గూఢచారులుగా వ్యవహరించి, రోజెన్‌బర్గు దంపతులు అటంబాంబు రహస్యాలను దొంగిలించారన్న నేరాన్ని మోపి, అమెరికా ప్రభుత్వం వీరిపై రెండేళ్ళనాడు మరణశిక్ష విధించింది. ఆనాటినుండి నేటివరకు అప్పీలుమీద అప్పీలుతో, ఈ శిక్ష వాయిదాపడుతూ వచ్చింది.

జూలియస్ రోజెన్‌బర్గు (35 ఏళ్లు) అమెరికాలో అభ్యుదయకాముకుడైన ఒక అణుశాస్త్రవేత్త, అతని భార్య ఎథెల్ (37 సంవత్సరాలు) కూడా శాస్త్రవేత్త. వీరికి ఇద్దరుబిడ్డలు. ఎథెల్ సోదరుడు ఒక నేరంలో ఇరుక్కొన్నప్పుడు, రోజెన్‌బర్గు దంపతులపై గూఢచారి నేరంమోపితే అతనిని క్షమిస్తామని అమెరికా వ్యతిరేక కుట్రల విచారణ సంఘంవారు బేరం పెట్టారు. ఆ నీచుడు అందుకు ఒడిగట్టాడు.

రోజెన్‌బర్గు దంపతులు నిరపరాధులు — వారి ప్రాణాలను కాపాడవలసిందని ప్రపంచ ప్రజలంతా ఏకకంఠంతో ఆందోళన చేశారు. ఆ దంపతుల ముద్దుబిడ్డలిద్దరూ, తమ తల్లిదండ్రుల ప్రాణాలను కాపాడవలసిందని ఐసెన్‌హోవర్‌కు ఈమధ్యనే విజ్ఞప్తి చేసుకున్నారు.

అయినా లాభంలేకపోయింది. గూఢచారుల నేరంమోపి, సాధారణ పౌరులను మరణశిక్షకు బలిచేయడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి.

నిర్ణీత సమయంకన్నా, కొంచెం ముందుగానే వీరిద్దరినీ చంపారు. అందుకు కారణం, అనుకున్న సమయాని కయితే, సరిగ్గా యూదుల పవిత్ర ప్రార్థనదినం ప్రారంభమయిన సమయానికే వారిని చంపవలసి వస్తుంది — అని మతదృష్ట్యా వ్యతిరేక భావాలకు అవకాశం కలిగిస్తుందనే అభిప్రాయంతోనే అలా చేశారు.

రోజెన్‌బర్గు దంపతులు

ఎథెల్ — జూలియస్

సిగ్గుచేటు

రోజెన్‌బర్గ్ దంపతుల న్యాయవాది వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 20

“అమెరికాకిది సిగ్గుచేటు” అంటూ, రోజెన్‌బర్గు దంపతుల మరణవార్త వినగానే, వారి న్యాయవాది ఎమాన్యుయల్ బ్లాక్ వ్యాఖ్యానించాడు.

బ్లాక్ తన మిత్రులతో హోటల్ గదిలో వుండగా రేడియో ఈమరణవార్తను ప్రసారం చేసింది. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

“అమెరికా ప్రజాతంత్రం రోజెన్‌బర్గు దంపతులతోపాటు మరణించింది. అమానుషమైన క్రూరమైన చర్య ఇది. అటార్నీ జనరల్ హెర్బర్ట్ బ్రౌనెల్ దీనికి ప్రధానంగా బాధ్యుడు. అమెరికా గౌరవప్రతిష్ఠలను కాపాడటంలో అతడు విఫలుడయ్యాడు.”

‘ప్రాణం ఉండగానే న్యాయం అవసరం ఆ న్యాయాన్ని మేమర్థించుతున్నాం’

ట్రూమన్‌కు రోజెన్‌బర్గ్ దంపతుల లేఖ

గత జనవరిలో ట్రూమనుకు విజ్ఞప్తిచేస్తూ, రోజెన్‌బర్గు దంపతులు చేసిన ఈ ప్రకటన హృదయమున్న వారినందరినీ ద్రవింపచేస్తుంది. తాము చేయని నేరాన్ని చేసినట్లు ఒప్పుకొని ప్రాణాలు రక్షించుకొనే నీచానికి ఒడిగట్టలేదు వీరు. విజ్ఞప్తి పూర్తి పాఠాన్ని క్రింద ఇస్తున్నాం.

మేం భార్యాభర్తలం. వివాహబంధం మమ్మల్ని ఒకటిచేసింది. మా సహప్రేమ ఫలం ఇద్దరు బిడ్డలు. మా చిన్న కుటుంబానికి చెప్పరాని విషాదాన్ని మాకు విధించిన శిక్ష కలుగజేస్తుంది. అంతేగాదు. మానవ జీవిత విలువలను గౌరవించే నాగరికత అమెరికాలో నశించిపోయేందుకు నాంది మా శిక్ష. అందుచే ఈ శిక్షను రద్దు చేయాలని కోరుతున్నాం.

[illegible] ప్రచారం

మేం గత రెండేళ్ళుగా [illegible]. మా బిడ్డలనుండి వేరైపోయాం. [illegible], మానవ జీవిత ప్రవాహం నుండి వేరుపడిపోయాం. మేము ఏమంత భాగ్యవంతులం గాము. [illegible] గామం. ఒక్కొక్కసారి దారిద్ర్యబాధలకు గురి అయినాం. [illegible] సాధారణ ప్రజలం.

[illegible] ఈ నేరారోపణలు [illegible] పోయినట్లయితే, మా జీవితాలను [illegible], ఏకొద్దిమందిలో [illegible] ప్రపంచానికి [illegible] జీవించే ఆ కోట్లాది ప్రజలలాగానే మేమూ జీవించియుండేవాళ్ళం. మేమీ తీర్పును అంగీకరించి, అపరాధం చేసినట్లు ఒప్పుకున్నట్లయితే, మామూలు పద్ధతిలో పశ్చాత్తాపం ప్రకటించి విలపించినట్లయితే, కోర్టు బహుశా చాలా త్వరగా మా శిక్షలను తగ్గించియుండవచ్చు. కాని మేమీ పద్ధతికి అంగీకరించలేము.

సోవియట్ గూఢచారులనే నేరం మోపి మమ్మల్ని అరెస్టు చేశారు. [illegible] తీవ్రమైన ఉద్రేకాలను రెచ్చగొట్టి, వ్యతిరేకతతో భయాలను రెచ్చగొట్టడానికి, తత్ఫలితంగా [illegible] భావాలను అమెరికాలో కలుగజేస్తుంది.

ఈ నేరంలోని “పత్యాన్ని” [illegible]. “మనదేశం అటంబాంబులకు గురి అయ్యే ప్రమాదం ఉంది. సోవియట్ మనలను ధ్వంసం చేస్తుంది. గూఢచారులద్వారా అటం రహస్యాన్ని అది సాధించింది.” అన్న ఈ ప్రచారం జనంలో నాటేటట్లు చేశారు. [illegible] మాపై జడ్జీ [illegible].

[illegible] నేరం [illegible] డేవిడ్ గ్రీన్‌గ్లాస్‌-అతనిభార్య రూత్, వారిద్దరూ ఇచ్చిన సాక్ష్యం పైనే ఆధారపడింది. [illegible] ఈ విషయమే [illegible].

[illegible] ప్రాణాలను కొద్ది [illegible] రక్షించుకోడానికి [illegible], ప్రభుత్వానికి “తోడ్ప[illegible]”గా వ్యవహరించిన ద్రోహుల సాక్ష్యాలను ఆధారం చేసుకుని ఎంతటి కఠిన శిక్ష విధించుతున్నారు? అమెరికాచరిత్రలో ఎన్నడూ ఒక సివిల్ కోర్టులో యుద్ధ కాలంలోగాని, శాంతి కాలంలోగాని గూఢచారులనే నేరానికి మరణశిక్ష విధించబడలేదు.

అన్నిటికన్నా తీవ్రమైన దేశద్రోహ నేరానికి, అమెరికాలో రాజ్యాంగ చట్టం ఏర్పడిన నాటినుంచి నేటివరకు ఇద్దరికే శిక్షలు విధించబడినాయి. కాని వారిని ఉరి తీయలేదు. అందుచే శిక్షలను తగ్గించమంటున్నామంటే, అది న్యాయంకోసం. అంతేగాని భిక్షపెట్టమని, కరుణచూపమని వేడుకోడంలేదు.

మాకు విధించిన శిక్షలకు ప్రపంచమంతటా ప్రజలు చూపించుతున్న సానుభూతి కూడా ఇందుకు నిదర్శనం.

ఈ శిక్ష ఆటవిక దశకు తిరోగమించడాన్ని సూచిస్తోంది. ఇందుకు ప్రపంచ ప్రజానీకం జుగుప్స చెందుతోంది.

ప్రపంచప్రజలు మాపట్ల సానుభూతి చూపుతున్నారంటే, బహిరంగంగా అసమ్మతిని చూపుతున్నారంటే, దాని అర్థం, మా మరణశిక్షలు అమలుజరిగితే అమెరికా వారసత్వమూ పరువు ప్రతిష్టలూ నాశనమవుతాయని భయపడుతున్నందువలననే. కావాలని మా ప్రాణాలను అర్పణ చేస్తున్నారనేదే వారి [illegible].

ఇతరుల [illegible] వినండి మీ అంతరాత్మతోనే ఆలోచించండి. ప్రాణాన్ని అమూల్యంగా ఎంచేటట్లు అంటే, ప్రాణం తీయడాన్ని నిరసించేటట్లు [illegible], మానవతాబుద్ధితో ఆలోచించండని కోర్టుకు విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రాణం ఉండగానే అందరికీ న్యాయం కలగాలి. అట్టి న్యాయాన్ని మేం అర్థించుతున్నాం.

మృత్యుముఖంలో ఉన్నా అంతరాత్మను అమ్ముకోము

★

తప్పుడు సాక్ష్యాన్ని నిరాకరిస్తూ రోజెన్‌బర్గ్ దంపతుల ప్రకటన

“మమ్మల్ని ఉరితీస్తే, అది అమాయక ప్రజల హత్య” అన్నమాట. [illegible] అమెరికా ప్రభుత్వం” అంటూ తప్పుడుసాక్ష్య [illegible] ప్రభుత్వానికి [illegible] ప్రకటిస్తున్నాం.

“అమెరికా ప్రభుత్వం [illegible] ఒక [illegible] ప్రభుత్వంతో [illegible] మా ప్రాణాలు రక్షించబడతాయని ప్రభుత్వం [illegible] అటార్నీ జనరల్ తెలియజేశాడు.

“మేం నిరపరాధులం [illegible] ఖండించమని అనుకుంటున్నారే ప్రభుత్వం మా నేరం [illegible] సందేహాన్ని వెలిబుచ్చుతోంది.

“తప్పుడు విచారణకు సంబంధించిన కల్మషమైన భోగట్టాను, అమానుష శిక్షను పుష్టిచేయడానికి మేము సహాయపడం.

“తప్పుడు సాక్ష్యాలు చెప్పడానికి, [illegible] అమెరికా [illegible], మృత్యువు [illegible]. ఈ [illegible] లొంగిపోము.

“మానవ ప్రతిష్ఠ, అంతరాత్మ విశ్వాసాలపట్ల మాకున్న గౌరవాన్ని అమ్ముకోలేం. న్యాయం అనేది ఎక్కువ ధర చెల్లించే వాడికి అమ్మే అంగడివస్తువు కాదు.

“మమ్మల్ని ఉరితీస్తే, అది అమాయక ప్రజలను హత్యచేయడమన్న మాట. ఇందుకు [illegible] బాధ్యత అమెరికా ప్రభుత్వానిది.

“మేము జీవించినా సరే, మరణించినా సరే, మా [illegible] చరిత్ర [illegible] చేస్తుంది.”

రెండవ విజ్ఞప్తి

[illegible] రోజెన్‌బర్గు దంపతులిలా అన్నారు:

“[illegible] దేశం. ఈ దేశాన్ని మేము [illegible]. మా [illegible].”

హంతకులు

అదిగదిగో చూడుసఖా
అమెరికనుల రూపురేఖ!
ప్రత్యహమ్ము ప్రభవించును
అత్యంత నవీన మేదో
హత్యాకాండ అమానుష
కృత్యాలకు అంతులేదు
నిత్యాలయ నిర్మాతలు
మృత్యుదేవతా భ్రాతలు
కాపురమున్నట్టి నేల
కాపురుషుల కాలవాల
మదిగదిగో చూడుసఖా
అల్లదిగో అమెరికా!

పసిపాపను నాపుటకై
ప్రగతి నిరోధించుటకై
ఆశపోతు వ్యాపారులు
హంతకులను మేపుదురట
వెంజెట్టీసాకోనుంచి
విల్లీ మెగీ వరకును
గుండెలు తీసిన బంటులు
చండశాసనులు హంతకులు
అదుగదుగో చూడు సఖా
అమెరికనుల రూపురేఖ!

నవయువకుల మెదడులలో
శవసందేశాలు నింపి
కొరియాలో హత్యచేయ
పురిగొల్పారదిగదిగో
బాలెంతల పసిపాపల
క్రొన్నెత్తురు మడుగులలో
నానాదేశ పతాకల
నానబెట్టినా రదిగో
అంతులేని సంతృప్తిలేక
పాశవికత పూర్తికాక
నిరాహారు నిస్సహాయ
నిర్బంధిత ఖైదీలను
ఊచకోత కోయుటకై
ఉద్యమించినారదిగో
అదిగదిగో చూడుసఖా
అమెరికనుల రూపురేఖ!

అంతరాత్మనే మూగగ
అణువులుగ సద్భావం
కనుపించగ అపస్వరులు
అనుకొన్నారిలా తమలో:
“కాగా మనమేమిచేయ
గలమిలాంటి మనుష్యులను”
ఆయువును అణచివేసి
హత్యాకాండకు పూనిరి
అదిగదిగో చూడుసఖా
అమెరికనుల రూపురేఖ!
వెనవెనుకని నిర్బంధితో
వీరవరులు ఆవజాన
హాయిగాను గొంతునెత్తి
ఆలాపించిరి గానము!
తుది గొంతుకలో స్వరాలు
ఉదయిస్తూన్నంత వరకు
నేలకు దుల్లిన గొంతులు
సేవించినవి శ్రుతులను
మృత్యుభ్రాతల కంఠా
లుచ్చైస్స్వరమున నేటికి
“కాగా మనమేమి చేయ
గల మిలాంటి మనుషుల”నని
ఘోషిస్తూనే వున్నవి
కోపిస్తూనే వున్నవి
అదిగదిగో చూడు సఖా
అమెరికనుల రూపురేఖ!
ఈ పిశాచ నర్తనాన్ని
ఈ రాక్షస నర్తనాన్ని
బడిలో తల్లుల వడిలో
గుడిలో నడి అంగడిలో
జగమంతా జనమంతా
చెప్పుకొందు రిది యంతా
మానవతను మహోతమాను
మరణశయ్యపై నుంచిన
అమెరికనుల అసురగాథ
ఆలాపించెదరంతా
మనిషిలాగ మనగల్గే
మనుషులున్న చోటల్లా
సాశ్రుపూర నయనమ్ములు
సంస్రవించు నీగానం
అదిగదిగో చూడుసఖా
ఆశపోతు మృత్యుభ్రాత
అమెరికా ప్రభుత్వనేత
[illegible]!

[[illegible] గీతానికి స్వేచ్ఛానువాదం
అనువాదకుడు : కృష్ణమూర్తి.]

శ్రీ జినరాజదాస మృతి

మద్రాసు, జూన్ 19

దివ్యజ్ఞాన సమాజం మాజీ అధ్యక్షుడు శ్రీ సి. జినరాజదాస నేటి ఉదయం 5-30 గంటలకు అమెరికాలో ఇల్లినాయిస్‌లో మరణించారని అడయార్‌లోని దివ్యజ్ఞాన సమాజంవారికి కేబుల్ వార్త అందింది. ఆయన వయస్సు 78.

1946 నుండి 1953 వరకు ఆయన దివ్యజ్ఞాన సమాజానికి అధ్యక్షులుగా [illegible].

దుర్గావిలాస్
మిలిటరీ భోజన హోటల్
గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2
సమర్థులైన [illegible] వారిచే ప్రారంభింపబడినది. ప్రశస్తమైన భోజనపదార్థములు అనుభవంగల పనివారలచే తయారు చేయబడిన పసందైన భోజనం పెట్టబడును.
మీరాక కెదురుచూచుచున్నాం.

"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చేవరకు విశ్రమించము"

విశాలాంధ్ర

21—6—53 ఆదివారం ,

ఘోరకలి

అబ్బ! ఎంత ఘోరకలి !
ఎంత దారుణం !!

ప్రపంచ ప్రజా ఘోషను కాలదన్ని, అణుశాస్త్రజ్ఞులు, అమాయకులు, నిర్దోషులూ అయిన రోజెన్‌బర్గు దంపతుల్ని అమెరికన్ కసాయి ప్రభుత్వం నిన్నరాత్రి ఉరితీసింది.

ఎవరి ప్రాణాలను కాపాడాలని ప్రపంచం పరిపరి విధాల పరితపించిందో, ఏ నిరపరాధుల్ని అమెరికన్ సామ్రాజ్యవాదుల ఉరి కంబాల నుంచి తప్పించాలని ప్రపంచ ప్రజ ఘోషిల్లిందో ఆ రోజెన్‌బర్గు యువ దంపతుల్ని అమెరికన్ రాక్షస ప్రభుత్వం నిన్నరాత్రి హత్య చేసింది.

ఈ దారుణ హత్యా వార్త వినగానే ప్రపంచం నిర్ఘాంతపోయింది; విలపించింది; ఉద్రిక్తత చెందింది.

రెండేళ్లుగా మృత్యుగహ్వరంలో నివసిస్తున్న రోజెన్‌బర్గు దంపతులను ఉత్త పుణ్యానికి ఉరితీయవద్దనీ, ఈ ఘోరకలిని ఆపమని ప్రపంచమంతటా బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది. క్రైస్తవ మతాధిపతి పోపు దగ్గర నుంచి గనుల్లో పనిచేసే సామాన్య కార్మికుని వరకూ యావన్మందీ యీ ఉరిశిక్షను రద్దుచేయ మన్నారు. రోజెన్‌బర్గు దంపతుల ముద్దు బిడ్డలు ఏడుస్తూ తమ తల్లిదండ్రులను విడుదల చేయాలని అమెరికన్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

ఎంత ఆందోళన జరిగితేనేం !
ఎంత ఘోషిల్లితేనేం !!
పసికందులు ఎంత ఆక్రందిస్తేనేం !!!

తన రక్తసిక్తమైన కబంధ హస్తాలతో ప్రపంచాన్నే కబళించాలని చూస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం శాంతి ప్రియులైన యీ దంపతులను ఉరితీసి వేసింది.

ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతిన బట్టిన రోజెన్‌బర్గ దంపతులను ఉరితీయాలన్న ఉబలాటంలో అమెరికన్ ప్రభుత్వం సామాన్య న్యాయ సూత్రాలనుకూడా మంట గలిపింది. అణురహస్యాలను రష్యాకు అందజేశారంటూ వచ్చి అబద్ధమైన ఆరోపణ పెట్టింది. ఈ ఆరోపణను రుజువుపర్చడానికి సాక్ష్యం శూన్యమైనా, పట్టుబట్టి మరణ శిక్ష వేయించింది. కొరియా యుద్ధం జరుగుతుండగా సోవియట్టుపై ద్వేషభావం రగులుకొల్పడానికై అమెరికన్ ప్రభుత్వం ఈ నేరాన్ని ఆరోపించింది. ఇప్పుడా యుద్ధం సమాప్తి చెందుతున్న సమయంలోకూడా ఆ మరణశిక్షను రద్దు చేయడానికి నిరాకరించింది.

ఏమైతేనేం ! అమెరికన్ ప్రభుత్వం కావాలని రోజెన్‌బర్గు దంపతులను చంపేసింది,

అమెరికన్ సామ్రాజ్యవాదం ఎంత క్రౌర్యానికి పాల్పడినా, న్యాయానికీ, నిజానికీ నిలబడ్డ రోజెన్‌బర్గ దంపతులు అదరూ - బెదరూ లేకుండా చిరునవ్వులతో ఉరి కంబాల నెక్కారన్న వార్త విన్నప్పుడు మాత్రం ఒళ్లు పులకరిస్తున్నది.

రోజెన్‌బర్గు దంపతులు అమెరికన్ అధ్యక్షునికి పంపుకున్న విజ్ఞప్తి, కోర్టుల్లో యిచ్చిన వాఙ్మూలాలనూ తలచుకుంటే ప్రతివారికీ హృదయం స్పందిస్తుంది.

"శాంతి సమయంలోగాని, యుద్ధ సమయంలోగాని అమెరికన్ చరిత్రలో యిదివరకెన్నడూ గూఢచారి నేరానికి సివిల్‌కోర్టు ఉరిశిక్ష వేయలేదు.

"మా శిక్షల్ని తగ్గించమంటున్నప్పుడు మేము దయాదాక్షిణ్యాల కోసం బిచ్చమెత్తడంలేదు. న్యాయం కల్గించమని మాత్రమే అడుగుతున్నాం.

"మేము నిర్దోషులం; మీలో ఏమాత్రం మానవత్వం ఉన్నా ఆలోచించండి. న్యాయం చేయండి.

"మమ్మల్ని గనుక ఉరితీస్తే, అమాయక పౌరుల్ని హత్యచేసినట్లు. ఇది అమెరికాకు సిగ్గుచేటు."

ఇలాంటి విజ్ఞప్తుల నన్నిటినీ అమెరికన్ ప్రభుత్వం కాలరాసింది.

19 వ తేదీ రాత్రి రోజెన్‌బర్గ దంపతులను ఉరితీసింది.

న్యాయానికి నిలబడి తమ ప్రాణాలను బలిదానం చేసి ప్రపంచానికి ఆదర్శ ప్రాయులైన రోజెన్‌బర్గ దంపతులకు యివే మా జోహారులు. వారి ముద్దుబిడ్డల కిద్దరికీ యివే మా సానుభూతి వచనాలు.

రోజెన్‌బర్గ దంపతుల ప్రాణాలను బలిగొన్న ఈ అమెరికన్ ఘోరకలిని ప్రపంచం ఎన్నటికీ మరవదు, దీనికి తగిన ప్రతిఫలం అమెరికా అనుభవించక తప్పదని భావిస్తున్నాం.

అమెరికన్ లైబ్రరీలలో పుస్తకదహనకార్యక్రమం

"కమ్యూనిస్టు వ్యతిరేకత" తీసుకుంటున్న వికృతస్వరూపం

న్యూయార్కు, జూన్ 17

విదేశాలలో అమెరికన్ సమాచారశాఖవారు నడుపుతున్న 285 లైబ్రరీలలో కొన్ని పుస్తకాలను "అభ్యంతరకర" ముద్రవేసి తగుల బెడుతున్న ఉదంతం ఇక్కడ బయటపడి ప్రజాస్వామ్య వాదులందరినీ చకితులను చేసింది.

గత సోమవారంనాడు విదేశాంగ కార్యదర్శి డల్లెస్ మాట్లాడుతూ, లైబ్రరీలనుంచి అనేక పుస్తకాలను తీసివేయడమేగాక, పుస్తకాలను తగుల బెట్టారని కూడా వెల్లడించాడు.

ఈ తగులబెట్టడంలో కూడా ఒక క్రమమంటూ లేనట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టులు, వారి సహచరులు వ్రాసే పుస్తకాలేగాక, కమ్యూనిస్టు వ్యతిరేకులుగా పేరు పొందిన నీగ్రో వాల్టర్ వైట్ లాంటివారు వ్రాసిన పుస్తకాలకు కూడా ఇదేగతి పడుతున్నది. సెనేటర్ మెకార్తీ ఉపసంఘం సాగిస్తున్న విచారణల ఫలితమే ఇది అని తెలుస్తోంది.

సెనేటర్ల రిపోర్టు

యూరప్ పర్యటనకు ఇటీవల వెళ్ళిన ఇద్దరు సెనేటర్లు అమెరికా సమాచార శాఖవారి లైబ్రరీలలో కమ్యూనిస్టు సాహిత్యం నిండిగా వుందని రిపోర్టు చేశారట. వెంటనే అమెరికన్ విదేశాంగ శాఖవారు విదేశాలలోని తమ లైబ్రరీలకు ఒక ఉత్తర్వు జారీచేస్తూ, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు పాలసీని అనుసరించేవారు, ఇతర వివాదాస్పదమైనరచనలు చేసేవారు వ్రాసిన పుస్తకాలన్నింటినీ తొలగించవలసిందిగా కోరారు. ఏయే రచయితల పుస్తకాలు వుండరాదో ఒక జాబితా పంపుతూ, ఆ జాబితాలోలేని రచయితల విషయంలో ఆయా అధికారులు చర్య తీసుకోవచ్చునని సూచించబడింది.

ఈ ఉత్తర్వు ననుసరించి రష్యాలో మాజీ అమెరికన్ రాయబారి డేవిస్ వ్రాసిన "మిషన్ టూ మాస్కో" జనరల్ స్టిల్ వెల్ వ్రాసిన "స్టిల్ వెల్ పత్రాలు" థామస్ పెయిన్ వ్రాసిన పుస్తకాలు (హావార్డు ఫాస్టు వాటిని ఎడిట్ చేసినందువల్ల) మున్నగునవన్నీ తీసివేయబడ్డాయి. ఈ వ్యవహారం ఎంతవరకు పోయిందంటే డల్లెస్ ఇదివరలో వ్రాసిన "యుద్ధం, శాంతి" అనే పుస్తకం ఇటలీలో తీసివేయబడిందట !

ఐసెన్‌హోవర్ సమ్మతి

ఈ విషయాన్ని గురించి నేడు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, విదేశాంగశాఖ కమ్యూనిస్టు పాలసీలను ప్రచారంచేసే పుస్తకాలను తగులబెడితే తనకేమీ అభ్యంతరం లేదన్నాడు. విదేశాలలో తమ లైబ్రరీలలోకూడా ఇలాంటి పుస్తకాలు వుండరాదన్నాడు. అయితే అమెరికాలో మాత్రం అన్ని పుస్తకాలు చదవడానికి అవకాశం వుండాలని చెప్పాడు.

ఏయే పుస్తకాలను విదేశాంగశాఖ నిషేధించిందో స్పష్టంగా తెలియక పోయినా కొన్ని పుస్తకాలు బయట పడ్డాయి. బొంబాయి, కలకత్తా లైబ్రరీలలో ఏ పుస్తకాలు వుండరాదని ఉత్తర్వు చేయబడిందో అల్సప్ సోదరులు వెల్లడిచేశారు. పెరల్ బక్ వ్రాసిన పుస్తకాలుకూడా నిషేధించబడ్డాయట!

ఈ పుస్తకాలు తగులబెట్టే విధానాన్ని పత్రికలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. "న్యూయార్కు పోస్టు" దీనిపై వ్యాఖ్యానిస్తూ "స్వాతంత్ర్యంలో నమ్మకమున్న ప్రతి అమెరికన్ దీనికి సిగ్గుపడాలి," అన్నది. ఆ పుస్తకాలకంటే వాటిని ఈ విధంగా తీసివేయడమే అమెరికాకు హానికరమని పేర్కొన్నది.

వాషింగ్టన్ పోస్టు ఇలా వ్రాసింది:

"లైబ్రరీల నిజాయితీని ఈ విధంగా నాశిచేయడం అమెరికా విదేశాంగవిధానానికి ప్రమాదకరం. ఈచర్యలను అనేకమంది నిరసిస్తున్నారు. అయినా భయపడిన అధికారులు ఈ పనులు చేస్తున్నారని, [illegible] అమెరికన్ ప్రజలు [illegible]."

కెన్యాలో రాజకీయ సంఘ నిర్మాణానికి బ్రిటిష్‌వారి అభ్యంతరం

జోసెఫ్ మురాంబీ నిరసన

బొంబాయి, జూన్ 18

ఆఫ్రికా ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా అణచివేయడమే కెన్యా ప్రభుత్వ అభిమతం అంటే ఆఫ్రికన్ జాతీయత ఏరూపంలోనూ కూడ తలెత్తకుండా వుండాలని వారికోరిక అని కెన్యా ఆఫ్రికన్ యూనియన్ కార్యదర్శి జోసెఫ్ మురాంబీ నేడిక్కడ ప్రకటించాడు.

ఇటీవల నిషేధింపబడిన కెన్యా ఆఫ్రికన్ యూనియన్‌కు మారుగా ఆఫ్రికన్ ప్రజల మరొక రాజకీయ సంఘాన్ని పెట్టుకొంటామంటే బ్రిటిష్ అధికారులు అనుమతి నిరాకరించారు. మురాంబీ ఈ నిరాకరణపై వ్యాఖ్యానిస్తూ పై ప్రకటన చేశాడు.

తెలప్రోలు హైస్కూలు విద్యార్థులపై అక్రమ చర్య

తెలప్రోలు, జూన్ 18

గన్నవరం తాలూకా తెలప్రోలు హైస్కూలు విద్యార్థులు గత ఫిబ్రవరి నెలలో గేమ్సు ఫ్యీసును అక్రమంగా తొలగించినందుకుగాను, ఒక రోజు నిరసన సమ్మె చేశారు. దీనినే ఒక నేరంగా తీసుకుని ప్యాసయిన 4, 5 గురు స్కూలుఫైనలు విద్యార్థుల సర్టిఫికెట్లమీద 'రింగ్ లీడర్సు' అనీ, 'యాక్టివ్ స్ట్రయికర్సు' అనీ హెడ్మాస్టరు వ్రాసినారు. అందుమీదట గ్రామంలోని పెద్దలు రాయబారంపెట్టి విద్యార్థుల జీవితం పోతుందనీ, ఒక్కరోజు సమ్మెలో పాల్గొన్నందుకు ఇంత కక్ష వహించడం మంచిదికాదనీ, తగని పని అనీ వివరించినప్పటికి హెడ్మాస్టరు నిరాకరించినట్లు తెలుస్తోంది.

దామోదర లోయనుంచి కలకత్తాకు విద్యుత్తు

1956 నుండి సప్లయి

కలకత్తా, జూన్ 18

దామోదరలోయ కార్పొరేషను నుండి విద్యుచ్ఛక్తిని తీసుకోవడానికి కలకత్తా ఎలక్ట్రిక్ కార్పొరేషను వారు ఒక తాత్కాలిక ఒప్పందం చేసుకొన్నారు. అని దామోదర కార్పొరేషను అధ్యక్షుడు సర్ జేమ్సు [illegible] నేడు వెల్లడించారు.

బొకారోనుంచి 225 మైళ్ళ పొడవున తీగలువేసి కలకత్తాకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే కార్యక్రమం 1956 నాటికి పూర్తికాగలదని సర్ జేమ్సు అన్నాడు.

ఇప్పుడు జరిగిన తాత్కాలిక ఒప్పందం దాన్ని ప్రభుత్వం ధృవపరచ వలసి వుంటుంది.

ప్రభుత్వం 1948 విద్యుచ్ఛక్తి చట్టాన్ని సవరించి పెట్టుబడి పెట్టిన వారికి ఎక్కువలాభాలను యివ్వడానికి సవతికల్పించే వరకు దేశంలో విద్యుచ్ఛక్తి కొరతతీరడం అసంభవం అని సర్ జేమ్సు ప్రకటించాడు. ప్రస్తుతానికి కావలసిన విద్యుచ్ఛక్తి ఇప్పుడు ఉత్పత్తి అవుతూనే వున్నది కాని 1956 నాటికి అప్పటి వాడకానికి తగినంత ఉత్పత్తి ఈ స్థితిలో అవడం కష్టమని అతడు పేర్కొన్నారు.

ఇప్పటి చట్టం ప్రకారం చిన్న చిన్న కంపెనీలు కాలక్రమాన మూతపడే ప్రమాదం వుందనికూడా అతడు హెచ్చరించాడు.

రావల్పిండి నిందితుల విడుదలకై అభ్యర్థన

పాకిస్తాన్ గవర్నర్ జనరల్‌కు హైద్రాబాద్ పురప్రముఖుల విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 18

రావల్పిండి కుట్రకేసులో శిక్షించబడిన సయ్యద్ సజ్జాద్ జహీర్ (పాకిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు) ఫైజ్ అహమ్మద్ ఫైజ్ (పాకిస్తాన్ టైమ్సు సంపాదకుడు)లను విడుదల చేయాలని పాకిస్తాన్ గవర్నర్ జనరల్‌ను కోరుతూ హైద్రాబాద్‌లోని 20 మంది ప్రముఖులు నేడొక ప్రకటన చేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం మీద కుట్ర జేశారనే నేరంమోపి జహీర్, ఫైజ్ లను, మరి కొందరిని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుచేసింది. వారిని విచారించేటందుకై ప్రత్యేకకోర్టును నియమించింది. ఈ కోర్టువారు తమ విచారణను జైలులోనే నడిపారు. నిందితుల తరఫున సాక్ష్యం సేకరించకుండా పోలీసులు చాలా దౌర్జన్యాలు చేశారు. నిందితుల తరఫు వకీళ్ళకు ఏ విధమైన సౌకర్యాలను కలిగించలేదు.

ఈ విషయాలను తమ ప్రకటనలో వివరిస్తూ వారు ఇలా అన్నారు:

"ప్రాథమిక మానవ హక్కుల్ని ఈ విధంగా మన్నించకుండడాన్ని మేము నిరసిస్తున్నాము. సయ్యద్ సజ్జాద్ జహీర్‌నూ, ఫైజ్ మహమ్మద్ ఫైజ్‌ను వెంటనే విడుదలచేసి, పాకిస్తాన్ ప్రతిష్ఠను, న్యాయగౌరవాన్ని కాపాడాలని పాకిస్తాన్ గవర్నర్ జనరల్‌ను మేము అభ్యర్థిస్తున్నాము."

ఈ ప్రకటనపై శ్రీ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి రామానుజరావు, హబీబుర్రహమాన్ మొదలగు పురప్రముఖులు సంతకాలు పెట్టారు.

కాకానివారి నిరంకుశత్వం

ఇష్టమొచ్చినట్లు టీచర్ల బదిలీ

విజయవాడ, జూన్ 20

కృష్ణా జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం తమ ఇష్టంవచ్చినచోటికి ఉపాధ్యాయులను బదిలీచేస్తున్నారు. రాజకీయ కక్షతో ఉపాధ్యాయులను సతాయించడం నేటికీ అమలు జరుపుతున్నారు.

ఈ సందర్భంలో ఉపాధ్యాయుల ఇబ్బందులను ఏమాత్రమూ దృష్టిలో వుంచుకోవటం లేదు. వందలకొలది ఉపాధ్యాయులు విజయవాడ కాంగ్రెసు ఆఫీసుచుట్టూ [illegible] ప్రదక్షిణలు చేస్తున్నారు. వారికి కమ్యూనిస్టులనే పేరు అంటగట్టి, కాకానివారు తమ అనుయాయులమాటలు సైతం విన నిరాకరిస్తున్నారు. జిల్లా బోర్డులను స్పెషల్ ఆఫీసర్లకు అప్పగించే ఈ సందర్భంలో; ఉపాధ్యాయుల 'శాపనార్థాలకు' ఎందుకు గురి కావాలని చెప్పినప్పటికీ, ఆయన చెవిని పెడుతున్నారట.

'ఆక్షేపణీయమైన చర్య'

సింగ్మన్‌రీ చర్యపై నెహ్రూ అభిప్రాయం

భారత రాయబారుల సమావేశం ప్రకటన

బర్న్, జూన్ 19

"దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఉత్తరకొరియన్ యుద్ధ ఖైదీలను విడుదలచేయడం చాల ఆక్షేపణీయమైన చర్యగాను, యుద్ధ విరమణ ప్రయత్నాలను భగ్నంచేసే చర్యగాను భావిస్తున్నాము." అనిఇక్కడికి సమీపంలో, బర్గన్‌స్టాక్ (స్విట్జర్లాండు)లో, నెహ్రూప్రధాని అధ్యక్షతను సమావేశమయిన భారత రాయబారుల సమావేశం తెలిపింది.

సమావేశం తరవున ఒక ఉద్యోగి ఈ విషయాన్ని తెలియజేశాడు. ఈ భావాలు నెహ్రూవికూడా అని ఆయన తెలిపాడు. ఇంకా ఇలా అన్నాడు:

"యుద్ధ విరమణ ప్రతిపాదనల ప్రకారం కొన్ని బాధ్యతలను స్వీకరించేందుకు ఇండియా అంగీకరించింది. ఈ వైఖరి ఇండియా మార్చుకోదు. ఇప్పు డేర్పడిన కొత్త పరిస్థితులలో సాధ్యమైనంతవరకు, తన బాధ్యతలను నిర్వర్తించేందుకే కృషి చేస్తుంది."

ఈ విషయమై సమావేశం చేసిన ప్రకటనను ఆయన చదివి వినిపించాడు. అందులో యిలా వుంది:

"ఉత్తరకొరియన్ ఖైదీలను సింగ్మన్‌రీ విడుదలచేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులను ఈ సమావేశం పరిశీలించింది.

"ఈ చర్య దిగ్భ్రాంతి కలిగించింది. చాల ఆక్షేపణీయమైన చర్యగా దానిని పరిగణిస్తున్నాము. ఇంచుమించు కుదిరిపోయినట్లుగా భావిస్తున్న యుద్ధ విరమణ ఒడంబడికను సాగనివ్వకుండా తలపెట్టిన ఘాతుకచర్య ఇది.

"సింగ్మన్‌రీ ఒడిగట్టిన ఈ చర్య యుద్ధవిరమణ ఒడంబడికకు అంతరాయం కలిగించకుండా చేయాలనీ, ఐ. రా. సమితి ఈవిషయంలో వెంటనే తగుచర్య తీసుకోవాలనీ ఈసమావేశం కోరుతూంది."

యుద్ధ ఖైదీల మార్పిడి విషయమై జరిగినఒడంబడిక ఇండియాకు చాలముఖ్య బాధ్యతలను ఇస్తూంది. ఆ విషయమై ఏర్పడే తటస్థదేశాల ఉపసంఘం అధ్యక్షత ఇండియాకు ఇచ్చారు. యుద్ధఖైదీలు ఉపసంఘం ఆజమాయిషీ కింద ఉన్నంతకాలం, కాపలాదారు [illegible]లను నియోగించే అధికారం ఒక్క ఇండియాకే ఇవ్వబడింది.

వివిధ దేశాలలోని భారతరాయబారుల సమావేశం, నెహ్రూ ప్రధాని అధ్యక్షతను బర్గన్‌స్టాక్‌లో బుధవారం ప్రారంభమయింది.

పదకొండుమంది రాయబారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ వేళ సాయంత్రం అదిముగిసింది. సోవియట్, ఇటలీ మొదలైన దేశాల్లోని భారత రాయబారులు రేపు తమతమ స్థానాలకు తిరిగిపోతున్నారు.

సోమవారంనాడు నెహ్రూప్రధాని జెనీవాకు బయలుదేరుతున్నాడు. ఆయన బయలుదేరేలోగా కొందరు రాయబారులు ఇక్కడే ఉంటారని తెలుస్తూంది.

"కోటి విలువచేయు మాట ఒక్కటేచాలు చేతలేల సర్వసేవకులకు"

వినోబాభావే కొత్తసూత్రం

రాంచీ, జూన్ 18

ఆచార్య వినోబాభావే నిన్న సాయంకాలం ఇక్కడ మాట్లాడుతూ "ప్రత్యక్షంగా భూమిదానం చేయక పోయినా చేస్తానని సంకల్పిస్తేచాలు. అదే పదివేలు" అని అన్నారు.

మేమే మరణిస్తే!

[ఉరితీయడానికి పూర్వం, మృత్యుగహ్వరంలోనున్న మాతృశ్రీ ఎథెల్ రోజెన్‌బర్గ్ తన సంతానానికి తుదిసందేశంగా ఆలపించిన అమరగీతం యిది. శ్రీ "ధనుర్ధరం" తెలుగులోకి అనువదించారు.]

బ్రతుకు పాటను మధురమ్ముగా పాడకే
జీవిత కావ్యమున్ చివరంట చదువకే
మొదలుపెట్టిన కృషి తుదిముట్ట చూడకే
ఈ ధరాగర్భమం దింతలో మేమేల
శాశ్వత కల్పముల్ శయనింప నుంటిమో
తెలియునులే మీకె తెలియును సుతులార !
వచ్చి అబద్ధముల్ తెచ్చి మాపైరుద్ది
నీలాపనిందల పలకల్పించిరో !
ఎంతగా మాగుండె లీబాధమోసెనో !
మాకన్ను లెంతగా మరిగి వగచెనో !
జగము మొత్తము మీకు చాటిచెప్పంబోయి ;
సుతులార ! ఇకమీద శోకింపబోకుడీ !
మా సమాధులమీది మన్నెల్ల పులకించి
పచ్చ పచ్చగ కళ్ళపండుగ తెచ్చులే !
ఈ హత్య లీహింసలిక కనరావులే !
సర్వసోదర భావ సామరస్యము పెరిగి
శాంతి ప్రసన్నమై సంతోషమును పొంగి
చిరునవ్వు వెన్నెలల్ చిందునులే పృథ్వి !
విశ్వముగ్ధప్రేమ వీధులు వెలిగింప
ఆనంద వీచికలందున విహరింప
మానవతాదర్శ మహిమ ప్రకాశింప
మా మనో విశ్వాస [illegible] జయింప
ఆ తరాలుగ జీవితమ్ములు కుసుమింప
అతి మహోజ్జ్వల భవిష్యత్తు సందడింప
సుతులార ! కృషిసల్పి, [illegible]
నిర్మింపు ! శాంతి [illegible].

— ([illegible])

1953 జూన్ 21 ఆదివారం
విజయ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ
నవమి ఉ. 5-51
చిత్ర పూర్తి

వైద్య విద్వాన్ పరీక్షా ఫలితములు

విజయవాడ, జూన్ 19

గత మార్చి నెలయందు జరిగిన ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తువారి వైద్య విద్వాన్ పరీక్షయందు యీ దిగువ నెంబర్ల కలవారు ఉత్తీర్ణులైనట్లుగా పరీక్షా కార్యదర్శి డాక్టరు [illegible] విష్ణువర్ధనరావుగారు వ్రాస్తున్నారు.

11 14 15 30 31 35 37 42 46 47 48 50 52 59 64 65 71 72 73 90 91 97 103 122 125 126 127 128 129 133 141 148 149.

ఏది సత్యం ? ఏదసత్యం ?

1. "రాష్ట్రంలోని 14 జిల్లాల్లో క్షామంవుంది" పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాజగోపాలాచారి.

"ఆంధ్రపత్రిక" 18-6-53

"దేశంలో ఆహార ధాన్యాల పరిస్థితి చాల సంతృప్తికరంగా వుంది" - డిప్యూటీ కేంద్ర ఆహారశాఖా మంత్రి.

"హిందూ" 18-6-53

2. "చాలమంది ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు నిరుద్యోగులవుతారన్నమాట నిజమే" - మొకాసిలో నూతన విద్యావిధానం గురించి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి సి. సుబ్రహ్మణ్యం.

"హిందూ" 18-6-53

"ఉపాధ్యాయులను ఉద్యోగాల నుంచి తొలగించటమనే ఉద్దేశమే రాష్ట్ర ప్రభుత్వానికి లేదు" - పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాజగోపాలాచారి.

"హిందూ" 18-6-53

తాడేపల్లి వనస్పతి ఫ్యాక్టరీ లాకౌట్

కార్మికుల కోర్కెలు నిరాకరించుటకు మేనేజమెంటు ఎత్తుగడ

తాడేపల్లి జూన్ 20

ఒపందం ప్రకారం కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించవలసి వస్తుందనే దురుద్దేశ్యంతో, తాడేపల్లిలోని ఈస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు కంపెనీ (వనస్పతి ఫ్యాక్టరీ) జులై 1 వ తేదీనుండి మూసివేస్తున్నట్లు కంపెనీ మేనేజిమెంటు ప్రకటించింది.

ఈ వనస్పతి ఫ్యాక్టరీకి [illegible] స్థానం, బ్రిటిష్ పెట్టుబడిదారులు లూయీ డ్రేఫస్ కంపెనీ మేనేజింగ్ ఏజంట్లుగా వున్నారు.

గత సంవత్సరం వర్కర్సు యూనియన్ కొన్ని కోర్కెలను మెమోరాండముద్వారా మేనేజిమెంటుకు తెలియచేసింది. మేనేజిమెంటు కొన్నిటికి అంగీకరిస్తూ 15-6-52 న ఒక సంవత్సరం వరకు యూనియన్‌తో ఒక అగ్రిమెంటు చేసుకున్నది. గత సంవత్సరం వదిలిపెట్టబడిన కోర్కెలను ఈ సంవత్సరం అడిగే ఉద్దేశ్యంతో యూనియను 2 నెలలు ముందుగా మేనేజిమెంటుకు గడువు ముగింపదాన్ని నోటీసు ద్వారా కార్మికులు తెలియజేశారు.

[illegible] అగ్రిమెంటు పూర్తి అయిన తేదీకే కంపెనీని మూసివేస్తున్నట్లు మేనేజిమెంటు ప్రకటించింది. ఇలా ప్రకటించడం కార్మికుల కోర్కెలను నిరాకరించేందుకు ఎత్తుగడ తప్ప మరొకటి కాదు.

నోటీసులో మూసివేసేందుకు చూపించిన కారణాలు కేవలం కుంటి సాకులు. ప్రస్తుతం సరియైన ధరలకు [illegible] దొరకటంలేదని, [illegible] నష్టమొస్తున్నదనే కారణంతో మూసివేస్తున్నామన్నారు. ఇది సమంజసం కాదు. [illegible] రాంతానికి పూడటం జరుగుతుందిగాని ఎప్పటికప్పుడు ఇలాంటి లిమిటెడ్ కంపెనీల లాభాలు చూడవలసే స్పష్టం. సరియైన ధరలకు సరుకులు లభ్యమవుతున్న రోజులలో కొని నిల్వచేసుకొనక పోవుటకు కార్మికులు బాధ్యులు కారు. ఈ విధమైన కుంటిసాకులతో యజమానులు యూనియను ముందరి కాళ్ళకు బంధాలు వేయజూస్తున్నారు. ఎక్కువ ధరలకు సరుకులు లభించిన రోజులలో సంపాదించిన లాభాలు ఈ రోజున అడ్డులోకి రావు!

ఫ్యాక్టరీ ప్రారంభంనుండి, ఎప్పటి కప్పుడు పనిచేయించుకుంటున్న కార్మికుల కోర్కెలను గురించి మాట్లాడకుండా కడుపుమాడ్చడంద్వారా వారిని కాళ్ళబేరానికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మేనేజిమెంటు ఈ అక్రమ లాకౌటుకు పూనుకున్నది.

యూనియన్ అధ్యక్షుని ప్రకటన

ఈస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు కంపెనీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ [illegible] రాజారావుగారు కంపెనీ యథాప్రకారంగా పనిచేయునట్లు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర

కథానిక

వీధి జీవితం

జి. యస్. ప్రసాదరావు

సుమారు ఒక నెలనుంచి రాండెల్ ఉద్యోగంకోసం ప్రతి కొట్టు, ప్రతివీధి గాలిస్తున్నాడు. అతడు ఉద్యోగము నిమిత్తమే "విస్లీ-ఏవరీ" వదలవలసి వచ్చింది; అది తన జన్మస్థలమయినా! అతని వయస్సు 27 సం॥ వుంటాయి. వడ్రంగి వృత్తిలో నిపుణత సంపాదించాడు. రెండు నెలల నుంచి సంసార బాధ్యత అంతా మీద పడింది సంసారం గడవటం దుష్కరమయింది అదృష్టము యితనిని చూచి వెనక్కి నడిచేది. యిద్దరు చెల్లెళ్లు, బొగ్గుకొట్టే పనికి వెళ్లేవారు. కాని సంపాదించేది కొద్ది మాత్రమే రాండెల్ కు పనిలేక వాళ్ళు ఇచ్చే డబ్బుతో తిని కూర్చోడం తప్ప యింకేమీ చేయలేకపోయేవాడు. ఈ నికృష్ట జీవితం కష్టమనిపించింది. ఒక నాడు ఆ వూరి మేయరును చూచాడు కాని లాభం శూన్యం. పట్టణము వెడితే ఏదైనా ఉద్యోగము దొరకవచ్చని ఆశాభావాలు అతనిలో మెదలాయి. సర్టిఫికేట్లతో, ఒక్క జత చెప్పులతో, బట్టలతో బయలుదేరాడు రాండెల్. ఎండవనక, వానవనక ఎక్కడా ఆగకుండా పట్టణానికి, ఆ కంకరరాళ్ళ రోడ్డుమీద ప్రయాణం సాగించి చిట్టచివరకు పట్టణము చేరుకున్నాడు.

మొదట్లో తన వృత్తిలోనే పనిదొరకాలని పట్టుదలగా తిరిగాడు. కాని ప్రతిచోటలోనూ, పనిలేక మేమేఉన్న వాళ్ళను తొలగిస్తుంటే కొత్తవాళ్ళ అవసరమేమిటి? అనే సమాధానం వినిపించడంవల్ల ఏ పనైనా చేయాలనే తీర్మానానికి అతను వచ్చాడు. రాళ్లు మోసే ఖాలీపని- రాళ్లుపగలగొట్టడం, బస్తాలు మోయడం — యిన్ని పనులుచేసినా కష్టానికితగ్గ ఫలితంమాత్రం గిట్టేదికాదు. ఆ పని అయినా రోజూ దొరికేదికాదు.

ఒక వారంరోజులనుంచీ అతనికి ఏమీ పనిదొరకలేదు. చేతిలో చిల్లిగవ్వ యినాలేదు. ఒక చిన్న రొట్టెముక్క మాత్రం మిగిలింది—అదయినా ఎవరో ధర్మాత్ములు ప్రసాదించింది. అది ఏమి ఆకలి తీరుస్తుంది? సాయం సంధ్యా కాంతులు ప్రవేశించాయి. అతని కాళ్లు నడవడానికి విముఖత్వం చూపిస్తున్నాయి. ఖాళీ కడుపుతో, నిరాశా హృదయంతో అతను రోడ్డుప్రక్కనే వున్న ఆకుపచ్చని పొలాల గట్ల వెంబడి నడుస్తున్నాడు. ఆకాశంలో మేఘాలు ఒకదానినొకటితరుముకొంటున్నాయి. ప్రకృతిని పరిశీలిస్తే వర్షం వస్తుందని చాలా తేలికగా చెప్పవచ్చు. పట్టణ వీధులన్నీ నిర్మానుష్య మయ్యాయి -

రాండెల్ కడుపులో ఆకలి తీవ్ర రూపం దాల్చింది. కాళ్ళు తేలిపోతున్నాయి. తల బరువెక్కింది. కళ్ళు చింతనిప్పుల్లా మెరుస్తున్నాయి. అతని బుర్రలో ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి. తనకి పని ఎందుకు దొరకటంలేదు? అసలు-వీళ్ళందరూ పని ఎందుకియ్యరు? యింటిదగ్గరేవుండిపోతే బాగుండి పోయేది అని అనుకొన్నాడు. అతడు రోడ్డుపట్టి, నడుస్తున్నాడు. అతని కాళ్ళక్రిందవున్న కంకరాళ్లు బాధ కల్గిస్తున్నాయి. తనలో "బుద్ధిలేదే వీటికి? - ఛీ ఎందుకలా గుచ్చుకొంటాయి? వెధవలు - పందులు - మనిషిని ఆకలితో చావనిస్తున్నారు - రెండు పెన్నీలు - రెండు పెన్నీలు - ఎక్కడున్నాయి. వర్షం కూడా వస్తోంది కొంప మునిగిపోయినట్టు-" అని సణుగుకొన్నాడు.

ప్రపంచం అంతా అన్యాయంగా కన్పిస్తోంది. అతనికి విధికికూడా న్యాయమున్నట్లు తోచదు. అతనికి దూరంగా ఒక యింటిలోనుంచి వస్తున్న పొగ కన్పించింది. ఆ పొగలోని తాత్పర్యం అతనికి తెలుసు. ఆ ఇంటిలో నివసిస్తున్న మనుష్యుల నందరినీ చంపి ఆ పదార్థాలను తినాలనిపించింది అతడు లోలోపల నాకు జీవించడానికి హక్కు వుంది - కాని వాళ్ళునన్ను ఆకలితో చంపడానికి ప్రయత్నిస్తున్నారు - పని చేయించుకొని తిండి పెట్టలేరూ - వెధవలు - పందులు-" అనుకొన్నాడు. అతనిలో నీరసం ఎక్కువయింది. అలసిపోయిన మెదడులో "నేను బ్రతకడానికి అధికారం వున్నది — అందరూ పీల్చే గాలినే నేను పీలుస్తున్నాను- నాకు రొట్టె నివ్వకుండా చంపే హక్కు ఎవరికీ లేదు" అనే ఆలోచన మాత్రం మెదలుతోంది.

మంచులో కలసి వాన కురుస్తోంది అప్పటికే అతని దుస్తులు తడిసిపోయాయి. శరీరం చలితో వణకుతోంది. చుట్టూ చూశాడు. అంతా అంధకారం; పొలాల్లోకి అతని దృష్టిని సారించాడు. పచ్చని పొలల్లో ఏదో తెల్లగా కన్పిస్తోంది. రోడ్డువదలి ఆ వస్తువుపై పునడక సాగించాడు. గమ్యస్థానం చేరేటప్పటికి అది ఒక ఆవు అని గుర్తించాడు. తనలో "నా దగ్గర ఏ కూజా అయినా వుంటే పాలు పిండుకొనేవాడిని గదా!" అనుకొన్నాడు. "ఛీ! కదలవే" అంటూ దానిని తన్నాడు. నెమ్మదిగా ఆవు లేచింది. అతడు పొదుగుకు తన నోరు చేర్చి వున్న పాలన్నీ త్రాగాడు. కాని ఆవు మాత్రం పాపమేమీ కదలలేదు. మంచు కురియడం ఎక్కువయింది. అతనికి తల దాచుకొనేందుకు ఎక్కడా ప్రదేశం కన్పించలేదు. తిరిగి ఆవు చతికిలపడింది. ప్రేమతో, కృతజ్ఞతతో దాని మెడ నిమురుతూ "నన్నుకూడా పడుకోనియ్యి" అంటూ, దాని పొట్టమీద తలపెట్టుకొని, ముడుచుకొని పడుకొన్నాడు. అలసి వున్నాడేమో చప్పున నిద్ర పట్టింది.

కాకుల సందడిలో అతనికి మెలుకువ వచ్చింది. ఆకాశం నిర్మలంగావుంది. మంచుకురవడంలేదు. ఆవు వంక చూశాడు. మోరచాచుకొని పడుకొని వుంది. తలను మెడను ముద్దు పెట్టుకుంటూ "నీవు చాలా మంచిదానివి. నీ కున్న దయ, ప్రేమ ఆ రెండుకాళ్ళ జంతువులకువుంటే—యింకేం కావాలి; నేను ఎప్పుడూ నీకు కృతజ్ఞుడిని మళ్ళీ కనుపించే వరకు సెలవు" అంటూ లేచి రోడ్డుఎక్కాడు. మళ్ళా ప్రయాణానికి రెండు గంటలు ఏకధాటిగా ప్రయాణం సాగించాడు కాళ్లు పీకుతున్నాయి. ఒక చెట్టు క్రింద చతికిల బడ్డాడు. అప్పటికీ బాగా తెల్లవారిపోయింది. ఆదివారపు చర్చి గంటల నాదాలు వినిపిస్తున్నాయి. ప్రార్థనలకు రకరకాల దుస్తులతో చాలామంది చర్చికి వెళుతున్నారు. వీరందర్నీ వింతగా చూస్తూ కూర్చున్నాడు రాండెల్. అతని దృష్టికి ఒక కర్షకుడు కన్పించాడు. గబగబా లేచి టోపీ తీసి "ఆకలితో అలమటిస్తున్న నాకు ఏదైనా పని యిప్పించగలవా?" అని అడిగాడు. కాని కర్షకుడు యీ దేశదిమ్మరివైపు కోపంగా చూస్తూ "రోడ్లమీద కుక్కల్లాగ తిరిగే ప్రతివాడికీ యిచ్చేందుకు నా దగ్గర పనులేమీ కాచుకొని కూర్చోలేదు" తిరిగి రాండెల్ నిరాశతో కూలబడ్డాడు. ఆ త్రోవను పోయే ప్రతివారివంక దీనంగా చూస్తూ చాలా కాలం గడిపాడు. యింతలో అతని దృష్టి ఒక వ్యక్తిని ఆకర్షించింది. బొద్దుగా, బొజ్జతో, మెళ్లో బంగారంగొలుసు, చేతిరత్నాల ఉంగరాలపై సూర్యరశ్మి పడి అతడు ధనవంతుడని చాటుతోంది. అతనివల్లతనకేఉద్యోగంతప్పకలభిస్తుందని ఆశ కల్గింది. అతను దగ్గరకు వెళ్ళి "నేను పనికోసం రెండు నెలలనుంచి కష్టపడుతున్నాను. దమ్మిడి సంపాదన లేక ఆకలితో అలమటిస్తు......" కాని ఆ వ్యక్తి ఆశ్చర్యంగా చూస్తూ "నీవు గ్రామము మొట్టమొదట అంటించిన నోటీసు చూడలేదూ? ఈ గ్రామ పరిహద్దులలో మట్టి ఎత్తుకోవడం నిషేధింపబడింది. నేను ఈ గ్రామ మేయరును, మేజస్ట్రేటును. నీవు త్వరగా ఈ గ్రామము వదలి వెళ్ళకపోతే అరెస్టు గావింపబడతావు" రాండెల్ కు వళ్లు మండింది. కోపంతో "నన్ను యిప్పుడే అరస్టు చెయ్యవచ్చు కాని నేను 'ఆకలి చావు' చావలేను." అని తిరిగి తన స్థలంలోవచ్చి కూర్చున్నాడు. ఒక అరగంటలో ఇద్దరు పోలీసులు రావడం అతను చూశాడు. సూర్యకాంతి వారి బొత్తాలమీద, టోపీమీద పడి ధగధగ మెరుస్తోంది. అతనికి తెలుసు వాళ్ళ ఎందుకు వస్తున్నది. కాని చలించలేదు. వారిద్దరూ అతని దగ్గరకొచ్చి కోపంతో భయపెట్టే చూపు ఒకటి విసిరారు. కాని రాండెల్ లో చలనం కలుగలేదు. వారిలో ఒకడు యితని దగ్గర కొచ్చి "యిక్కడ ఏం చేస్తున్నావని" గర్జించాడు.

"నేను విశ్రాంతితీసుకొంటున్నాను" అని ప్రశాంత సమాధానం.

"ఎక్కడ నుంచి వస్తున్నావు?"

"నేను తిరిగిన ప్రదేశాలన్నీ చెప్పాలంటే కనీసము ఒక గంటయినా పడుతుంది."

"ఎక్కడకి వెడుతున్నావు"

"విస్లీ-ఏవరీకి"

"ఎక్కడ వుంది"

"లా-మాంఛేలో"

"నిజమేనా?"

"నిజమే!

"ఆ వూరు ఎందుకు వదిలావు?"

"పనికోసం—తిండికోసం"

రెండోవ్యక్తి "నాకన్నీ తెలుసు—ప్రతి ముష్టి వెధవా ఇలాగేకూస్తాడు" అంటూ "నీ దగ్గరేమయినా కాగితాలు ఉన్నాయా?"

"ఉన్నాయి"

"యిటు తే! నన్ను చూడనియ్యి"

రాండెల్ దుమ్ము కొట్టుకుపోయి, శిథిలావస్థలో వున్న తన సర్టిఫికేట్లను అతని కందించాడు. అవన్నీ ఆ పోలీసులు చదివి విసుగుతో, తప్పించుకొన్నాడనే భావయుక్తంగా ఒకచూపు చూసి కాగితాలన్నీ తిరిగి యిచ్చేశారు. కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి. తిరిగి "నీదగ్గర డబ్బు ఏమైనావుందా?" అని ప్రశ్నించాడు వారిలో ఒకడు.

"లేదు"

"ఏమీ లేదా"

"లేదు"

"పెన్నీ కూడా"

"లేదు"

"అయితే నీజీవనోపాధి"

"ప్రజలు యిచ్చేదానిమీద"

"ఓహో! అంటే ప్రభువులు ముష్టి ఎత్తుతున్నారన్నమాట"

రాండెల్ విసుగుతో "అవును, అవసరమయినపుడు"

పోలీసులిద్దరూ క్షణకాలం ఒకరి ముఖము ఒకరు చూసుకొని"

నిన్ను ముష్టి ఎత్తుతున్నందుకు, దేశదిమ్మరిగా తిరుగుతున్నందుకు ఖైదీ చేస్తున్నాము. మాతో బయలుదేరి రావాలి రా! అని ఆజ్ఞాపించారు. రాండెల్ లేచి నిలబడుతూ "మీయిష్టం వచ్చినచోటికి తీసుకొని వెళ్ళవచ్చు." అని వాళ్ళిద్దరి మధ్యకు వెళ్ళి నిలబడి నన్ను జైల్లో వేయండి. కనీసము అక్కడయినా తిండి, వుండడానికి గది దొరుకుతాయి." పోలీసు లిద్దరూ ఆశ్చర్యపోయారు వాళ్ళేదో తృణమో, పణమో ముడుతుందని ఆశించారు. కాని కథ అడ్డం తిరిగింది. "ఊ! పద. నీ కర్మ" అంటూ అతనిని గ్రామ మధ్యంలో నుంచి ఠాణా వైపుకు నడిపించారు. పిల్లలు యీ ఖైదీ వెనకాల చప్పట్లు కొడుతూ, కేరింతాలతో అనుసరిస్తున్నారు. యీ గొడవకు రోడ్డుమీద నడిచేజనం, యిళ్ళల్లో నుంచి తొంగి చూస్తున్న పడుచులు ఖైదీవంక "ఏ మహాపరాధము చేశావ"న్నట్లుగా చూస్తున్నారు. వీళ్ళందరి విచిత్రచూపులకు అతను లోలోపల చిరునవ్వు నవ్వుకొన్నాడు. ప్రజల్లో గుసగుసలు బయలుదేరాయి. దొంగతనం చేసి వుంటాడని, విధవమాలెట్ ను హత్య చేసినది యితనే అని, యితనికోసం పోలీసులు ఆరునెలలనుంచి వెతుకుతున్నారని,.. ఏమేమో ఎవరికితోచిన అభిప్రాయం వారు వెలిబుచ్చారు.

కొన్నిఘంటలలో రాండెల్ మేయరు ఎదుట హాజరు పెట్టబడ్డాడు.

"ఓహో!" అన్నాడు మేజస్ట్రేటు అయితే నీవు యిక్కడకు తేబడ్డావన్న మాట-నేను ముందే చెప్పాను-మంచిది-యితనిమీద అభియోగమేమిటి?"

"యితడు దేశదిమ్మరి. యిల్లు వాకిలీలేదు. డబ్బు సంపాదించుకొనేందుకు ఆధారంలేదు. భిక్షాటన చట్టం క్రింద అరస్టు చేయబడ్డాడు. కాని యితని వద్ద మంచి సర్టిఫికేట్లు వున్నాయి"

"ఊ...ఏవి చూడనివ్వండి" అన్నీ ఆమూలాగ్రంగా పరిశీలించి తిర్గి యిచ్చివేస్తూ "అతన్ని సోదాచెయ్యండి" పోలీసులు సోదాచేశారు. ఫలితం రెండు సగం కాలిన సిగరెట్టు పీకలు తప్ప ఏమీదొరకలేదు.

మేయరు ఆశ్చర్యంతో "యీరోజు పుదయం నడిరోడ్డు మీద ఏం చేస్తున్నావు?" అని రాండెలును ప్రశ్నించాడు.

"నేను పనికోసం ప్రయత్నిస్తున్నాను."

"పనికోసమా? రాచబాటమీదా?"

"అవును. నేను ఏఅడవులలోనైనా గానీ వుంచే పని నాకోసం పరుగెత్తుకొస్తుందా?"

మేజస్ట్రేటు ఒకసారి ఒక కోర చూపుచూసి "నేను నిన్ను ప్రథమ అపరాధము క్రింద క్షమిస్తూ, విడుదలచేస్తున్నాను. కాని మళ్ళీ యిక్కడకు రావడానికి ప్రయత్నించకు."

"యిప్పటికే దేశం తిరగడంతో నా కాళ్ళు అలసి, అరిగిపోయాయి. నన్ను ఖైదులో వేయించండి ఆ ప్రయాసయినా తగ్గుతుంది" మేయరు కోపంతో "నిశ్శబ్దంగావుండు"అని పోలీసుల వంక తిరిగి "మీరు యితనిని గ్రామసరిహద్దుకు 200 గజాల దూరంలో వదలిరండి" అని ఆజ్ఞాపిస్తూ కుర్చీలోంచి లేచాడు.

రాండెల్ "పోనీ! ఏమైనా తినడానికి యిప్పించండి" అని ప్రాధేయపడ్డాడు. దానికి మేయరు ఉగ్రుడై "నీలాంటి వారిని పోషించడానికే నా యీ న్యాయస్థానాలు నిర్మించబడ్డాయి"

రాండెల్ నిశ్చలంగా "నన్ను మీరు ఆకలితో చంపదలిస్తే - నా చేత మీరు బలవంతంగా అపరాధముచేయించిన వారవుతారు. దానివల్ల గ్రామంగులకు తీరని శ్రమ" మేయరు పళ్ళుకొరుకుతూ "యీ వెధవని యిక్కడనుంచి బయటికి లాక్కు వెళ్ళండి" అని వెళ్ళిపోయాడు.

పోలీసులు చెరో రెక్కపుచ్చుకొని బయటకు యీడ్చుకొని పోయారు. మేజస్ట్రేటు ఉత్తరవు ప్రకారం వూరు చివర అతనిని వదులుతూ "యీసారి మళ్ళీ నిన్ను అరెస్టుచేసేశ్రమ మాకు కలిగించకు" అని పోలీసులు వెనుకకు నడిచారు. రాండెల్ మళ్ళీ ప్రయాణం సాగించాడు. కొంతదూరం నడిచినప్పటికి ఒకయిల్లు కనుపించింది. యింటిదగ్గరగా వెళ్ళాడు. యింట్లోనుంచి ఉడుకుతున్న మాంసం, పులుసులవాసన అతని లోనికి ఆకలిని లేవగొట్టింది. మానవత్వాన్నే మరచి పోయాడు. రుచిగ "బహుశా యింటిలోనివారు తప్పక తిండిపెడతారని" అరుస్తూ గబగబ యింటి తలుపులను బాదడం మొదలు పెట్టాడు. కాని తలుపులు తెరువబడలేదు. అనుమానంవచ్చి గొళ్ళెంవంక చూశాడు. స్పష్టంగా తాళం కన్పిస్తోంది. ప్రక్కవైపున వున్న కిటికీ దగ్గరకు వెళ్ళి, రెక్కను తోశాడు. తలుపులు తెరచుకొన్నాయి. అది వంటగది కమ్మని వాసనలు యితనిని తోసుకుంటూ బయట గాలిలో చేతులు కలుపుతున్నాయి. నెమ్మదిగా కిటికీ గుండా లోపలికి ప్రవేశించాడు. యింట్లో వాళ్ళంతా చర్చికి వెళ్ళి వుంటారనుకొన్నాడు.

రాండెల్ రొట్టె తినడం ప్రారంభించాడు. అదిపూర్తి అవకుండానే వుడుకుతూవున్న మాంసంఆకర్షించింది. మాంసం పులుసు కలిపి కడుపునిండా తిన్నాడు. టేబిలుమీదవున్న బ్రాందీ కడుపునిండా త్రాగాడు. అలసినరాలలో వేడి పుట్టింది. యింతలో మనుష్యులు వస్తున్నట్లు సవ్వడి వినిపించింది. ఖంగారుగా కొంత రొట్టె జేబులోనికి త్రోసుకుని బ్రాందీసీసా చేతిలో పుచ్చుకొని, కిటికీగుండా బయటపడి చేలుకడ్డంగా పరుగెత్తడం ప్రారంభించాడు. అతడు ఒక అడవిని సమీపించాడు. [illegible] చేసినట్లు సంతోషించాడు. ఒక చెట్టు క్రింద కూర్చుని రొట్టె, బ్రాందీ ఖాళీ చేశాడు. మళ్ళీ నడక ప్రారంభించాడు. కళ్ళు చీకట్లుకమ్ముతున్నాయి... కాళ్ళు తేలిపోతున్నాయి, నరాలు స్వాధీనం తప్పుతున్నాయి. పిచ్చగా పాడుకుంటూ పోతున్నాడు. హఠాత్తుగా అతనికి తను నడుస్తున్న బాట చివరకు వచ్చినట్టుతోచింది. రాజబాటమీద ఒక పొడుగాటి పిల్ల, రెండు కడవల పాలను గ్రామానికి తీసుకొనివెళుతూ కనుపించింది. అతడు కళ్ళను విప్పి తీక్ష్ణంగా చూశాడు. ఆమెకూడా అతనిని చూస్తూ "ఆ పాట పాడవల్సిన తీరు అదేనా?" అని నవ్వుతూ ప్రశ్నించింది. అతడు సమాధానం చెప్పకుండా ఒక్కసారి ఆమె దగ్గరకు దూకాడు. ఆమె ఆశ్చర్యంగా "ఎంత భయపెట్టావు?" అంది. కాని ఆమె మాటలేమీ అతనికి వినిపించలేదు. అతడు బాగా త్రాగి వున్నాడు.

ఆ అమ్మాయి అతని కండ్లలోనికి చూసింది. భయపడింది అతను ఆమెను కౌగలించుకుంటూ రోడ్డు మీద పడేశాడు. ఆమె పాలకడవలు పగిలి పాలన్నీ ధూళి సమన్వితమయ్యాయి. ఆమె కండ్ల వెంబడి నీరు ప్రవహించింది. కాని అతని కౌగిలిలోనుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించలేదు. ఎక్కువ కోపం కూడా రాలేదు.

ఒలికిపోయిన పాలకు డబ్బు యివ్వలేదని ఆమెకు చాలా కోపం వచ్చింది. అతని కౌగిలిలోనుంచి తప్పించుకొని ప్రతిఘటించింది. యీ అనుకోని ప్రతిఘటనకు అతనికి భయమేసింది. కొద్దిగా నిషా దిగింది. అతడు చేసిన పాపపు కార్యానికి భయపడి పారిపోవడం మొదలుపెట్టాడు. ఆమెవెనకాల పరుగెత్తుకుంటూవస్తూ, రాళ్లు విసరడం మొదలుపెట్టింది. అతడు గ్రామసరిహద్దులకువచ్చి వెనక్కు తిరిగిచూశాడు. కాని ఆమె జాడకనుపించలేదు. చాలా అలసిపోయాడు. కాళ్ళు తేలిపోతున్నాయి. దగ్గరే కనుపించిన చెట్టు మొదల్లో పడుకొని నిద్రపోయాడు. ఏదో తీవ్రమయిన కుదుపుకు అతనికి మెలకువకలిగింది. కళ్ళువిప్పిచూశాడు. ఎదురుగా ప్రొద్దుటి ఎర్రటోపీలే కనుపించాయి. వారిలో ఒకడు "నాకు తెలుసు—నిన్ను పట్టుకోవల్సిన శ్రమ కల్గుతుందని — పద — పదండి" అంటూ అతనిని [illegible] యితను చేసిన పనులు తెలిసినట్లుగా ప్రతివాడూ తిట్టడం ప్రారంభించాడు

మేయరు యితనిని చూడగానే కోపంతో "[illegible] నేను అప్పుడే అనుకొన్నాను - రోడ్డుమీద నీ ముఖం చూడగానే - నీలాంటి [illegible]" అంటూ [illegible] చేశాడు.

రాండెల్ ఆశ్చర్యపడలేదు. కాని [illegible] జైలు కిటికీ వూచలవంక చూస్తూ కూర్చున్నాడు.

(మూలం : మపాసా)

ఇంగ్లీషు నేర్చుకుంటూన్న పుల్లయ్యను
తన సాంపులో గిలిగింతలు పెడుతూన్న "కాంతం"
నేషనల్ ఆర్టువారి "పిచ్చి పుల్లయ్య" లో
శ్రీ యన్. టి. రామారావు, శ్రీమతి కృష్ణకుమారి

సామ్యవాద వాస్తవిక రచనా పితామహుడు
మహాకవి, యుగపురుషుడు గోర్కీ కావ్యప్రశంస

గోర్కీ ప్రవేశంతో, రష్యన్ సాహిత్యంలో ఒక అపూర్వ శకం ప్రారంభింపబడింది. నాటి సామాజిక పరిస్థితులను తన రచనలలో ప్రతిబింబించడమే కాక, ఉజ్వల భవిష్యత్ను దర్శించిన ద్రష్ట గోర్కీ. నూతన మానవుల ఆశయాలను, ఆవేదనలను, చైతన్యాన్నీ గొంతెత్తి గానంచేసి, సామ్యవాద వ్యవస్థా నిర్మాణానికి దోహదంచేస్తూ, సారస్వతంలో విప్లవాన్ని సాధించిన ప్రతిభాశాలి. జూన్ 18 వ తేదీన జరిగిన ఆయన 85 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రఖ్యాత సోవియట్ రచయిత వ్రాసిన వ్యాసానికిది సంక్షిప్త అనువాదం.

పి. పావ్లెంకో

ఇప్పుడు కాస్త వయస్సు వచ్చిన నా వంటివాళ్ళం, మా చిన్న తనంలో మేం ఎవరిని వీరులుగా తలుచుకుంటూ వుండేవాళ్ళమో, ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే, ఒకవిషయం స్ఫురిస్తున్నది. గోర్కీ! గోర్కీ మా స్మృతిపథంలో నిత్యమూ ప్రతిబింబిస్తూ వుండేవాడు. మేం యింకా అప్పటికి ఆయన కావ్యావళిని చదివిఎరగం: కాని ఆయన పేరు మాహృదయాలలో గుసగుసలతో వినిపించేది.

సాధారణ మానవుడు

మా చిన్నతనం ఎంత మధురం! టిఫ్లిస్ పరిసరాలలో పసితనమంతా గడిచిపోయింది. టిఫ్లిస్ కు, గోర్కీ పేరుకు ఏదో అవినాభావ సంబంధముంది. గోర్కీ పేరు నిత్యమూ వినిపిస్తూ వుండేది. ఆయన జీవిత కథలు, ముచ్చట్లు, జరిపిన సంభాషణలు, ఇవన్నీ ప్రజలు ముచ్చటగా చెప్పుకుంటుంటే మా చెవిని పడేవి. గోర్కీ మొట్టమొదటి కథానికా రచన ఇక్కడే ప్రారంభింపబడింది. జానపద సాహిత్యంలోని ఉత్తమ కథానాయకులతో, మాకు గోర్కీ రచనల వలన పరిచయ మేర్పడింది.

సమాజపు అట్టడుగునుంచి ఒక రచయిత ఉద్భవించాడు. ఒక యువకుడు ప్రపంచ రచయితగా మన్ననలను పొందాడు. మా నగరంలో ఆ రచయిత జీవిత కథంతా అందరికీ తెలుసును. ఆయన జీవితపద్ధతులన్నీ ప్రజలకు అవగాహనే! నగరంలోని మనుష్యులతో కలసి మెలసి భుజాలమీద చేతులు వేసుకుని, కులాసాగా నవ్వుతూ, వీపు తట్టుతూ, పట్టణవీధులలోంచి నడిచి వెళ్లే ఈ రచయిత ఎవరు! గుడ్డలలో, నడకలో ఒక సాధారణ కార్మికుని పోలిన ఈ అసాధారణ రచయిత ఎవరు! ఎత్తైనబూట్లు మామూలు బెల్టుతోవున్న బ్లౌజ్, అతనెవరో, ఏ సమాజంలో జనించాడో ప్రపంచానికి చెప్పేవి.

"ప్రతి దినం ఇనోదయం" అనే ఆయన గీతిక రష్యా నాలుగుచెరగుల ప్రతివారినోటా వినపడేది. ఆయన రచించిన "డేగపాట" రష్యాలో అందరకూ కంఠతా. "దిలోవర్ డెప్త్స్" అనే నాటకంలోని పాత్రలు, ప్రతియింటా పరిచయిస్తు లెవరో మసలుతున్నట్లుండేవి. గోర్కీ ఒకసారి అనిన "మానవుడు అనేపదం ఎంత ఆత్మాశయంతో, ఎంత మనోగర్వంతో వినిపిస్తున్నది!" అనిన మాట ప్రతివారి చెవులలోను గింగురుమంటూవుండేది.

రష్యన్ సంస్కృతికి గోర్కీ ఒక ప్రధాన ప్రతినిధి. ఆయన జీవితమే, ఎంతో ప్రాధాన్యతగలది. లూమోనోసోవ్ పరిస్థితులలో పుట్టాడో, ఏ అవరోధాల మధ్య చిక్కుకున్నాడో, అదేవిధంగా గోర్కీ జీవిత పరిస్థితులను ప్రతిఘటించాడు. ప్రజలకొక వీరుడుగా తన జీవితాన్ని గడిపాడు. ప్రతీవ్యక్తి తన శక్తినీ, మానవత్వాన్నీ అద్దంలో ప్రతిబింబం చూసుకున్నట్లు గోర్కీలో చూసుకున్నాడు; చూసుకుని మురిసిపోయాడు. సమాజపు చిట్టచివరి కొసను, పాతాళంలో అట్టడుగున కూరుకుని పోయిన మానవులు గోర్కీని చూసి ఆరోజులలో ఇలా భావించేవాడు: "అతి సర్వసాధారణ మనవంటి మనిషి, ఎంతటి ఉత్తమ మానవుడయాడు!" ఈ ప్రశంసకు హేతువు, గోర్కీ జీవితం మానవుల ఉదాత్తతకు ప్రతిబింబం; కార్మికవర్గాన్ని దీప్తివంతంజేసే ఆయన కావ్యసృష్టి!

గోర్కీ సాహిత్య సృష్టి

గోర్కీకి సోమరితనమంటే ఏమిటో తెలియదు. ఏకాకిగా ప్రజలకు దూరంగా జీవించినది ఎన్నడూ లేదు. ప్రజాసేవలో తన జీవితాంతం వరకు, నిమగ్నుడయ్యాడు.

గోర్కీ రచించిన "అమ్మ" నవల వివిధ భాషలలోనికి అనువదింపబడిన తరువాత, మానవజాతికి ప్రప్రథమ కార్మికవర్గ రచయితను, రష్యా సమర్పించ గలిగినదని ప్రపంచానికి తెలియవచ్చింది.

"అమ్మ" నవలా రచనకు, బాకు. టిఫ్లిస్లలో జీవిస్తున్న పెట్రోవ్ మాన్విన్ అనే ఆవిడ జీవితమే ఆధారమని అంటూండేవారు. తర్వాత కొద్ది కాలానికి నాకింకొక సంగతి తెలియవచ్చింది. బాకు సరిహద్దులలో వున్న బైలోవ్ లో ఒక కార్మిక కుటుంబముండేది. ఆ కుటుంబముతో గోర్కీకి అతి సన్నిహిత పరిచయముండేది. తత్ఫలితమే గోర్కీ "అమ్మ" అనే నవలా సృష్టి 'అమ్మ' నవలలోని పాత్రలు, విప్లవాత్మక ఇతివృత్తం, తమ తమ ప్రాంతాలలోని దేనని ప్రతివారూ చెప్పుకునేవారు. ఇరవయ్యో శతాబ్దపు కార్మిక కుటుంబాల విప్లవాత్మ ఈ నవలలో ద్యోతకమవుతుంది. ఇంతకు ముందెన్నడూ ఏ రచయితా, గోర్కీవలె ఇంతటి పేరు ప్రఖ్యాతుల ఆర్జించలేదు.

గోర్కీ ప్రభావం నేటి యువ రచయితలలోనే కాదు; ఆయన సమకాలిక యువ రచయితలకు ఆయ నెంతో సహాయపడ్డాడు. ఇవాన్ వోల్నోవ్, మైకేల్ ప్రిష్విన్, ప్రెనోవ్, వీరందరూ సాహిత్యంలోను, విజ్ఞానశాస్త్రాలలోను అడుగు పెట్టడానికి కారణం గోర్కీ కృషి; గోర్కీ గురుత్వం.

ఆ రోజుల్లో విఖ్యాత కవి కుప్రిన్ 'ద్యూయల్' అనే రచన కుపక్రమించాడు. కుప్రిన్ కు తాను రచించిన కథాంతం తనకే రుచించలేదు. ఈ రచన ఎలా సమాప్తం చేస్తే బాగుంటుందో సలహా కోసం, సంప్రతింపుల కోసం, ఆంద్రీయేవ్, యల్ పొట్యెమ్కిన్ మరెవరినో కొందరు, వారి పేర్లు నాకు జ్ఞాపకం లేవు, కుప్రిన్ ఆహ్వానించాడు. ఆహ్వానింపబడిన వారిలో గోర్కీ కూడా వున్నాడు. ఈ రచయితలందరూ గ్రంథాంతం ఇలా ఇలావుంటే బాగుంటుందని, తామా ప్రకరణాన్ని రచించారు. కుప్రిన్ గోర్కీ రచించిన భాగాన్నే మెచ్చుకొని స్వీకరించాడు. కుప్రిన్ దానితోనే గ్రంథం ముగిస్తూ ముద్రించాడు.

రచయితల బాంధవ్యం

1935 లో నేను గోర్కీని కలుసుకున్నాను. "జ్నమియ్ పత్రికలో గ్రిబే వెస్సు పద్యాలు ముద్రిస్తున్నాము. ఆయన రచనలను సెన్సార్ వారు కత్తిరించి, పత్రికకు పంపారు, కత్తిరింపబడిన భాగాలను నేను పూర్తిచేశాను. ఇదే విధంగా అనేక పద్యాలను పూర్తి చేయవలసి వచ్చేది. గోర్కీతో రచయితల మధ్య ఏటువంటి బాంధవ్యం వుండాలని ప్రసంగవశాత్తు ప్రశ్నించి, కొంతసేపు ముచ్చటించాను. గోర్కీ అన్నాడు కదా: "రచయితలు ఒకరి ఇళ్లకు మరొకరు వెళ్ళడం, ఒకరినొకరు ప్రేమించుకోవడమే కాదు; ఒకరి రచనల నొకరు చూసుకుని, రచనా విధానంలో కావ్య సృష్టిలో ఒకరి కొకరు సహాయం చేసుకోవాలి. కథా ప్రణాళికలను చర్చించుకోవాలి; అప్పుడు రచయితల మధ్య ఎంతటి ప్రేమమైత్రి, పవిత్ర, ఉదాత్తత ఏర్పడుతుందని!"

గోర్కీ సాహిత్యదృష్టిని మనం పరిశీలించినట్లయితే ఆయన జీవితం బహుచిత్రమైనది. ఎంతో ఆసక్తితో, జీవితంతో తాదాత్మ్యంచెందుతూ ఆవేదనా పూరిత, సంఘర్షణామయ వాతావరణం మధ్య ఆయన సాహిత్య సృష్టి జరిగింది. ఆయనకే ఆవేగవ, చైతన్యయుత వాతావరణం, సంఘర్షణ అవసరమయేవి జ్వలించే జ్వాలమధ్య వెలుగులలో ఆయన జీవించేవాడు; ఇతరులకా వెలుగులు కలిగించేవాడు: తనే కాదు ఉత్సాహి అయ్యేది; ఇతరులలో మనోబలం, ఆత్మాతిశయం, చైతన్యం కలిగించేవాడు. "జీవించడమంటే అర్థం మన చుట్టుప్రక్కలవారి జీవితాన్ని చైతన్యవంతంచేయడం; మనం ఎప్పుడూ నవశక్తిని గమకోరాదు. ఒకరు పెరిగేందుకు మనం దోహదం చేయాలి." అనేవాడు గోర్కీ. ఆయన ఆత్మీయత గొప్పది; హృదయంలో ఇంతటి ఆత్మీయానుభూతులను సోదర ప్రేమను నింపుకొన్న ఆయన అంతర్గత జీవితం బాహ్యప్రపంచంలోని వస్తువులఐక్యతా జనితం! నూతనత్వంకోసం, నవ్యప్రపంచం కోసం ఆయన నడిపిన సంఘర్షణ ఎనలేనిది!

గోర్కీతో నా పరిచయం

నేను 1932 లో గోర్కీని సందర్శించాను. ఇంతవరకూ గోర్కీ అంటే ఇలా యిలా వుంటాడని ఊహించుకుంటూ వచ్చాను. నేను కొత్తవాణ్ణి ఆయనకు అపరిచయస్తుణ్ణి. నన్ను చూసి ఆయన ఏమంటాడో, యెలా మాట్లాడుతాడో అనే భీతి పుట్టింది. నన్ను చూసి చూడగానే ఎంతో నన్ను తెలుసుకోదగిన వ్యక్తిగా అప్యాయతతో ఆహ్వానించాడు. గోర్కీకి నూతన వ్యక్తుల పరిచయమంటే ఎంతటి యిష్టమో నాకప్పుడుగాని బోధపడింది కాదు. కొత్త అపరిచిత వ్యక్తులంటే ఆయనకు తానిదివరకు చదవని గ్రంథాలు. వారిలో తాను తెలుసుకోదగినది ఏమున్నదో అని గోర్కీ నూతన మానవుల కన్నులను వెతికేవాడు. హృదయాల లోతులను సందర్శించేవాడు. ఆయనతో ఏదో సంభాషించాలని వెళ్ళినా, తీరా వెళ్ళాక, ఆయన చూపిన అప్యాయతలో నన్ను వెదికే ఆయన చూపులలో అన్నీ విస్మరించాను.

గోర్కీ యింటికి ప్రతినిత్యమూ ఎవరో ఒక రచయిత వస్తూనేవుండేవారు; చర్చిస్తూనే వుండేవారు; తమ రచనలను చదివి వినిపిస్తూనే వుండేవారు. అలెక్సీ టాల్ స్టాయ్, టిఖనోవ్, ఫెదయేవ్, ఎర్మిలోవ్, నికులిన్ మొదలైన రచయితలు లెనిన్ గ్రాడ్, మాస్కో నగరాలనుండి వెళ్లి ఆయనను సందర్శిస్తూ వుండేవారు. వీరి రచనా వ్యాసంగం గురించి గోర్కీ ప్రశ్నిస్తూ వుండేవాడు. నన్ను ఆయన "ఇప్పుడేమైనా రాస్తున్నావా?"అని అడిగాడు పారిస్ కమ్యూన్ గురించి ఒక ఇతివృత్తాన్ని తీసుకుని బారికేడ్స్ అనే నవలరచిస్తున్నాననీ, ముగింపుకు వచ్చిందని చెప్పాను. "అయితే ఈ పుస్తకాలు చదివావా?" అని వెంటనే కొన్ని పుస్తకాల పేర్లు చెప్పాడు.

అవన్నీ యించుమించు చదివిన గ్రంథాలేనని చెప్పాను. ఒక ఫ్రెంచి వ్యక్తితో పరిచయం చేసుకున్నానని అన్నాను. వెంటనే గోర్కీ ఎంతో ఉత్సాహంతో "అతనెలావుంటాడు? ఎక్కడ కాపుర ముంటున్నాడు! ఇప్పుడేం చేస్తున్నాడు?" అనే ప్రశ్నలనుఒకేసారి అడిగాడు.

అమూల్య సలహాలు

అతి పేలవమైన సంవిధానంతో,

(మిగతా 6 వ పేజీలో)

"అరమరలెరుగని అమాయకునిలో ఆశయాలేవో అవతరించగా !"
జమీందారుగారింట్లో తన పనితోపాటు ఇంగ్లీషు కూడా
నేర్చుకుంటున్న 'పుల్లయ్య'.
నేషనల్ ఆర్టువారి 'పిచ్చి పుల్లయ్య'లో శ్రీ యన్. టి. రామారావు

★ భూమి సంస్కరణలు, అధికోత్పత్తి ఫలితంగా ★

అధిక ధాన్యరాసులను పండించుకుంటున్న చైనా

విజయవంతమౌతున్న ప్రజాప్రభుత్వ ప్రణాళిక

['విశాలాంధ్ర' విలేఖరి]

ప్రపంచ దేశాలలో అధికపంటలు పండే దేశం చైనా. 52 సం॥ లో 16 3, 75,0000 టన్నుల తృణధాన్యాలను పండించింది. ప్రపంచం మొత్తం మీద పండే ధాన్యంలో 3 వ వంతు ధాన్యాన్ని చైనా పండిస్తుంది. 50 నుంచి 50,000,000 టన్నుల బియ్యాన్ని చైనా అందివ్వ గలుగుతుంది. గోధుమలు పండించే దేశాలలో చైనా మూడవస్థానం ఆక్రమిస్తుంది; ప్రపంచ దేశాలన్నీ ఉత్పత్తిచేసే, మిల్లెట్లు, సోర్గమ్‌లలో సగంవంతు చైనాపండిస్తుంది అయితే నేమి? 1721 సం॥ నుండి 1949 వరకు చైనాకు విదేశాలనుండి అనేక పంటలను దిగుమతీ చేసుకోవడం జరిగింది.

విదేశాలనుండి దిగుమతులు

తృణధాన్యాలను విదేశాలనుండి దిగుమతులు చేసుకునే దేశాలలో చైనా 1888 వ సంవత్సరంనాటికి 6 వ స్థానం సంపాదించింది. 1930 లో రెండవ స్థానం; 32లో ప్రథమస్థానం.

49, అక్టోబరులో ప్రజా ప్రభుత్వ స్థాపనానంతరం, ఆహార సమస్య అతి ప్రధానమైంది. క్లిష్టతరమయింది. 3 సంవత్సరాల అనుభవం తరువాత, ఈ సమస్యను పరిష్కరించ వచ్చుననీ, ఇదేమంత క్లిష్ట సమస్య కాదని రుజువయింది.

భౌగోళిక పరిస్థితి

చైనా జనాభా 50,00,00,000; విస్తీర్ణం 9,597,000 చ॥కి లోమీటర్లు. ఈ విస్తీర్ణం మొత్తం యూరపుకన్న పెద్దది. సాధారణ దేశవాతావరణం, మామూలుగా నే వున్నా దక్షిణ భాగంలో వర్షాలు, ఉత్తర భాగంలో అధిక ఉష్ణోగ్రత వుంటుంది. మొత్తం దేశ విస్తీర్ణంలో పర్వత ప్రాంతాల విస్తీర్ణం 3 వ వంతు వుంటుంది; గోబీ ఎడారివంటివి మరికొన్ని ఎడారులున్నాయి. మైదాన ప్రాంతాలు వున్నాయి. వివిధ రకాలుగావున్న ఈ దేశ భూఖండంలో రకరకాల వ్యావసాయిక పంటలు పండుతాయి.

పూర్వ ప్రభుత్వాల విధానం

చైనా జనాభా అటు ఇటూ పంచి నట్లు వుంటుంది.

తూర్పు చైనాలో జన సాంద్రత ఒక చదరపు కిలో మీటరుకు 260; నార్త్ వెస్టులో 6 మాత్రమే.

స్థానిక ప్రజల అవసరాలకంటే కొన్ని ప్రాంతాలలో అధికంగానే పంటలు పండుతాయి. మరికొన్ని ప్రాంతాలలో పండేపంటలు ఆ ప్రాంతీయులకే చాలవు. జెచువాన్ ప్రాంతంలో ప్రతీ సంవత్సరం పండే పంటలు అధికంగానే వుంటాయి. ఈ అధిక పంటలను, ఆహార కొరతగల ప్రాంతాలకు తరలించి ప్రజలకు ఆహారం సప్లయి చేయడానికి బదులు అప్పటిప్రభుత్వాలు, ఆ పంటలను ఆయా ప్రాంతాలలోనే వుంచేవారు. ధాన్యాదుల ధర ఒక ప్రాంతంలో తగ్గిపోవడం, మరొక ప్రాంతాలలో హెచ్చడం పరిపాటయేది. పరిస్థితి ఇలా వుండగా విదేశాలనుండి దిగుమతులను చేసుకునే వారు. ఒక్క గోధుమ లే కాక బియ్యాన్ని సైతం, ఆనాటి ప్రజా వ్యతిరేక నిరంకుశ ప్రభుత్వాలు దిగుమతులు చేసుకునేవి.

సమస్యా పరిష్కారానికి ప్రధాన సూత్రం

ఆ ప్రాంతాలలోవున్న డిమాండ్‌కు సప్లయికీ, ఎక్కడా సమన్వయం వుండేది కాదు. ఒక ప్రాంతంలో ప్రజలకు కావలసిన ఆహార పదార్థాలకంటె, ఆ ప్రాంతంలో హెచ్చుపంటలే పండుతాయి. ఉదాహరణకు తూర్పు చైనాలో మొత్తం దేశంలో పండే గోధుమల పంటలో 4 వంతుల కంటె అధికమే పండుతాయి. ఈ గోధుమలు ఆ ప్రాంతాలవారిలో సగం మందికి అది ప్రధాన అహారం కాదు, వారికి ధాన్యం అవసరం. మిగిలినవారు గోధుమలను వాడతారు.

ఉత్పత్తిని అధికం చేయడం, ఉత్పత్తి అయిన పంటలను, జాగ్రత్తగా ఎవరికి ఏది అవసరమో, సరఫరా చేయడం; చైనా ఆహార సమస్యా పరిష్కారానికి ప్రధాన సూత్రం.

అహారసమస్యా పరిష్కారం

కేంద్ర ప్రజా ప్రభుత్వం వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలోను, పంటల నధికంగా ఉత్పత్తి చేయడంలోను అత్యంత శ్రద్ధను చూపి కృషి నెరపింది భూమి సంస్కరణలు, పరస్పర సహకార వ్యవసాయ క్షేత్రాల స్థాపన నీటి వనరులు, రిజర్వాయిలు, ప్రాజెక్టులు అప్పుల మంజూరు, మిగిలిన అన్ని విషయాలలోను సహాయం చేసింది. ప్రజా ప్రభుత్వం నెలకొల్పిన ప్రణాళిక వలన అధికోత్పత్తి సాగింది.

సంవత్సరానికి 15% చొప్పున సరాసరి మీద, అధికోత్పత్తి గత మూడేళ్ళలోను హెచ్చింది. గత సంవత్సరం పంట 16,000,000 టన్నులు. 36 లో కంటే 9% అధికం; పంటలను అధిక లాభాలకోసం దాచుకోవడం, నిషేధింపబడింది. పంటలను ఇంచుమించు ప్రజలందరికీ సరిసమానంగాపంచబడింది. ధాన్యాదులే కాక, మిగిలిన పంటలు, కూడా ఇదేవిధంగా హెచ్చు అవడం వలన ప్రజాప్రభుత్వం, ఆహార సమస్యను అతి సులభంగా పరిష్కరించ గలిగింది.

అత్యంత చారిత్రాత్మక కృషి

ఈ పరిస్థితిని చక్కబరచేటందుకు, ప్రజా ప్రభుత్వం అధికంగాపండే ప్రాంతాలనుండి అనేక మిలియన్ల ధాన్యాన్ని పట్టణ ప్రాంతాలకు, ఆహార కొరతగల ప్రదేశాలకు తరలించింది. ఆ సంవత్సరం వేసంగి ప్రారంభం కాక ముందే, ఈ చర్య తీసుకోబడింది. ఇలాగ కొరత ప్రదేశాలకు పంచగా, చాలినంత సప్లయి చేయగా ప్రభుత్వానికింకా హెచ్చు స్టాకు మిగిలిపోయి ది. ఇలాగ పంచబడిన ధాన్యం ½ మిలియన్ టన్నులు.

200 సంవత్సరాల చరిత్రలో చైనా ఎప్పుడూ ఈపద్ధతిని అవలంబించలేదు. ఇదే మొదటి ప్రయత్నం. తన పంటలతోనే తన ఆహారసమస్యను పరిష్కరించుకోవడం, విదేశాల దిగుమతులపై ఆధారపడకుండా తన కాళ్ళ మీద తాను నిలబడగలగడం చైనా చరిత్రలో ఇదే తొలిసారి. ఫారిన్ ఎక్స్చేంజిఎంతో మిగిలింది. ధాన్యాదుల ధరలు చుక్కలకంటలేదు; అందరికీ అందుబాటులోకి వచ్చాయి. 52 లో సరఫరా చేసిన ధాన్యం 16 . 2 మిలియన్ల టన్నులు.

మధ్య దక్షిణ చైనానుండి ఆగ్నేయ ఈశాన్యప్రాంతాల నుండి ధాన్యాదులు ఇతర ప్రదేశాలకు సప్లయి చేయబడ్డాయి.

సెంట్రల్ సౌత్ చైనా, మొత్తం దేశంలో అధిక ధాన్యం పండే ప్రాంతం. 52 లో ఇక్కడనుండి తదితర ప్రాంతీయులకు 1½ మిలియన్ల టన్నుల ధాన్యం అందివ్వబడ్డాయి.

పారిశ్రామిక కేంద్రాలకు, మైనింగ్ మొదలగు గనుల పరిశ్రమలున్న ప్రాంతాల వారికీ, కొన్ని నగర వాసులకు 80,000,000 ప్రజలకు ఆహారధాన్యాలు సప్లయి చేయబడ్డాయి. ఈప్రాంతాలలో పారిశ్రామిక పంటలు మాత్రమే పండుతాయి.

తూర్పు చైనాలో అనేక పెద్ద నగరాలున్నాయి. జనసంఖ్య అత్యధికం అంటే 150,000,000. ఈ ప్రాంతానికి 3 సంవత్సరాలలో 1952 వరకి 2 మిలియన్ టన్నుల ధాన్యం పంపబడింది. ఉత్తరచైనా ప్రత్తిపండే ప్రాంతం. జనసంఖ్య 65,000,000; వీరికి 3 5 మిలియన్ టన్నుల ధాన్యం పంచబడింది.

స్టేటు ట్రేడింగ్ కంపెనీలు 50 సం॥ లలో అమ్మిన అమ్మకాలపై నాటికి 260 వంతులు అధికంగా అమ్మాయి. మార్కెట్ సప్లయిలో 20 నుంచి 30% వరకు ప్రయివేటు సప్లయిదారులు అమ్మకాలు జరిపారు.

ఆహారసమస్య చైనాకు తరతరాల నుండి వేధిస్తున్న జటిల సమస్య. దీనిని సాధించేటందుకు ఏయే ప్రధాన మార్గాలను ప్రజాప్రభుత్వం అవలంబించినదో చెప్పవలసి వుంది. ప్రధానమైనది, భూమిసంస్కరణ. 400 మిలియన్ల రైతులకు భూమిసంస్కరణలు విము[illegible] సాధించాయి. వ్యావసాయిక ఉత్పత్తిలో వీరిది అత్యంత ప్రధానపాత్ర. సంవత్సరకిస్తులక్రింద భూస్వాములకు ఇది వరకు ప్రతీఏటా 30,000,000 టన్నుల ధాన్యం రొక్కంరూపేణా పోయినది కాకుండా, చెందేది. ఇది అరికట్టబడింది. ఈ ధాన్యాన్ని ఇదివరకు భూస్వాములు నిల్వచేసి, అధిక ధరలు ఎప్పుడు వస్తాయా అని "గోతికాడ నక్కల్లా" కాచుక్కూచునేవారు.

భూమి సంస్కరణలవల్ల రైతులకు వారికి సరిపడినంత ధాన్యాన్ని ఏటా నిల్వచేసుకోవడమే కాదు; మిగిలిన ధాన్యం అమ్ముకుని ఆ డబ్బుతో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. భూమి సంస్కరణలవలన నేకాకుండా, తదితర సాంఘిక సంస్కరణలవలన పరాన్నభుక్కులయిన భూస్వాముల దుబారాఖర్చు అరివేయబడింది. స్పెక్యులేటివ్ బిజినెస్ నిషేధింపబడింది. ఇవన్నీ ఆహారసమస్యా పరిష్కారానికి ఎంతో ఉపయోగపడ్డాయి.

నిరుడు, మార్కెటు డిమాండుకు కావలసిన సరుకును విడుదల చేయగా ప్రభుత్వానికింకా ఎన్నో మిలియన్ల టన్నుల ఆహారధాన్యాలు నిలవ వుండి పోయాయి. ఈ సంవత్సరం పంటలు కాక ఆ నిలవ అధికం. ఈ ఏడు యింకా ఎంతో సరుకు నిలవ వుంటుంది.

ఆహారధాన్యాల పంపకం

ఈ సంవత్సరం, ప్రధానంగా పారిశ్రామిక కేంద్రాలలో, నగర ప్రాంతాలలో, ఆహారకొరత గల ప్రదేశాలలో ఆహారం సప్లయి చేయ, ప్రభుత్వం నిశ్చయించింది. 50 లో సప్లయి చేసిన [illegible] 12,820,000 టన్నులను ఈ ప్రాంతాలకు హెచ్చు పంపాలని అనుకుంటున్నది.

ఆగస్టు నెలాఖరుకు మార్కెట్ డిమాండ్‌కు పోగా, మిగిలే ధాన్యం సౌతీస్టు చైనాలో ఒక మిలియన్ టన్నులు; ఆగస్టులో కొత్త పంటలు రానే వస్తాయి.

సెంట్రల్ సౌత్ ఈస్టు చైనానుండి మిగిలిన ప్రాంతాలకు ఎంతో అధిక ధాన్యాలను సప్లయి చేయడం సాధ్యమని అంచనా వేయబడింది.

సరఫరాలో ఏమాత్రం జాప్యంచేయకుండా, ఆలస్యం జరగకుండా, వెంట వెంటనే అందించేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పరచబడ్డాయి. ఎప్పుడూ ఒక మిలియన్ టన్నులు ప్రతీరోజూ రవాణా చేయబడుతోంది.

విజయవంత మవుతున్న ప్రణాళిక

మే నెలాఖరుకు, సంవత్సరంలో కావలసిన సప్లయిలలో సగం భాగం పని పూర్తయింది. ఈ సంవత్సరం తూర్పు చైనా హోనాన్ రాష్ట్రాలలో అతిస్వల్ప ప్రాంతాలలో వాతావరణం సవ్యంగాలేనందున ½ మిలియన్ టన్నులు అక్కడకు పంపబడ్డాయి.

గత సంవత్సరం పంటలకంటె, స్జుచుయాన్‌లో 11% ఈఏడు అధికం. హెన్సీలో 4,050% అధికం. మొత్తం గోధుమపంట 10% అధికం.

షాంఘైలో ఏప్రిల్‌లో ఒక కిలోగ్రామ్ బియ్యం ధర 2900 యూవాన్లు కాంటన్‌లో 2,260 యూవాన్లు. మే 31 వ తేదీసరికి ఈ రెండు ప్రాంతాల ధరలు సరిసమానం అయేయి.

ఆహార సమస్యా పరిష్కారంలో, చైనా ముందడుగు వేసింది. భూమి సంస్కరణలు, పరస్పర సహకార వ్యవసాయక్షేత్రాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అతి జాగ్రత్తతో నిర్వహింపబడుతున్న ఆహార సరఫరా వ్యవసాయ యంత్రాలను తయారుచేసే ఫ్యాక్టరీల నిర్మాణం, ఇవన్నీ చైనాలో సోవియటు రష్యా విజయవంతంగా ఆదరించిన విధానాలపై పద్ధతులపై నిర్వహింపబడుతున్నాయి.

ఈ విధాన ఆచరణవలన చేకూరిన ఫలితాలు, విజయాలు ఈ విధానమెంతటి మహత్తరమైనదో ఋజువు చేస్తున్నాయి.

చైర్మన్ మావో - సే - టుంగ్

మధుర శృతి

సుబ్బారెడ్డి

శృతికలిపి పాడవే
జీవిత మహతి
శృతిలోన మన బ్రతుకు
చిత్రించు జగతి
గతఘన చరిత్రల ప్రేమ
కాంతిపంక్తుల దలచి
నవప్రపంచ మానవాళి
అనుభవోజ్వల పోరాటమార్గాన
జీవిత మధువు
నీ నేర్పు ఘనమూ
నెరిగి తంత్రులమీటు
మరల మరల భవ్య
మధురగీతిక తలచి
విరులు ఝుకులూ దివ్య
ప్రేమ సామ్రాజ్యాలు
మురిసిపోయే భవిత
మోహనామృత మొలికి
బ్రతుకులో వాకలిప్త
పరిమళించునో లేదో
గత ఘనచరిత్రల ప్రేమ
కాంతిపంక్తుల దలచి
శృతికలిపి పాడవే
జీవిత మహతి
శృతిలోన మన బ్రతుకు
చిత్రించు జగతి.

★ మలబార్ లేఖ

ఐక్య కేరళ ఉద్యమానికి వ్యతిరేకంగా

కాంగ్రెసు నాయకుల రహస్య కుట్ర

మలబార్ ప్రదేశ్ కాంగ్రెసు మహాసభ పాల్ఘాట్‌లో మే 24 నుండి 25 వరకు జరిగింది. అన్ని సమావేశాల వలె, ఇదీ ఏమీ ప్రాధాన్యత లేని సభయే అవును కాని సమావేశంలో ఆమోదింపబడిన అతి ముఖ్య తీర్మానం వలన, దీనిని గురించి కాస్త తర్జనభర్జన ప్రజలలో బయలుదేరింది. తిరువాంకూర్-కొచ్చిన్ కూర్గు, ఆంధ్రరాష్ట్ర అవతరణానంతరం మద్రాస్‌రాష్ట్రంలో మిగిలిన ప్రదేశాలతో "దక్షిణ ప్రదేశ్" అనే పేరుతో ఒక రాష్ట్రాన్ని నిర్మించాలని తీర్మానం అర్థించింది. అంటే దీని అర్థం తమిళ్‌నాడు, కేరళను కలిపి ఒక స్టేటుగా చేయాలని ద్విభాషా ప్రయుక్త భాగాలను కలిపివేయాలని;

ఐక్య కేరళకు వ్యతిరేకంగా కుట్రలు

మలబార్ ప్రజలు ఎంతోకాలం నుంచీ మలయాళం మాట్లాడే ప్రజలతో ఒక రాష్ట్రాన్ని ఐక్య కేరళను ఏర్పరచాలని ఆందోళన కొనిస్తున్నారు. తిరువాన్‌కూర్ కొచ్చిన్ ప్రజలు, చిరకాలం నుండి ఇదే కోరికను కోరుతున్నారు. అయినా ఐక్యకేరళకు వ్యతిరేకంగా కాంగ్రెసు నాయకులు కుట్రలు పన్నుతున్నారు.

మలబార్ ప్రదేశ్ కాంగ్రెసు మలబార్ ప్రజలవాంఛలను వాక్కులను ప్రకటింపగలిగే, ప్రాతినిధ్యం వహించగలిగే, స్తోమతుగల సంస్థకాదు; ఏమి అంటే ఈ మహాసభకు హాజరైన 29 గురు ప్రతినిధులలో 25 గురు గత సాధారణ ఎన్నికలలో ప్రజలచేత ఘోరంగా ఓడింపబడ్డారు. హాజరయిన ఆ కాంగ్రెసు సభ్యులలో సయితం ఆమోదింపబడిన ఈ తీర్మానంపై ఏకాభిప్రాయంలేదు. మాజీ మద్రాస్ మంత్రి మాధవమీనన్ వంటివారు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాడు.

తిరువాంకూర్ - కొచ్చిన్ లలో ప్రధాన కాంగ్రెసు నాయకులే ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తున్నారు. తిరువాన్‌కూర్ — కొచ్చిన్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, వర్కింగు కమిటీ సభ్యుడు కె. పి. మాధవనాయర్ ఈ తీర్మానాన్ని "పట్టి దుంబుడుకు చర్య అని, దీనిని ఆమోదించడం దురదృష్టకరమని కాల పరిస్థితులకు వ్యతిరేకమైనదని" పేర్కొంటూ ఇలా ప్రకటించాడు: "ద్విభాషాప్రయుక్త రాష్ట్రాలను నిర్మిస్తామని కాంగ్రెసు వర్కింగు కమిటీ ఇటీవల ఆమోదించిన తీర్మానానికి యిది పూర్తి విరుద్ధం. ఈ సమస్యను సంబంధించిన అతిముఖ్యులను ప్రభావమున్న వారిని [illegible] విచారించకుండా ఇటువంటి తీర్మానాన్ని ఆమోదించడం అనుచితం, పీపుల్స్ అర్గనైజేషను అనేది తమిళ్ నాడులో తిరువాంకూరు-కొచ్చిన్‌లో వున్నాయి. వాటిని సంప్రతించలేదు."

తిరువాంకూర్ - కొచ్చిన్‌నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నిక అయిన పార్లమెంటు సభ్యుడు సి. నారాయణ పిళ్ళే "ఈ తీర్మానం కేవలం ఆత్మహత్య చేసుకోవడం వంటిది" అని ప్రకటించాడు. ఎ. ఎం. థామస్ అనే మరి ఒక కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు ఈ తీర్మానం కట్టి ఉన్మాదమనీ, "కొంచ వెర్రి అని" చెబుతూ, ప్రజలీ ప్రయత్నాన్ని వ్యతిరేకించి తీరుతారని ఐక్య కేరళ ఉద్యమానికిది ద్రోహం చేయడమని ప్రకటించాడు.

తమిళ్‌నాడు కేరళ విభేదాలను రెచ్చగొట్టడమే ఈ తీర్మాన తాపత్రయమని మాజీ మంత్రి పన్నీరామన్ తీవ్రంగా నిరసించాడు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్త ప్రకారం, తిరువాంకూర్ - కొచ్చిన్ మంత్రివర్గ సభ్యులొకరు "ఈప్రయత్నం కేవలం తెలివి తక్కువతనం"గా వర్ణించాడు.

ఎందరుకాదన్నా రాజాజీ దుస్సలహా

ఆస్ట్రేలియాలోని మాజీ ఇండియన్ ట్రేడ్ కమిషనర్, జి. పరమేశ్వరన్ పిళ్ళే, తిరువాంకూర్ - కొచ్చిన్‌లలో ఎవరూ ఈ ప్రయత్నాలను హర్షించరని ప్రకటించాడు. తమిళ్ నాడు కాంగ్రెస్ ముఖ్యులు భక్తవత్సలం మొదలైనవారు ఆసేలము దీన్ని వ్యతిరేకించినా, ఎ.ఐ.సి. సి. కార్యదర్శి అగర్వాలా దీనిని ఆమోదించాడు. భాషారాష్ట్ర సమస్యపై మలబార్ కాంగ్రెస్ సముచితమైన చర్య తీసుకుంటున్నదని అభినందనలను కురిపించాడు. కాంగ్రెస్ హైకమాండ్ అభిప్రాయాలను అనుసరించే మలబార్ కాంగ్రెస్ ప్రవర్తించిందని చెప్పబడుతున్నది.

విశాలాంధ్ర
ప్రత్యేక విలేఖరి

మలబార్ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకోకుండా, వారి స్వార్థాన్నే మనస్సులలో వుంచుకొని ఇటువంటి విచ్ఛిన్నకర ధోరణిని చేపట్టారని కాంగ్రెస్ దినపత్రిక "కేరళ కౌముది" సంపాదకీయం వ్రాసింది. కాంగ్రెస్ నాయకులు ఐక్య కేరళకోసం ఆందోళన చేస్తున్న ప్రజా ఉద్యమాన్ని చూసి హడలెత్తుతున్నారు. కేరళలోవున్న కమ్యూనిస్టు పలుకుబడిని పోగొట్టడానికి ఇటువంటి చర్యనే తీసుకోవాలని, మలబార్ కాంగ్రెస్ నాయకులకు, రాజాజీ దుస్సలహాలను తన సహజ ధోరణిలో చెప్పినట్లు తెలుస్తోంది.

అయితే పార్లమెంటు సమావేశంలో దీనిని ఎటూ ఏమీ చెప్పకుండా తటస్థత అనే ఒడ్డున కూర్చుని రాజాజీ "బక ధ్యానం" చేశాడు.

ఐక్యకేరళకు సన్నాహాలు

మలయాళీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ఎర్నాకులంలో ఇందు విషయమై చర్చించ సమావేశమవుతున్నారు. ఐక్యకేరళను స్థాపించేందుకు తగిన పథకాలను, కార్యక్రమాన్ని ఈ సమావేశం రూపొందిస్తుంది.

ఈ సమావేశం జరగక మునుపే ఒక సంగతి స్పష్టం; ఐక్యకేరళకు ద్రోహం తలపెట్టిన మలబార్ ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం, ప్రజలు ఆనాడే భూస్థాపితం చేశారు.

ఐక్యకేరళ ఉద్యమానికి ఎవరు ద్రోహం తలపెట్టిన, ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని, అట్టి ప్రయత్నాలను కాంగ్రెసు నాయకులు విరమించుకోవాలని శ్రీ ఎ. కె. గోపాలన్ హెచ్చరించాడు.

స్వీకారం

ఆంధ్రుల చరిత్ర

ఏటుకూరి బలరామమూర్తి
వెల : 2 రూపాయలు

మావో సే-టుంగ్

మూలం : ఎమిసియావో
అనువాదం :
శాపీ మోహనరావు
వెల : రూపాయి
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ_2.

నాట్యరాణి

[సాంఘిక నాటకం]
రచన :
మద్ది సత్యనారాయణ
వెల : 12 అణాలు
భాస్కర పబ్లికేషన్స్ : : గుంటూరు

దేవుడున్నాడా?

భగ్వాన్
వెల : 4 అణాలు
తెలంగాణా నాస్తిక సంఘం;
సూర్యాపేటతాలూకా (హైద్రాబాద్)

చీడపురుగులు (నాటిక)

పోకల నరశింహారావు
వెల : 6 అణాలు

దోపిడిముఠా

(రాజకీయనాటకం)
నటశ్రీ
వెల : 1—8—0

ఆత్మగౌరవము (నాటిక)

పోకల నరశింహారావు
వెల : 6 అణాలు

చెడిపోయింది ఎవరు?

(నాటిక)
పోకల నరశింహారావు
వెల : 6 అణాలు

పై పుస్తకాల ప్రచురణ :
సరస్వతీ బుక్ డిపో,
మెయిన్‌బజారు, విజయవాడ_1

గ్రంథపరిచయం

దేవనాగర

హిందీ త్రైమాసికపత్రిక

భారత దేశంలోని వివిధ భాషల నుంచి రచనలను ఏరితెచ్చి, దానిని హిందీ భాషలోకి అనువదించడం, వేర్వేరుభాషలలోని సాహిత్యంయొక్క స్థితిగతులను తెలిపే సంగ్రహ వ్యాసాలను హిందీలో ప్రచురించడం, హిందీలోని కొన్ని విశిష్ట రచనలను ఇతర భాషలలోనికి అనువదింప చేయడం ప్రధానమైన సాధనాలుగా "ఇతర భాషల వారిలో హిందీని అధికంగా ప్రచారం చేయడం కోసం" సంకల్పించి హిందీ పరిషత్ (ఢిల్లీ) వారిచే ఈపత్రిక ప్రకటించబడుతూంది.

సంవత్సరం చందా రు. 6 లు. విడి ప్రతి రు 1-8-0 లు.

దీనిలోనికి 12 భాషలకు చెందిన 12 గురిని సంపాదకవర్గంగా తీసుకొన్నారు. సంపాదకవర్గంలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు ఒకరు.

ఈ మొదటి సంచికలో తమిళ్, వంగ, అస్సామీ, ఉర్దూ, కన్నడ, గుజరాతీ, మరాఠీ భాషలనుంచి హిందీలోకి అనువాదాలున్నాయి. హిందీలో నుంచి తెలుగు, ఒరియా, మలయాళం, పంజాబీ భాషలలోకి రెండు అనువాదాలు వున్నాయి.

ఇతరభాషల రచనలను హిందీలోకి అనువదించినా, హిందీరచనలను ఇతర భాషలలోకి అనువదించినా మాత్రు కలూ, అనువాదాలుకూడ ఒకదాని ప్రక్కనొకటి నాగరిలిపిలో ముద్రించబడివున్నాయి.

ముద్రణ, గెటప్ సుందరంగా వున్నాయి.

కాని, పత్రిక ప్రచురించబడుతూన్న పద్ధతిచూస్తే పరిషత్తువారి "ఇతర భాషా-భాషులయిన సదస్యులలో హిందీని అధికంగా ప్రచారం చేయడం" ఉద్దేశం పూర్తిగా విఫలం అవుతూంది. హిందీ సాహిత్య ఖండాల అనువాదాలను దేవనాగరీ లిపిలోగాక ఆయా భాషల లిపులలో వ్రాయగలిగినప్పుడే ఆఆలోచన సఫలం అవుతుంది.

అలాగే ఈ పరిషత్తువారి ఈఉత్తమాశయానికి బీజంవేసిన శ్రీ రాజేంద్రప్రసాద్ భావించినట్లు విభిన్న భాషల వారికి ఒకరితో ఒకరికి పరిచయం చేయడం అనేది కూడా సఫలం అవుతూందనుకోను. దానికై ఇతర భాషా సాహిత్య ఖండాల మూలాల్ని, దేవనాగరిలిపిలో ముద్రించవలసిన అవసరంలేదు.

కాగా, ఇతర భాషల సాహిత్యాన్ని హిందీ భాషా వారికి పరిచయంచేసే వినమ్రభావంతో ఈ పత్రికను నడపడానికి ప్రయత్నిస్తే పరిషత్తువారు హెచ్చు సేవ చేయగలిగేవారు.

రంగ్‌రూట్

(హిందీ)

శ్రీ బరేన్‌బసు వ్రాసిన ఇదే పేరు గల బెంగాలీ నవలకి ఇది హిందీ అనువాదం. అనువాదకులు శ్రీ పి. కె. మజుంధార్.

రంగ్‌రూట్ అనేది 'రిక్రూట్' అనే ఇంగ్లీషు పదానికి సైనికులు వాడే పర్యాయపదం. ఈ పేరే నవలలోని కథావస్తువును సూచిస్తూంది.

అమలుడు బి. ఏ. ప్యాసయిన మధ్యతరగతి యువకుడు. నిరుద్యోగం; దారిద్ర్యం అతని సైన్యంలో చేరుస్తాయి. సైన్యంలో భారతీయ సైనికుల యెడ జరిగే దుర్వ్యవహారం, యాతనలు చూసి అతడు అడుగడుగునా ప్రతిఘటిస్తాడు. ప్రతిఘటన వ్యక్తిగతంగా గాక సామూహికంగా సాగినప్పుడే విజయవంతం అవుతుందని గ్రహిస్తాడు. ఆ ప్రతిఘటనతో అధికారుల ఆగ్రహానికీ, తోటి సైనికుల ప్రేమకీ పాత్రుడవుతాడు.

పరాధీన భారత ప్రజలలోంచి వచ్చిన సైనికులు యూరోపు, ఆశియా యుద్ధరంగాల అటుపోట్లతో ఉద్రిక్తులవుతూ వచ్చారు. ఒక దశలో హిట్లరును 'శాబాషు'అన్నా, జపాన్‌ను అభినందించినా మొత్తంమీద భారతీయ సైనికులు సోవియటు సైన్యాల జయాపజయాలలో పొడూగునా సంతోషం బాధ అనుభవిస్తూనే వచ్చారు. బ్రిటిష్ సైన్యాలు, అమెరికన్ సైన్యాలు,జపాన్ సైన్యాలు సాధారణ ప్రజమీద చేస్తూన్న దురంతాలకు వాళ్ళు ఉడికి పోతారు.

బర్మా కాందిశీకులు, కలకత్తా ఆకలి చావులు సైనికులలో ఆలోచన గలవారి కళ్ళు విప్పాయి.

చివరకు కోహిమా రణంలో బ్రిటిషు సైన్యాలు తుడిచి పెట్టుకు పోయినచోట 5 వ ఇండియన్ డివిజన్ నాగజాతి జపాను సైన్యాలను తరిమి వేస్తాయి. సైనికులలో ఆత్మవిశ్వాసం కలగడానికది తోడ్పడింది.

యుద్ధానంతరం మరల భారత సైనికుల్ని అణచిపెట్టి వుంచేటందుకూ భారతప్రజల్ని అణచుటకై వీరిని ఉపయోగించటానికి బ్రిటిష్ అధికారులు ప్రయత్నిస్తారు. కాని, కళ్ళు విప్పిన జాతి అణగివుండలేదు. తిరుగుబాట్లు వచ్చాయి. 1946 లో భారత భూ, నౌకా, వైమానిక సైన్యాలలో వచ్చిన తిరుగుబాట్లచరిత్ర ప్రసిద్ధం.

అమలుడు, అతని మిత్రులు తిరుగుబాటులో కలిసి 'బ్రిటిష్ వాళ్ళు దేశం వదలాలి'ని డిమాండు చేశారు. నినాదం యిచ్చారు. తుపాకీ తీసుకొన్నారు. అధికారుల్ని తరిమారు.

ఇదీ ఈ నవలలోని కథ.

రెండో ప్రపంచయుద్ధం భారత దేశపు ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థను, ఆలోచనలను మూలమట్టుగా కదిల్చివేసింది. యుద్ధగతి, భారతదేశపు పరాధీనస్థితి వానికి ప్రధాన కారణం.

రెండో ప్రపంచయుద్ధాన్ని గురించీ భారతదేశముమీద దాని ప్రభావాన్ని గురించీ అనేక దృక్కోణాలనుంచి అనేక పుస్తకాలు వచ్చాయి. భారత సైనికుల తిరుగుబాట్లను గురించి ఎన్నో పుస్తకాలు వచ్చాయి

కాని, తిరుగుబాటుచేసిన సైనికుడు అతని ఆశలు, అభిమానాలు, ఆవేశాలు, అహంకారాలు, ప్రేమ, క్రోధం, కష్టాలు, నిష్ఠూరాలు, వీనిని ఆ సైనికుని దృక్పథంనుంచి వివరించిన పుస్తకం రాలేదు.

ఈ నవలలోని అమలుడు గ్రంథకర్త బరేన్‌బసు ప్రతిబింబమే. శ్రీ బసు సైనికుడుగా యుద్ధరంగానికి వెళ్ళినవాడే. సైన్యాలలో భారతీయులపై జరిపే అత్యాచారాలు, దేశభావాన్ని ప్రతిఘటించి తోడివారి ప్రేమకు పాత్రుడూ అయ్యాడు. అధికారుల క్రోధానికి గురి అయి కఠిన శిక్షలు పొందాడు. ఈ నవలలో రచయిత తన అనుభవాలను బహు నైపుణ్యంతో చిత్రించాడు.

ప్రతి ఒక్కరూ చదవవలసిన పుస్తకం యిది. అనువాదం కూడా సరళంగానే వుంది. ప్రచురణ శ్రీ చిత్త ప్రసాద్ రేఖా చిత్రాలతో ముచ్చటగా వుంది.

వెల నాలుగు రూపాయలు.

ప్రచురణ కర్తలు : పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్, ఖేత్వాడీ మైన్‌రోడ్డు బొంబాయి 4 :

—రామ మోహన్

నోటీసు

విజయవాడ మునిసిపాలిటి

జి. ఓ. నెం. 729 P. H. తే॥ 15-3-44 లో సూచించిన అర్హతలుగల వ్యక్తులనుండి 30-6-53 తేదీలోగా ట్యాప్ ఇనస్పెక్టర్ ఉద్యోగమునకు అప్లికేషన్లు కోరబడుచున్నవి. జీతంస్కేలు 40-2-50-1-60 యీ ఉద్యోగమునకు మామూలుగా ఇచ్చుచున్న అలవెన్సుకూడ యివ్వబడును.

(సం)॥ పి. యస్. వాసుదేవన్
కమీషనర్
మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ తేది 17-6-1953



అంతర్జాతీయ కుస్తీ పోటీలలో అలీరేజా బే, దారాసింగ్ [illegible] "ప్రపంచం" లో దృశ్యం.

భయపడకండి అన్ని దశలలోని మూలవ్యాధులకు
కె. వి. ఆర్. మూలవ్యాధి నివారిణి
ట్రేడ్ K. V. R Piles Cure మార్క్
11 రోజుల కోర్సు చాలును.
ఖరీదు 5/- లు;
ప్యాకింగు & పోస్టేజీ అదనం
వివరములకు : కవిరాజ్ కొప్పుల వెంకట్రావు బి. ఏ.,
కొల్లిపోలు, తూర్పు గోదావరిజిల్లా, సదరన్ రైల్వే.

సోవియట్ రష్యా ప్రజల ఆనందమయ జీవితం

ధరల తగ్గింపు : జీతాల హెచ్చింపు

★

ప్రజలకు ఉచిత వైద్య, విద్యా తదితర సౌకర్యాలు

ఒకప్రక్క పెట్టుబడిదారీ, వలస దేశాలలో ఆర్థిక సంక్షోభ ఫలితంగా నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి, పరిశ్రమల స్తంభన ఉత్పన్నమై ప్రజల జీవితాన్ని అతి నికృష్టపరుస్తూ వుండగా, సోవియట్‌రష్యాలో ధరలతగ్గింపు, ప్రజల ఆదాయం పెరుగుదల, ఉచిత విద్యావైద్య తదితర సౌకర్యాలు కల్పింపబడుతున్నవి. అక్కడి సమిష్టి క్షేత్రాలను రైతుల కుటుంబాలను, కార్మికుల జీవిత పరిస్థితులను, స్వయంగా వీక్షించి ఇటీవలనే సోవియట్ రష్యానుండి భారత దేశానికి తిరిగి వచ్చిన శ్రీ ఏ. కె. గోపాలన్ తమ అనుభవాలను క్రోడీకరిస్తూ వ్రాసిన ఆంగ్ల గ్రంథంలోని ఒక ప్రకరణానికిది సంక్షిప్తానువాదం.

సోవియట్ ప్రజల జీవితం, వారి జీవనస్థాయిని గురించి ఇతర దేశాలలో రకరకాల కథలు వ్యాపించి వున్నాయి. ఒకనాడు, మనభారతదేశ పార్లమెంటు సభ్యులలో ఒకరు, ప్రసంగిస్తూ సోవియట్ రష్యాలో జోళ్ళ ఖరీదు 350 రూబుల్సు వరకు వున్నదని పేర్కొన్నాడు. సోవియట్ రష్యానుండి, ఇక వారం రోజులలో మన దేశానికి బయలుదేరుతాననగా, నేను కొన్ని జోళ్ల షాపులకు వెళ్ళాను. ఒక జోళ్ల జత ఖరీదు 67 నుండి 90, 100 రూబుల్స్‌వరకు ధర చేసేవి అనేక రకాలవి, అక్కడ విక్రయింపబడుతున్నాయి. భారతదేశం తిరిగి వచ్చాక, భారతదేశ శాంతి ప్రతినిధివర్గ సభ్యుడుగా సోవియట్ రష్యానుసందర్శించిన ఆలిత్యాన్‌ను కలుసుకున్నాను. ప్రసంగ వశాత్తు ఆయన సోవియట్‌లో ఒక జత జోళ్ళు 45 రూబుల్సు ధరకు విక్రయింపబడుతుండడం, తాను చూశానని నాతో అన్నాడు. 200 రూబుల్స్ కిమ్మతు చేసే వివిధ రకాల మంచి జోళ్ళు కూడా సోవియట్‌లో వున్నాయి.

చీకూచింతాలేని ఆనందమయ జీవితం

ఫుట్‌బాల్ స్టేడియంలు, మూవీలు, నాటక మందిరాలు, సర్కస్‌లు సంగీత శాలలు, వీటిని ప్రత్యేక పండుగ దినాలలో కాక, మామూలు రోజులలో నేను సందర్శించాను. ఇవన్నీ ఎప్పుడూ జనసమర్దంవలన కిటకిటలాడుతూ వుండేవి.

పట్టణాలలో, పల్లెలలో, సిటీలలో దుకాణాలముందు జనం ఎంతచుందో మూగివుంటారు; తమకు కావలసిన వస్తువులను కొనుక్కుంటూ వుంటారు వస్తువుల ధరల తగ్గింపు, ప్రజల ఆదాయం హెచ్చింపువలన వస్తువులు విపరీతంగా చెల్లిపోతూవుంటాయి. సోవియటు ప్రజలుఎంతో ఆనందంతో కలకల లాడుతూ, నేను ఎక్కడకు వెళ్ళినా కనిపించారు. షాపులు వివిధవస్తువులతో చూడముచ్చటగా వుంటాయి. ఆహార పదార్థాలు విపరీతం.

సోవియటు ప్రజలు తాము సంపాదించే ఆదాయం గురించి మాత్రమే మనతో ప్రసంగించరు; సామ్యవాద ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను గురించి, ట్రేడ్‌యూనియన్లుచేసేకృషిని గురించి మనతో ముచ్చటిస్తారు. తమ జీవన స్థాయిని గురించి సంభాషిస్తున్నప్పుడు, తమ దేశంలో ఎవరికీ ఉద్యోగం లభించదనే దిగులు లేదని, వృద్ధాప్యం వచ్చిన తరువాత, చెరుకు పిప్పివలె ఎవరినీ పరిగణించరని, ఒక కుటుంబంలో ఆర్జించేవారు, రోగగ్రస్తుడయితే, జీవితం ఎలా కొనసాగించగలమనే చీకూచింతా లేదనీ జీవితంలో తమ బిడ్డలకు విద్య చెప్పించలేమనో, లేక ఉద్యోగాలు చూపించలేమనో బెంగపెట్టుకోనవసరం లేదనీ, యిలా ఎన్నెన్నో విషయాలను చెప్పుకు వస్తారు.

ప్రజలకు కావలసిన ధనం వుంది. దానిని దాచుకోవాలని వారికుంటే, బ్యాంకుల్లోదాచుకుంటారు. బ్యాంకులు స్వల్పమైన వడ్డీని కూడా యిస్తాయి. పిల్లలకు కిండర్‌గార్డెను సెకండరీ, టెక్నికల్ స్కూళ్లు విశ్వవిద్యాలయాలు వున్నాయి. ఉద్యోగం, సంపాదించకముందు, తల్లిదండ్రుల డబ్బుపై ఆధారపడ నవసరం లేదు. మంచి ఉద్యోగం కావాలంటే కావలసింది. రెండేరెండు; అందుకు తగిన ఆసక్తి, కృషి, పట్టుదల, దీక్ష.

ఇతర సౌకర్యాలు

సోవియట్ ప్రజలు తీసుకునే ఆహారం గురించి ఒక్క మాట. సాధారణంగా యువకులు తీసుకునే ఆహారం ఎంతో పుష్టికరంగా వుండడం అటుంచి ఎంతో హెచ్చు తీసుకుంటారు. నన్ను వారు యిలా ప్రశ్నించారు: "అదేమిటది? మీరింత కొంచెమే తింటారేం?" నేను సమాధానం చెప్పేవాణ్ణి. "మాది పేదదేశం. మేం యింతకన్న ఎక్కువ తినలేం!" భోజనంలో పళ్లు, కూరగాయలు, వెన్న, పాలు తప్పక వుంటాయి: సోవియట్ ప్రజలు తీసుకునే ఆహారం హెచ్చు; పుష్టికరమైనది.

కుటుంబంలో ప్రధాన ఆర్జన పరుడి జీతంలో నూటికి 3 వ వంతుల నుంచి 7 వంతులవరకు ఇంటి అద్దె నిర్ణయింపబడుతుంది. ఆ ఇంటిలో అతనికి అన్ని సౌకర్యాలు వుంటాయి. విద్యుచ్ఛక్తి, నీరు, గ్యాస్, రేడియో తదితర సదుపాయాలన్నీ కలిపి ఈ స్వల్పమాత్రపు అద్దె నిర్ణయింపబడుతుంది. జీతంలో నూటికి ½ నుంచి 6 వంతులు మాత్రమే ఇన్‌కమ్‌టాక్స్.

ఇతర దేశాలలో అయితే ఇంటి అద్దెకు, రాబడి పన్నుకు, వచ్చే ఆదాయంలో హెచ్చు భాగం పోతుంది. ఉచిత సౌకర్యాలు అనేకం ప్రభుత్వం కల్పిస్తుంది. విద్య, పిల్లలకు 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఉచితం ఆ తరువాత సాంకేతిక శాస్త్రాలలోను, ఉన్నత తరగతులలోను చదువుకొనేందుకు అతి స్వల్ప ఖర్చు: నాటక ప్రదర్శనాలు ఉచితం. వైద్య సహాయం పొందేటందుకు ఎవరూ ఏమీ ఖర్చు పెట్టుకోనక్కరలేదు. శానిటోరియాలు విశ్రాంతి మందిరాలు ఎన్నో వున్నాయి.

ఇవన్నీ ప్రజలకు ఉచితంగా లభ్యమవుతున్నాయి కనుక, ప్రజలు తమ ఆదాయంలో అధిక భాగం తమ ఆహారం, బట్టలు, ఇతర వినోద వస్తువులకు వెచ్చించగలుగుతున్నారు. పనిలో చక్కని నిపుణత లేని ఒక కార్మికుని కనీస జీతం ఎంత అని పరిశీలిస్తే నెలకు 600 రూబుల్సు. నిపుణత కలిగిన ఒక కార్మికుని కనిష్ఠ జీతం, నెలకు రు 1300 నుంచి 1800 రూబుల్సు. పని నిపుణతను బట్టి, నేర్పునుబట్టి, శ్రమనుబట్టి చాల మంచి వేతనం నిర్ణయమవుతుంది. నార్మల్ పనికంటే హెచ్చు పని చేసినపుడు, దానికి అధికంగా వేతనం లభిస్తుంది. ధనమివ్వడమేగాక, వారికి ఉన్నత సాంస్కృతిక ప్రదర్శనాలు విశ్రాంతి సౌకర్యాలు లభిస్తాయి.

అన్ని ఫ్యాక్టరీలలోను, కార్మికులలో అధికసంఖ్యాకులు వారి బేసిక్ వేతనంకంటె హెచ్చు ఆర్జిస్తారు. కొన్ని ఫ్యాక్టరీలలో అధికసంఖ్యాక కార్మికులు స్టాకనోవైట్సు; అంటే మామ్ములుగా హెచ్చు నిపుణతను, ఉత్పత్తిని చూపించి ఆర్జించే స్తోమతగలవారు. ప్రజలఆదాయం క్రమేపీ పెరుగుతున్నది. కొనుగోలుశక్తి 51 లో 30% అభివృద్ధికాగా అందుపై 52 లో 25% పెరిగింది. అభివృద్ధి వస్తువుల విక్రయంలోనే జరిగింది. స్టాలిన్ 1934 లో చెప్పిన వాక్యాలు ఈనాడు సోవియట్‌లో అమలులోనికి వచ్చాయి. "దారిద్ర్యంలేమి ప్రాతిపదికలుగా తీసుకుని సామ్యవాదం స్థాపిస్తామని అనుకోవడం కేవలంభ్రమ. ఉత్పత్తిని అధికతరం చేసుకుని, కార్మికుల జీవితం సంపన్నవంతం కావించి, సంస్కృతిని పెంపొందించే, ప్రాతిపదికలపై సామ్యవాదం స్థాపించబడాలి" సోవియట్‌లో ఈనాడు సాధింపబడిన విజయాలను, ఫలితాలను గమనించినట్లయితే, స్టాలిన్‌పై వాక్యాలు పరిపూర్ణముగా ఆచరణలోనికి వచ్చినట్లు మనకు విదితమవుతుంది.

కొన్ని కుటుంబాల పరిశీలన

ప్రజలుఎంతో అత్యున్నత జీవన స్థాయిలో, తమ జీవితాన్ని సుఖప్రదంగా చేసుకొంటున్నారని నేను గ్రహించగలిగాను. సోవియట్‌రష్యాపై కట్టు కథలను అల్లి నాణెపు విలువ కంటె, సరుకులధర హెచ్చిపోయిందని విదేశాలలో అబద్ధాలను ప్రచారం చేసే మాటలన్నీ కేవలం బూటకమని ప్రత్యక్షంగా చూసి తెలుసుకోగలిగాను. అక్కడ ఏవ్యక్తీ కాలికి జోళ్లులేకుండా వుండరు. చింపిరిబట్టల నెవరూ ధరించరు. ఇల్లూ వాకిలీ లేనివారెవరూ లేరు. ట్రాములలో, స్కూళ్లలో, లైబ్రరీలలో, పఠనమందిరాలలో, సినీమా, నాటక మందిరాలలో నేను అనేకమంది మనుష్యులను చూశాను. వారు, తమ వెంట ఒక చిన్న పెట్టెను తెచ్చుకొనేవారు. ఆ పెట్టెలో, రొట్టె, పళ్లు, ఇంకా తినే పదార్థాలు వుండేవి.

అనేక కార్మిక కుటుంబాలను, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే రైతుల కుటుంబాలను స్వయంగా వీక్షించాను వారు ఏవిధంగా జీవిస్తున్నారో తెల్సుకోగలిగాను. నేను వెళ్లిన ఒక సోవియట్ కార్మికుని కుటుంబం గురించి కాస్త చెబుతాను. అతని పేరు వ్లాడిమిరోవ్. యూలటోవ్ స్టీమిల్‌లో, సీనియరు మెయింటెనెన్స్ ఫిట్టర్‌గా పని చేస్తున్నాడు. మాస్కో నివాసి. అతనికి 45 సం॥ల వయస్సువుంటుంది. అతని కుటుంబమల్లా అతనూ, భార్య, యిద్దరు కుమార్తెలు. ఇద్దరు కూతుళ్లు చదువుకుంటున్నారు. పెద్దపిల్లచదువుకుంటూ పార్టుటైముపనిచేస్తున్నది. వ్లాడిమిరోవ్ నెలకు 2000 రూబుల్సు సంపాదిస్తున్నాడు. అనుకున్న కోటాను పూర్తి చేయడంలో ఆతనికే మొత్తం ముడుతున్నది. పెద్దపిల్ల తనుకావిస్తున్న పని ద్వార నెలకు600రూబుల్సును సంపాదిస్తున్నది. ఇంటి అద్దె 32 రూబుల్సు; ఎలక్ట్రిక్ కరెంటు, నీరు, గ్యాసు, వేడిమికి అయ్యే ఖర్చు యింకా తదితర సౌకర్యాలు నెలకు 105 రూబుల్సు ఖర్చు. రోజుకు భోజన పదార్థాలకై 25 నుంచి 35 రూబుల్సు వరకు వెచ్చింప బడుతున్నది. వేసవి కాలం రాగానే వారు గ్రామప్రాంతాలకై చల్లగాలికి తరలివెళ్ళిపోతారు. అక్కడ వుండేటందుకు ఇంటి అద్దె మిగతా ఖర్చులు ఏడాదికి 500 రూబుల్సు అవుతుంది. సినీమాలకు, పత్రికలకు, నాటకాలకు, మాగ్‌జైన్లకు నెలకు 100 రూబుల్సును ఖర్చుపెట్టుకుంటారు. ఇద్దరు కుమార్తెలకు ఉచితంగానే విద్య లభిస్తున్నది. కనుక, అందుకేమీ వెచ్చింపనక్కరలేదు. ఏడాదికి ఒకసారి శానిటోరియంలో విశ్రాంతి తీసుకుందుకు అవకాశం దొరుకుతుంది. ఆ విశ్రాంతి కాలంలో అతనికి మామూలు జీతం చెల్లించబడుతూనే వుంటుంది.

శ్రీ
ఎ. కె. గోపాలన్

"మిగిలిన డబ్బుతో మీరేం చేయదలచుకున్నారని" నేను ఆ కార్మికుని ప్రశ్నించాను. తానొక టెలివిజన్ సెట్ మాస్కోలిచ్ కారుకు కొనుక్కోవాలనుకుంటున్నానని, అతను సమాధానమిచ్చాడు.

తాష్కెంటులోవున్న కాగనోవిచ్ సమిష్టి క్షేత్రాన్ని చూడ్డానికి వెళ్ళాను. అక్కడ పనిచేస్తున్న అనేకమంది రైతుల కుటుంబాలను చూశాను. రైతుల ఇళ్ళల్లో టేబుల్సు, కుర్చీలు, రేడియోలు, యింకా తదితర ఫర్నిచరు గమనించాను. మన భారత దేశంలో పెద్దఆఫీసరు ఇంట్లో మాత్రమే యిటువంటి ఫర్నిచర్ కనిపిస్తుంది:

ఒకరైతు కుటుంబం

నేను చూచిన ఈ సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో లస్కోబ్ ఆకోహెం చెక్ అనే రైతు యింటికి వెళ్ళాను. అతను, అతని భార్య, ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు-ఇదీ కుటుంబం. కుమారుడికి 14 సం॥ల వయస్సు, చదువుకుంటున్నాడు. ప్రతిసంవత్సరం అతనికి సమిష్టి వ్యవసాయ క్షేత్రంనుంచి వస్తున్నవంతు 3 టన్నుల బియ్యం, అంటే 84 మణుగులు. ఇదికాక ధనరూపేణ 10,000 రూబుల్సు ఏటా అతని ఆదాయం. ఒకకూరగాయలతోట ఒక ఆవు, 5గొర్రెలు, అతనికివున్నాయి. ఇవి అతని వ్యక్తిగత ఆస్తి. ఇతను సాధారణ రైతులలో ఒకడేకాని బాగా ఆర్జించుకుంటున్నవాడు కాడు.

సోవియట్ రష్యాలో ప్రజల జీవితమింతటి ఉన్నతస్థాయిలో వుండగా, కొన్ని దేశాలలో, సోవియట్ రష్యాపై అపప్రచారం జరుగుతున్నది. అక్కడి ప్రజలు పేదవారని, ఆకలితో మాడిపోతున్నారని కాకమ్మకథలను అల్లి ప్రచారం కావిస్తున్నారు.

ధరలతగ్గింపు: జీతాలహెచ్చింపు

ప్రతిసంవత్సరం, 48, 49, 50, 51, 52, 53 లలో వస్తువుల ధరలు క్రమక్రమంగా తగ్గింపబడుతూ వచ్చాయి; మొదటి మూడు సంవత్సరాలలో వస్తువుల ధరలను ప్రభుత్వం తగ్గించడం వలన ప్రజలకు 265 మిలియన్లరూబుల్సు మిగిలాయి. 53 ఏప్రిల్ నెలలో ధరలతగ్గింపు ప్రకారం 53,000 మిలియన్ల రూబుల్సు ప్రజలకు మిగిలింది. ఒక ప్రక్క ధరలు తగ్గింప బడుతూనే ఇంకొకప్రక్క ఉద్యోగుల జీతాలు హెచ్చింపబడ్డాయి. జీతాలు హెచ్చినట్లయితే, ధరలు ఎలా [illegible] పెట్టుబడిదారీ దేశాలలోవున్న మనకు [illegible] కాని సామ్యవాద ప్రభుత్వ దేశంలో జీవిస్తున్న ప్రజలకు ఇదేమీ వింతగా తోచదు. వస్తువుల వుత్పత్తిని వారు అధికం చేస్తున్నకొద్దీ, వేతనాలు పెరుగుతూ వుంటాయి. అదే సమయంలో వస్తువుల ధరలు తగ్గిపోతూ వుంటాయి. కనుక వారు ఉత్పత్తిచేసే ప్రతి వస్తువును చౌకగా కొనుక్కునే అవకాశం వారికి లభిస్తుంది.

ఒకవారం అక్కడ గడిపిరండి!

సోవియటులో చిన్న పిల్లలుకాని లేక కాస్త వయస్సు వచ్చిన పిల్లలుకాని, సంరక్షణలేక చెడిపోతున్నట్లు నాకెక్కడా కన్పించలేదు. బజారులలో కొత్త కొత్త భవనాలు నిర్మింపబడుతున్నాయి. కొత్త షాపులు తెరువబడుతున్నాయి. దుకాణాలచెంత వస్తువులు కొనుక్కొనే ప్రజలుఎంతోమంది గుమిగూడివుంటారు. నేను ఒకగ్రామఫోను స్టోరువద్దకు వెళ్ళిచూచాను; అక్కడ జనసమర్దమేమీ ఉండదనుకుంటూ వెళ్లి చూచినా, స్టోర్సు జనంతో కిటకిటలాడుతున్నది. ఏ సోవియటుపట్టణానికి పోయి మీరొకవారం అక్కడవుండి గడిపినా మీకు ఈ సంగతులు తెలుస్తాయి; ప్రజలతో షాపులు ఎప్పుడూ కిటకిటలాడుతుంటాయి. మంచి మంచి వస్తువులను, మేలురకపు వస్తువులను ప్రజలు కొనుక్కొని తమఇళ్ళకు వెళ్ళుతుంటారు. ఇందులో ఏమాత్రం అతిశయోక్తిలేదు.

అదేవిధంగా [illegible] సమిష్టి వ్యవసాయ క్షేత్ర[illegible] ప్రతి [illegible] సోవియట్ యూనియన్‌లో [illegible] ప్రజా జీవితం సుఖప్రదంగా గడుస్తున్నదని తేటతెల్లమవుతుంది. ఆహారపదార్థాల ధరలు తగ్గింపబడినప్పటికీ సమిష్టిక్షేత్రాలలో ఆహార పంటల ఉత్పత్తి ఎంతో పెరుగుతూ ఆహారపదార్థాల విక్రయం అభివృద్ధి అయిందని తెలియగలదు. 1949 లో రైతులు స్వీకరించిన ధనం కంటె 50 లో 200 మిలియన్ల రూబుల్సు అధికంగా రైతులకు ముట్టినవని తెలుస్తుంది. దీని ఫలితంగా నూతన వ్యవసాయ క్షేత్ర గృహనిర్మాణం, యంత్ర సామగ్రి, విద్యుచ్ఛక్తి, బహుమతులు మొదలైనవి అధికమైనవని మనం గ్రహించగలం. ఇవి సోవియట్ రష్యాలోని వాస్తవిక పరిస్థితులు. ఈ వాస్తవిక సత్యాలను ఏ వార్తాపత్రిక విలేఖరి కాదని చెరపలేడు. భారతదేశ శాంతి సంఘ ప్రతినిధివర్గం ఇటీవలనే సోవియట్ రష్యాను సందర్శించింది. అక్కడి యథార్థ పరిస్థితులను స్వయముగా తన కళ్ళారా చూచి వచ్చిన శాంతి ప్రతినిధివర్గ సభ్యులలో ఒక సభ్యుడు యిలా అన్నాడు:

"ఈ ప్రజలు ఒక స్వర్గాన్ని, ఒక సుందరతర ఆనందమయ వైకుంఠాన్ని నిర్మించుకున్నారు."

★ పశ్చిమ బెంగాల్ లేఖ

పశ్చిమ బెంగాల్‌లో ఆహార సంక్షోభం

■

ఆకలికి ఆహుతి అవుతున్న ప్రజల సంఖ్య 15 లక్షలు

బర్ద్వాన్‌కు చెందిన పుర్బస్థాలీ, కాత్వాప్రాంతాలలో వందలాది మైళ్ళ పొడుగునా, పంట భూములన్నీ ఈ సంవత్సరం మాడిమసిబారి పోయాయి. గత రెండు సంవత్సరాలు ఇదే విధంగా పంటలు సర్వనాశన మయ్యాయి. ఈ ఏడు ప్రజలు వట్టి పచ్చిమంచి నీళ్లుత్రాగి బ్రతుకుతున్నారు. కాలువలు, ఏరులు, ఆఖరికి నూతులు ఎండి పోయినాయి. ట్యూబ్‌వెల్సువున్నవి బహు తక్కువ. వీటిలో హెచ్చు నూతులు మరమత్తులు లేనందున నిరుపయోగమైనాయి. మంచి నీటి కోసం నాలుగు చెంబుల నీళ్ళు తెచ్చుకునేందుకు, స్త్రీలు రెండుమూడు మైళ్ళు మండుటెండలో నడవవలసి వస్తోంది.

15 లక్షల ప్రజలకు ఆకలి

రేషనింగ్ ఎత్తివేసిన తర్వాత, గత డిసెంబరు నెలనుండి ప్రజలు పస్తులుండ వలసివస్తోంది. స్వల్పంగా పండిన ప్రాంతాలలోని పంటలను, వడ్డీవ్యాపారస్థులు తమ బాకీల క్రింద జమ కట్టుకుని ఆ పంటలను తీసుకుపోతున్నారు. ఆకలి ప్రారంభమయింది. లక్షమంది రైతులు కరువు కాటకాలకు లోనయి, అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు.

ఇరవైనాలుగు పరగణాల జిల్లాలో సుందరబాన్స్ ప్రాంతంలోని 3060 చ॥ మైళ్ళ విస్తీర్ణంలో నివసిస్తున్న జనాభా మొత్తం 7 లక్షలు. వీరు దుంపలు, ఆకూ, అలమూ తిని బ్రతుకుతున్నారని చెప్పవచ్చును. బియ్యానికి బదులు, చింతపిక్కలతో గంజి, అంబలి కాచుకుంటున్నారు. గత సంవత్సరం అధిక వడ్డీలపై అప్పులు తెచ్చుకున్న రైతులు ఈ సంవత్సరం కొంపాగోడీ కోల్పోతున్నారు హేమచంద్ అనే ఒక రైతు 7 బస్తాల ధాన్యం అప్పు తెచ్చుకుని వడ్డీ ఫాయిదాలతో 28½ బస్తాలను చెల్లించాడు.

1½ లక్షలమంది రైతులు మిద్నపూర్‌లో ధాన్యం లెవీపద్ధతివలన తిండి గింజలను కోల్పోయారు. పంటలులేవు. బియ్యంధర అమితం. సాధారణ కుటుంబీకునకు బియ్యం ధరలు అందుబాటులో లేవు. వ్యవసాయ కూలీలకు పనుల్లేవు. ఎచ్చు ధరలకు భూముల విక్రయం సాగి పోతోంది. బిచ్చగాళ్ళ సంఖ్య పెరిగి పోతోంది. ఆఖరికి 2 అణాలకు ఒక సేరు చొప్పున [illegible]గింజలు కూడా మార్కెట్లలో అమ్ముడుపోతున్నాయి

మాల్డా, నాడియాలు [illegible] అంతే [illegible] ఆలస్యమైంది. ఎండల తీవ్రతవల్ల నారు పోయలవలేదు. పంటలుపోవడంవల్ల చేసేదిలేక ప్రతీ గుమ్మంవద్ద, పనులకోసం విశేష సంఖ్యలో రైతులు కాచుక్కూచున్నారు. మునేచల్ వద్ద ప్రజలు ఆకలిబాధ భరించలేక ఆకూ అలమూ తింటున్నారు.

ఒక మణుగు బియ్యంధర 27½రూ॥ 40% ప్రజలకు మణుగు 10 రూ॥ల ధర అందుబాటులో వుండదు. అలాంటప్పుడు 27½ పెట్టి బియ్యం కొనుక్కోవడమంటే ఎంతమందికా కొనుగోలు శక్తి వుండగలదోఊహించుకోవచ్చును. చల్‌పాళ గ్రామంమొత్తంమీద ఒక కుటుంబానికిమాత్రమే ఇంట్లో బియ్యం వున్నాయి. పాలికా అనే గ్రామంలో గణపతివర్మఅనేఒకకుటుంబీకుడుమణుగు బియ్యానికి తన కొడుకును విక్రయించాడు. చట్‌గురైహాట్టీ అనేగ్రామంలో మన్సాల్ మియా అనే అతను 7 రోజులు పస్తుపడుకుని, యిక భరించలేక రైలుక్రిందబడి ఆత్మహత్య చేసుకున్నాడు. సితాయ్ అనే గ్రామంలో రైతులందరూ చౌకధరలకు తమ భూములను అమ్మివేశారు.

సునీల్ మున్షీ

ఆహారమంత్రి ఈ ప్రాంతాలలో అధిక పంటలు పండగలవని జోస్యం చెప్పిన కొలది మాసాలలో ఇవీ నిజపరిస్థితులు. ఇప్పుడతను "24 పరగణాలలోను నాడియా, బంగూరా, మిద్నపూర్, హుగ్లీ బర్ద్వాన్‌లలోను మొత్తం 1½ మిలియన్ల ప్రజలు క్షామ పరిస్థితులకు లోనుకావలసివచ్చిందని" ప్రకటించవలసివచ్చింది. అయితే ఈఆహార సంక్షోభం పంటలు లేక పోవడం వలన, ఆహారకొరత వలన ఏర్పడింది కాదని, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడం వలన యిది సంభవించిందని ఆహార మంత్రి బుకాయిస్తున్నాడు. ప్రజలకు కొనుగోలుశక్తి లేకపోవడానికి కారణం, ఆహార మంత్రి లెక్కల ప్రకారం, "ప్రజలు నిరుద్యోగులు కావడం, లేదా కొంతకాలమే పనిచేయడం, వారు పనిచేయడానికి విముఖులు కావడం"

నామమాత్ర రిలీఫ్

కాని నిజపరిస్థితులు ఆహార మంత్రి చెప్పినట్లులేవు. సుందరబన్స్‌లో క్షామ తీవ్రత అధికం. నాద్యా, పర్ [illegible] స్థితి బర్ద్వాన్ జిల్లాలలో క్షామపరిస్థితులు [illegible] బియ్యం ధర అధికమయింది. 2 నెలలో 10 రూ॥లు హెచ్చింది. వ్యాపారసాయిక సంక్షోభం వలన, అధిక ధరలవలన, [illegible] వస్తువుల ధరలు [illegible] వ్యాపారసాయిక ఉత్పత్తి [illegible] పడిపోవడంవలన ప్రజల కొనుగోలు శక్తి దెబ్బతిన్నది. కంట్రోలు ధరలకు సహితం ప్రజలు కొనుక్కోలేని దారిద్ర్యం తాండవిస్తోంది.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం తలపెట్టిన నామమాత్రపు రిలీఫ్ పనులు ఏ విధంగాను పనికిరావు. 17 లక్షల రూపాయలు మంజూరు చేసామని ప్రభుత్వం అంటున్నా ఒక్కొక్క రైతుకు ఒక రూపాయి అందుతుంది. 9 గంటల కాలం పనిచేసిన తర్వాత రోజుకు 11 అ॥లు కూలిని యిస్తున్నారు. ఇదయినా, రిలీఫ్ పనులలో అందరికీ దొరకదు. కుటుంబానికి ఒకరికైనా పని కల్పించడంలేదు.

అడిగినవాడినల్లా చావబాదడమే

పెద్దపెద్ద జోతేదార్లు, జమీందార్లు హెచ్చుధాన్యాన్ని నిలువచేసుకునేందుకు అనుమతి యిస్తున్నారు. మధ్యతరగతి బీదరైతుల ధాన్యాన్ని తీసుకుపోతున్నారు. మిల్లుయజమానులు విపరీతంగా ధాన్యాన్ని కొని నిల్వచేసుకొంటున్నారు.

ఆహార ధాన్యాలమీద కంట్రోలు తొలగించడంవల్ల, వీరందరికీ స్వేచ్ఛ లభించింది. రైతులను పీడించడానికి అవకాశం కలిగింది.

కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రజల ఆందోళనావ్యవహారాలను ప్రభుత్వం వినకపోవడమేకాదు. వారిని అణచేందుకు యత్నిస్తున్నారు. జిల్లాలలో కలెక్టర్లు, మంత్రులు సంచారం చేస్తుండగా, ప్రజలు వారిని కలుసుకొని క్షామ పరిస్థితులను చెప్పినట్లయితే వారిని లాఠీలతో పోలీసులు బాదుతున్నారు.

నాడియాలోని పెహోట్టా అనే చోట ఒక స్కూలు వార్షికోత్సవంలో బహుమతులను పంచడానికి ఆహార మంత్రి ప్రఫుల్లసేన్ వచ్చేశాడు. అపుడతనిని 300 మంది రైతులు కలుసుకుని ఆహార సమస్య గురించి చెప్పబోసాగారు. పోలీసులు వారిని అటకాయించి హింసించారు. రైతు ప్రదర్శకులను కుల్‌గచియా అనే గ్రామంలో పోలీసులు తీవ్రంగా గాయపరచారు. కాంగ్రెస్ అధ్యక్షుడు అతుల్ ఘోష్ ఒక గ్రామం రాగా, అక్కడి రైతులు [illegible] ఆహార సంక్షోభం గురించి మొరపెట్టుకోగా పోలీసులు రైతులను లాఠీలతో చావమోదారు.

బిర్లాజూట్ మిల్లుకు చెందిన రౌడీలు నల్‌హాటీ అనేచోట, రైతులు ఆహార మంత్రిని కల్సుకోబోగా, వారిని చితుకకొట్టసాగేరు. రైతులు రాయబారాలు వెడుతుండగా కాంగ్రెసు వాలంటీర్లు వారిని చెదరగొట్టడానికై [illegible] ఇచ్చేరు.

రైతుల ఐక్య ఆందోళన

అయితే ప్రజలు ఈ పద్ధతులవలన శాంతించరు. ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకంగా ప్రజలు సమీకరింపబడాలని కిసాన్ సభ పిలుపు [illegible] ప్రజలు ఐక్యతతో రేషన్ షాపులు, చౌకడిపోలను ప్రభుత్వం తెరిపించేటట్టు [illegible] చేయవలసిందిగా పిలుపు నిచ్చింది. రాష్ట్రమంతటా యిప్పుడు రైతుప్రదర్శనాలు ప్రారంభమయ్యాయి. 9 నుండి 15 వ తేదీవరకు రైతుమహాసభ నాయకత్వాన క్షామ వారం జరిగింది. బర్ద్వాన్‌లో ప్రజల సత్యాగ్రహం ప్రారంభమయింది కూచ్ బీహార్‌లో [illegible] ఆకలియాత్రలు [illegible] జరుగుతున్నాయి.

★ బీహార్ లేఖ

మూలబడుతూన్న బీహార్ పరిశ్రమలు

విదేశ కంపెనీలకు ప్రాపకం: మన కార్మికుల పని తొలగింపు

బీహార్‌లోని పారిశ్రామిక కార్మికుల సంఖ్య మొత్తం 7 లక్షలు. ఫ్యాక్టరీ చట్టంప్రకారం 2,605 ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులు 19,2000: గనుల చట్టం ప్రకారం 2,9000 గనులలో పని చేస్తున్న కార్మికుల సంఖ్య 2,32,000.

వీరుకాక రైల్వేలలో ఒక లక్ష, మున్సిపాలిటీలలో మున్ను ట్రాన్స్‌పోర్టు రిక్షా ట్రాన్సుపోర్టు, బీడీ మొదలైన చిన్న చిన్న పరిశ్రమలలోను మొత్తం 1½ లక్షమంది, మొత్తం వీరి సంఖ్య 2½ లక్షలమంది కార్మికులు పనిచేస్తున్నారు.

జగన్నాధ సర్కార్

చియావో నాగపూర్ ప్రాంతాలలో హెచ్చుభాగం పరిశ్రమలు ఉన్నాయి. గత ఏడాదిన్నరనుండీ, పరిశ్రమలలో వచ్చిన ఒడిదుడుకుల ఫలితంగా, మాంద్యంవలన అనేక పరిశ్రమలలో పరిస్థితులు తారుమారయ్యాయి. తత్ఫలితంగా నిరుద్యోగసమస్య తీవ్రమయింది

బీహార్ లేబర్ మంత్రి 53 లో బీహార్ సెంట్రల్ లేబర్ అడ్వైజరీ బోర్డులో ప్రసంగిస్తూ మైకా లక్క పరిశ్రమలలో 31,000 మంది కార్మికులు నిరుద్యోగులయినారని ప్రకటించాడు.

సెంట్రల్‌బోర్డుకు ప్రభుత్వం సమర్పించిన నివేదిక ఇలా పేర్కొనబడింది:

1. లక్క మైకా. వీరి పరిశ్రమలలో గత కొన్ని నెలల కాలంలో మొత్తం 20 వేల మందిని ఉద్యోగాల నుండి తొలగించడం సంభవించింది. కాలరీలలో నిరుద్యోగం విస్తృతంగానే వుంది. జంషెడ్‌పూర్‌లో చాలా మందికి ఉద్యోగాలు పోయాయి. కారణం తయారైన సరుకుల నిల్వ, వాటిని కొనే వారు లేకపోవడం."

మూలబడుతున్న పరిశ్రమలు

"పాట్నాలో హిందూస్థాన్ సైకిల్ ఫ్యాక్టరీలో 300 మంది కార్మికులకు ఉద్యోగాలు తీసివేయబడ్డాయి. మొత్తం ఫ్యాక్టరీ మూతబడింది. కారణం ఆర్థిక పరిస్థితులే. దాల్మియా కెమికల్ ఫ్యాక్టరీ మూయబడింది. ఇందులో 100 కార్మికులు నిరుద్యోగులైనారు. పంచదార ఫ్యాక్టరీలలోని కార్మికుల స్థితి కూడా యింతే. ప్రభుత్వ డిపార్టుమెంటులలో ఉద్యోగుల సంఖ్య తగ్గించబడుతోంది. ఉద్యోగులను తొలగించడం జరిగింది. విద్యార్థులలో నిరుద్యోగుల సంఖ్య అధికంగాపొచ్చింది. ఈ పరిస్థితులు ఇటు ప్రభుత్వానికీ, లేదా అటు దీనికి సంబంధించిన వారికీ, దేశానికీ ఉపయోగకరమైనవి కావు."

ఈ పై వాక్యాలన్నీ ప్రభుత్వ నివేదికలోనివే. బీహార్‌లోని లెక్కలన్నిటినీ సేకరించి చూచినట్లయితే మొత్తం 90 వేల మంది ఉద్యోగంనుండి తొలగించబడినట్లు తెలియవస్తోంది. వివిధ పరిశ్రమలలో యింతటి సంక్షోభం రావడానికిగల కారణమేమిటి?

విదేశ పెట్టుబడులకు ప్రోత్సాహం

ప్రజల దారిద్ర్యం ఒకప్రక్క నానాటికీ హెచ్చుతూ వుండడం అలా వుండగా, బ్రిటిష్ అమెరికా పారిశ్రామిక సంస్థలకు భారత ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తోంది. వాటిధాటికి, మనపరిశ్రమలు స్తంభించాయి.

ఉదాహరణకు, లక్క పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలను మనదేశం

(మిగతా 7 వ పేజీలో)

మూలవ్యాధి, ఏనుగగజ్జి పూర్తిగ కుదుర్చును

హదెన్సా

రక్త స్రావమును తక్షణమే అరికట్టి, ఏ స్థితిలోనున్న మూల వ్యాధినైనను కుదుర్చును. ఆపరేషన్ అవసరములేదు. మలద్వారమువద్ద కలుగు దురదను నశింప జేయుచు, అచటిపుళ్ళను, వ్రణములను మాన్పును.


LICHENSA
against cutaneous eruption, eczema, herpes (itching and weeping, acute and chronic), burns, ulcers of the lower legs.
Hadensa
against piles, all sorts of hemorrhoidal complaints, itching, seat worms.
Stops bleeding immediately.

లిచెన్సా

తడి, పొడి, మరి అన్నిరకముల ఏనుగు గజ్జి, మొండి వ్రణములను, చర్మపు పగుళ్ళను, బొబ్బలను, గుగ్గడలను యింకను యితర చర్మవ్యాధు లన్నిటిని కుదుర్చును.

మూలవ్యాధికి: హదెన్సా : : ఏనుగగజ్జికి: లిచెన్సా

ఇప్పుడే జర్మనీనుండి దిగుమతి అయిన తాజా స్టాకునే కొనండి. ఏ మందుల షాపునుండిగాని తాజా స్టాకు కొనండి.

పెద్దసైజు లాభసాటి సైజు.

Distributors: P. M; ZAVERI & Co., Princess St. BOMBAY 2
Stockists: PHARMALLIED Distributors, 994 B2 AbidRoad, HYDRABAD (Dn.)

డాక్టర్. లుఖ్మాన్.గారు.కంటిటానిక్
కంటిమంట-కంటి.నుండి.నీరు కారుట. కంటిలోపుసికట్టుట-కంటిలోపువ్వు మసక.క్రమ్ముట కంటిగరగర-కండ్లదృష్టి.లోపము ఈఅన్ని.రోగములకొరకు అమోఘమైనది.పిల్లలు.యువకులు వృద్ధులు అందరికొరకు. లాభకారి-ఆరోగ్యమగుకన్ను.లుగలవారు నంవత్సర.రమునకు.ఒక.సీసా వాడిన.యెడల.ఏవిధమైన.కంటి జబ్బు.దగ్గరకు.రాజాలదు ఇది కంటికొరకు.బలవత్తరమైనదుల్లని ఔషధము.చిన్న.సీసావెలరు 3/-

PRESERVE YOUR EYE SIGHT



మధ్య తరగతి సీసా వెల రు 5/-
పెద్దసీసావెలరు 8/-
(డబ్బాపిచికారియుక్తము)

(దొరకు స్థలము)
మేనేజరు డా॥. యన్.ఎం. లుఖ్మాన్ గారు.కంటివైద్యులు-మట్రాక్ ఓజార్-హైద్రాబాద్-ద. పోష్టునెం.5277

ప్రభుత్వ పంచవర్షప్రణాళిక బండారం

ప్రజలను కలవరపెడుతున్న నిరుద్యోగసమస్య

భారత దేశంలో ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక తలపెట్టి అప్పుడే ఈ సరికి రెండేళ్లకు పైబడింది. నిరుద్యోగం నిర్మూలించి, పరిశ్రమల నభివృద్ధి చేస్తామని ప్రభుత్వం పలికిన ప్రగల్భాల నిజరూపం, బయటపడింది. దేశంలోవున్న నిరుద్యోగం నిర్మూలింపబడలేదు సరికదా, వున్న ఉద్యోగులను పనులనుండి తొలగిస్తున్నారు; పరిశ్రమలు మూయబడ్డాయి. ప్రభుత్వమే తన డిపార్టుమెంటులలో పనిచేస్తున్న ఉద్యోగులను తగ్గించి వేస్తున్నది.

కాంగ్రెసు నాయకులు పంచవర్ష ప్రణాళిక ద్వారా భారత ప్రజానీకానికి తిని విని ఎరుగని ఎన్నో మేళ్ళు చేకూరుస్తామని చెప్పారు. ప్రజానీకములో ఎన్నో భ్రమలు కల్పించారు. కాని ప్రజాబాహుళ్యంలో కల్పించిన భ్రమలు, చేసిన వాగ్దానాలు నానాటికి తీవ్రతరమౌతున్న నిరుద్యోగ సమస్య ద్వారా పటాపంచలౌతున్నాయి. పై ప్రణాళికాసిద్ధాంతాలే నాలుగోప్రకరణం, 37 పేరాలో "భారతదేశ అభ్యుదయానికి అభివృద్ధికి ప్రణాళిక ఎంతవరకు తోడ్పడగలదో, దానిపైనే ఆప్రణాళిక మంచి చెడ్డలను నిర్ణయించవచ్చు. అట్టి అభివృద్ధికి గీటు రాయి సర్వసామాన్యమైన మన రాబడి. కొనుగోలుశక్తి, ఉద్యోగం, అని వ్రాశారు. పై విధంగా ప్రణాళికా నిర్మాతలు ప్రజలకు ఎంతగానూ తన్వి తీర్చగలమని ఆశించారు.

భయంకర సంక్షోభం

1951 ఏప్రిల్‌లో పంచవర్ష ప్రణాళిక ప్రారంభోత్సవం జరిపారు. నేటికి రెండుసంవత్సరాల మూడు మాసాలు అయింది. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే కార్మికుల ఆదాయం ఎంతో అభివృద్ధి చెందుటకు బదులు, అనుకోనంతగా తగ్గిపోయింది.

1952 లో కొద్ది మాసాలు మినహాయించి, ఆ నెలకానెల జీవన వ్యయ ప్రమాణం ఎలా పెరిగిపోతూందో ప్రభుత్వ పట్టికలే తెలియచేస్తున్నాయి. కాని నెల నెలా పెరిగిపోయే జీవన వ్యయప్రమాణానికి అనుగుణంగా, ఇటు పరిశ్రమల్లోని కార్మికులకుగాని, అటు ప్రభుత్వ సర్వీసుల్లోని వారికిగాని ప్రైవేట్ సర్వీసుల్లో వారికిగాని జీతాలు పెంచడంలేదనేది జగద్విదితమే.

1952 ఫిబ్రవరి - మార్చి మాసాల్లో ప్రారంభమైన సంక్షోభంతో భారత దేశంలో శీఘ్రగతిని వ్యాపిస్తూన్న భయంకరమైన దారిద్ర్యం, ఆకలి బాధలు కూడ ప్రజానీకా తెలియనివి కావు.

ప్రణాళిక ముఖ్యోద్దేశం

ఉద్యోగ సమస్య ఎంతో ప్రముఖమైనది. ప్రణాళికలోని 34 వ ప్రకరణం ఉద్యోగ సమస్యపైనే పూర్తిగా కేంద్రీకరింపబడివుంది. పై ప్రకరణంలోని 5 వ పేరాలో "ఉద్యోగ అవకాశాలను ఎక్కువ చేయడం. ప్రజల జీవన ప్రమాణం అభివృద్ధిపరచడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్యోద్దేశాలలో ఒకటి" అని వుంది.

ఎనిమిదవ పేరాలో "ప్రణాళిక పర్యవసానంగా ఉద్యోగాల సంఖ్యా ప్రమాణం ఎలా వుంటుంది?" అనివుంది. అదేపేరాలో సమాధానం ఇవ్వబడింది. వివిధ విభాగాలలో ప్రణాళిక అమలుపరచడంద్వారా అదనంగా యివ్వబడే ఉద్యోగాలసంఖ్య యీ క్రింది విధంగా పేర్కొనబడింది :

(అ) పరిశ్రమలు : "ఈ విభాగంలో చిన్న పరిశ్రమలతో కూడా కల్పుకుని 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించబడతాయని అంచనా వేయబడింది.

(ఇ) వ్యవసాయం : ఈ విభాగంలో చెరువులు మొదలైన వాటి మరమ్మతుల నిమిత్తం, మైనరు యిరిగేషను స్కీముల కొరకు 1½ లక్షలమందికి అదనంగా ఉద్యోగాలు కల్పించబడతాయి.

పై ఉద్యోగాలేగాక, భూములను స్వాధీనపరచుకోవడంద్వారా వ్యవసాయంలో అనేకమందికి అదనంగా పనులు కల్పించవచ్చు...పర్యవసానంగా 7½ లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

(ఈ) ఖనిజాలు : "ఈవిభాగంలో 4000 మందికి ఉద్యోగాలు దొరుకుతాయి."

(ఉ) గృహ నిర్మాణం : "కార్మికులకు కావలసిన గృహనిర్మాణ కార్యక్రమంలో ఏటా వివిధతరగతులకు చెందిన ఏభైవేలమంది కార్మికులకు పని దొరుకుతుంది. ఇంతేగాకుండా ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన గృహ నిర్మాణంలో మరో ఏభైవేల మందికి పనులు కల్పించవచ్చు."

ఉష్కు వాగ్దానాలు

(ఉ) రోడ్లు :- "రోడ్ల నిర్మాణంలో అదనంగా 2 లక్షలమందికి ఉద్యోగాలు సమకూర్చవచ్చు.

(ఊ) గృహ పరిశ్రమలు :- ఈ పారిశ్రామిక విభాగంలో అదనంగా 20 లక్షల మందికి, 86 లక్షల మంది తక్కువ జీతాలు తెచ్చుకునే వారికి పని కల్పించబడుతుంది. చేనేత పరిశ్రమలో కూడ 18 లక్షల మందికి అదనంగా ఉద్యోగాలు దొరుకుతాయి."

(ఎ) పెట్టియర్, లోకల్ వర్క్స్: "వ్యవసాయం, పరిశ్రమలు, రోడ్లు, మేజరు, మైనరు యిరిగేషన్ ప్రాజెక్టులు, గృహనిర్మాణము, మొదలగు వివిధ తరగతుల అభివృద్ధి పర్యవసానంగా, ట్రాన్స్‌పోర్టు, స్టోరేజి, బ్యాంకింగు, మొదలగు వివిధ తరగతులకు చెందిన సర్వీసులు అభివృద్ధి చెందుతాయి.

"ఈ విభాగంలోకూడ అనేక మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఐతే యీవిభాగంలో ఎంతమందికి ఉద్యోగాలు లభిస్తాయనేదిమాత్రం అప్పుడే అంచనా వేయడం సాధ్యంకాని పని.

"అదేవిధంగా, వివిధ కార్యక్రమములను చేపట్టడంద్వారా స్థానిక సంస్థల ఉత్సాహం, సృజనాత్మకశక్తి వృద్ధి పొందుతూంది. ఎంతోమందికిఉద్యోగం దొరుకుతూంది. అయితే ఇందులోకూడ ఎంతమందికి ఉద్యోగం యివ్వడానికీలవుతుందో మాత్రం అంచనాలేరు."

నిరుద్యోగ రాక్షసి

పైవిధంగా ప్రణాళికా నిర్మాతలు తాము ప్రణాళిక తయారు చేస్తున్నంతకాలం ఎన్నో వాగ్దానాలు చేశారు. నేడు వారు చేస్తూవచ్చిన వాగ్దానాలు కల్పించిన భ్రమల బండారం బట్టబయలయింది. ఆచరణలో పంచవర్ష ప్రణాళికలో ఏమాత్రం పసలేదనేది తేలిపోయింది. ఓమూల చేనేత పరిశ్రమ సంపూర్ణంగా నాశనమైపోతే, అదే పరిశ్రమలో అదనంగా 18 లక్షల మందికి పని కల్పిస్తామంటున్నారు. మన పంచవర్ష ప్రణాళికా నిర్మాతలు.

ఓమూల చిన్న పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. వీవిధంగానూ కోలుకోలేక పోతున్నాయి. కాని మన ప్రణాళికా నిర్మాతలుఅనేకమందికి అదనంగా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

అప్పుడే పెద్ద పరిశ్రమల్లో టెక్స్‌టైయిల్స్, పంచదార, జూటు, ఇంజినీరింగు, సిమెంటు మొదలైన వాటిలో రేషనలైజేషను పద్ధతులు ప్రవేశపెట్టి లక్షల కొలది కార్మికులను నిరుద్యోగ రాక్షసికి గురిచేయడం జరిగింది.

వలస దేశాలలోకూడా

ఈ విషయంలో ప్రభుత్వమే మొనగాడుగా నిలబడింది. ప్రభుత్వ పరిశ్రమలోంచే, అనేకమంది కార్మికులను తొలగించి నిరుద్యోగానికి ఎరచేసింది ప్రభుత్వం రక్షణ పరిశ్రమల్లో నుండి కార్మికులను తొలగించడం ప్రారంభించింది. ప్రభుత్వ కాలరీలను మూసివేసింది. యీ విషయాలన్ని ప్రజలకు తెలియనే తెలుసు. ప్రజలలో దినదినం పెరిగే నిరుద్యోగానికి, ప్రభుత్వ పాలసీకి విడదీయరాని సంబంధం వుంది

పి. రామమూర్తి

అట్టి ప్రభుత్వ దివాలాకోరు పాలసీ ఫలితమే రోజు రోజుకు పెరుగుతూన్న ఈ భయానక నిరుద్యోగం కూడాను.

ప్రణాళికా నిర్మాతలు "కార్మికులతో వ్యవహరించేటపుడు, వారి యొక్క నేర్పరితనం, శక్తి జాతికి ఉపయోగకరమైనవని మాత్రమేకాక, వారి పట్ల తగు జాగ్రత, గౌరవము చూపాలని కూడా "అన్నారు, కాని, జాతికి అంతకూ ఉపయోగకరమైనట్టి, ఎంతో విలువకలిగినట్టి కార్మికశక్తిని" ప్రభుత్వం ఉపయోగించుకోలేక పోతోంది.

నానాటికీ వృద్ధిపొందుతూన్న యీ నిరుద్యోగం చెదురుగా మన ఒక్క భారతదేశంలో మాత్రమే కాదు. ఈ విధంగా వివిధపెట్టుబడిదారీ, వలస దేశాలలో నిరుద్యోగం దిన దిన ప్రవర్ధమానమౌతోంది.

ఈ పరిస్థితుల్లో మన కార్మికవర్గం, ప్రజలూ, సోవియట్ రష్యా, తదితర నూతన ప్రజాస్వామిక దేశాలలో తమకు భిన్నమైన సాంఘిక వ్యవస్థను, శాశ్వతంగా తుడిచి పెట్టబడిన నిరుద్యోగ విధానమును చూసి, ఆశ్చర్యపోతున్నారు.

ఇండియా ప్రభుత్వం అధికారం హస్తగతం చేసుకున్న 2 సం॥ రాలు మూడు మాసములకే చైనా స్వతంత్రం సంపాదించుకున్నా చైనా ప్రజలు తమ సమస్యలను అతి త్వరితగతిని పరిష్కరించుకుంటున్నారు.

నిరుద్యోగ వ్యతిరేక పోరాటం

నేడు నిరుద్యోగ వ్యతిరేక పోరాటము ఉద్యోగాలు పోగొట్టుకున్న వారి సహాయార్థమే కాదు. ఈ నిరుద్యోగ వ్యతిరేక పోరాటం భారత ప్రజల పోరాటం. అభివృద్ధికరమైన, అభ్యుదయకరమైన ఆర్థిక వ్యవస్థాపనకు జరిపే పోరాటం.

సహజంగా ఈ పోరాటంలో నిర్మాణయుతమైన కార్మికోద్యమం అగ్రగామిగా వుండాలి. నిరుద్యోగ వ్యతిరేక పోరాటం, ఉద్యోగాలలో వున్నవారు అధిక జీతాలకోసరం జరిపే పోరాటాలు పరస్పరం విడదీయరానివి. నిరుద్యోగులుగా వున్నవారి దైన్యస్థితిని అవకాశంగా తీసుకుని, వీరిని పోటీపెట్టి పనిచేస్తున్న కార్మికుల జీతాలు దిగగ్గోసి, వారి జీవనప్రమాణమును తుంచింప ప్రయత్నిస్తారు పెట్టుబడిదారులూ, ప్రభుత్వమూను. అందుచేత ఎట్టి పరిస్థితుల్లోను రెండు పోరాటాలను విడదీయరాదు.

ప్రపంచ కార్మిక సమాఖ్య కార్యక్రమం

ఈ పరిస్థితుల్లో నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రపంచ కార్మిక సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ తయారుచేసిన కార్యక్రమం ఎంతో ప్రముఖమైనది. ఆ కార్యక్రమమిది:

1. శాంతియుతమైన, సాధారణావసరాల కొరకు ఉత్పత్తి పెరిగి, పరిశ్రమలలో ఉత్పత్తి తగ్గింపు, మూసివేయుట, రిట్రెంచిమెంటులను సంఘటిత బలంతో ఎదిరించి పోరాడాలి. అదనపు పనికి వ్యతిరేకంగాను పూర్తి పని కల్పించాల్సిందిగాను కోరుతూ పోరాడాలి.

2. తూర్పు, పశ్చిమదేశాల మధ్య స్వేచ్ఛా వ్యాపారం కొనసాగుటకు, అమెరికన్ నిషేధాలకు లోనుగావించబడిన వివిధవర్గాల ప్రజలను పోరాటానికి సమాయత్తపరచాలి.

3. జాతీయ పరిశ్రమలకు రక్షణ కల్పించవలసిందిగాను, అభివృద్ధిపరచవలసిందిగాను కోరుతూ ఉద్యమసమీకరణ చేయాలి.

4. ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో సంబంధం గలిగి ఉద్యోగాలు నిర్వహిస్తూన్న కార్మికుల పోరాటాలతో నిరుద్యోగరాక్షసికి గురైన కార్మికుల పోరాటాలనుకూడ జతపర్చి నడుపుట ద్వారానే నిరుద్యోగులైన కార్మికులందరినీ పోరాటంలో సంఘటితపరచగలం.

(5) నిరుద్యోగం సాకుతో కార్మికుల హక్కులను, పెట్టుబడి దారులు అమలుజరుపకుండా వుండటానికి ఎలా ప్రయత్నిస్తారో కూడా నిరుద్యోగులైన కార్మికుల్లో ప్రచారంచేయాలి.

6. జీతంమీద పనిగంటల తగ్గింపుకు ఎప్పుడైనా పనిలోంచి తీసివేస్తే రక్షణకోసం ప్రత్యేకబోనసుకుపనినుంచి తీసేసినా తిరిగి అవసరమైతే తననే పనిలో పెట్టుకోవాలనే గ్యారంటీ మొదలయిన కోర్కెలపై కార్మికుల్ని సంఘటితపర్చాలి.

7. స్థానికంగాను, జాతీయంగాను నిరుద్యోగులను సంఘటితపర్చి సక్రమ జీవితపరిస్థితులు ఏర్పరచుటకు వీలుగా సంఘాలు ఏర్పాటుచేయాలి.

8 నిరుద్యోగభృతి యివ్వకుండా అడ్డంవచ్చే ప్రతినిర్బంధాన్ని తొలగించి నిరుద్యోగుల కుటుంబాలను తగినంత భృతి యిప్పించేందుకుగాను పోరాడుటకు తయారుగావాలి.

పై కర్తవ్యాలను భారత కార్మిక వర్గం సాధించగలదు. అయితే వాటి సాధనకు కార్మికవర్గ ఐక్యత, ప్రజాసామాన్యంలో ఐక్యత ముఖ్యమైనది. పెట్టుబడిదార్లు కొనసాగించే జీతాలలోతరిగింపు, రిట్రెంచిమెంటులకు వ్యతిరేకంగా పోరాటాలను నడపడంద్వారా పై ఐక్యత సుసాధ్యమౌతుంది.

మన కర్తవ్యం

అప్పుడే అనేకచోట్ల పోరాటాలు అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వం, పెట్టుబడిదార్లు, తాము కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొనే ప్రతీచర్యను ఎతంగానో, ఆలోచించి, ఆచితూచి అమలుజరుపుతున్నారు.

రిట్రెంచిమెంటుకు వ్యతిరేకంగా, కార్మికులు తదితర ఉద్యోగులు పోరాటాలను ప్రారంభింప కుండా కిమ్మనాస్తిగా ఊరుకునివుంటే, ప్రభుత్వం ఈ రిట్రెంచిమెంటుల నింకా అధికతరం చేసేది. విశృంఖలంగా ప్రవర్తించి వుండేది.

ఈ మధ్యనే రాజగోపాలాచారి ఒకచోట ప్రసంగిస్తూ, నిరుద్యోగులు, ఉద్యోగంనుండి తొలగింప బడినవారు ప్రదర్శనలు చేయరాదనీ, సమ్మెలను చేయగాదనీ పేర్కొన్నాడు. రాజగోపాలాచారి ఏ వర్గ ప్రతినిధో, ఏ పెట్టుబడిదారుల యజమానుల లాభాలను కాంక్షిస్తున్నాడో అందరికీ విదితమే.

భారత కార్మిక వర్గానికి, దేశమంతటా ఉద్భవించిన ఈ నిరుద్యోగ సమస్య, ఆందోళనలు అంతరార్థం ఏమిటో తెలుసును. పాలకవర్గాల బలహీనతను, విధానాల బలహీనతను, కార్మికవర్గ ఐక్యతను ప్రస్తుత పరిస్థితులు చాటగలవు.

భారత ట్రేడ్‌యూనియన్ ప్రధాన కర్తవ్యం ఒకటే; ప్రపంచ ట్రేడ్ యూనియన్ కార్యక్రమాన్ని మనదేశ కార్మికులందరికీ సంబంధించిన సామాన్య కార్యక్రమంగా అనువర్తింపచేసి, గొప్ప ఉద్యమాన్ని నిర్మించాలి. ఈ గురుతర బాధ్యతా నిర్వహణకు, కార్మికులు, ట్రేడ్‌యూనియన్లు వెనువెంటనే కదలి పనిచేయాలి.

మార్కెట్టులో కలుసుకున్న ముత్తయ్యకు అణా తిరిగి యిచ్చివేస్తున్న గౌరి ప్రకాశ్ అట్లు ప్రొడక్షన్సువారి 'పెంపుడుకొడుకు'లో సావిత్రి, శ్రీరామమూర్తి

గోర్కీ కావ్య ప్రబోధ

[3 వ పేజీ తరువాయి]

శబ్దసౌష్ఠవంలేని భాషతో రచనలు సాగించేవారంటే, గోర్కీకిఅయిష్టతగా వుండేది. నా రచనలను ఆయన చూసి, ఏమంటాడో అనే భయం నాకుండేది. నాబారికేడ్స్ నవలను ఒకసారి చూసి, సాహిత్యంతో పరిచయం చేసుకోబోతున్న ఒక యువ రచయిత సృష్టిగా దానిని పరిశీలించవలసినదనీ, ఇదియించుమించు నా ప్రథమ రచనఅనీ, కోరుతూ ఆయనకు ఒకప్రతినిపంపించాను. "నేను అయిదేళ్ళనుంచి కథానికలను రచిస్తున్నాను. కాని ఈ అయిదేళ్ళలోనూ నా అనుభవాన్ని ఈరచనా వ్యాసంగం సంపన్నవంతం చేసిందికాదు. నేను మొట్టమొదట ఒక కథానికను వ్రాయగానే నా అంతటివాడు లేడని అనుకున్నాను. రచన లోతు నీళ్లలాగ కనిపించింది. దుమికాను;ఈదులాడాను; తరవాత ఏంచేయాలో తోచలేదు. రెండవకథ పూర్తిచేశాను; మూడోకథ వ్రాసేటప్పుడు, కథానికా రచన కుపక్రమించేటపుడు ఏమిటవసరమో అవగాహన కాలేదు. ఎవరికైనా మొదటి రెండు మూడు రచనలలో అనుభవం వున్నవారు సలహాచెప్పడం సాధారణ పద్ధతి. కాని నావిషయంలో అలా కాదు; ఇప్పుడు నేను మీకు పంపిన నవల నా ప్రథమ ప్రయత్నంగా భావించి తగిన సలహాలను యిస్తారని నమ్ముతాను."

దీనికి సమాధానమిస్తూ తీవ్రమైన విపుల విమర్శతో సుదీర్ఘ లేఖను వ్రాశాడు; నేను పంపిన పుస్తకం బారికేడ్స్ అనే నవల - అది అచ్చయిపోయిందేకదా; అయినా దాన్నొక వ్రాతపతిలా భావించి, నవలా రచనలోను, కథా సంవిధానంలోను, పన్నిక కల్పనలోను, పాత్ర పోషణలోను వున్న అపహాలను దోషాలను విమర్శిస్తూ, గోర్కీ నాకు సలహాల నిచ్చాడు. ఈ లేఖ నాకెంతో విచారం కలిగించింది. నా నవల అచ్చు కాక మునుపే, వ్రాత ప్రతినే ఆయనకు పంపించివుంటే ఎంత బాగుండేది!

మరికొన్ని సంవత్సరాలు గడిచాక గోర్కీని సందర్శించ వెళ్లాను. అప్పుడు ఆయనకు రోమారోలా అతిథి. నన్ను గోర్కీ ఒక నవలా రచయితగా పేర్కొంటూ, పారిస్ కమ్యూన్ పై ఒక నవల రచించేనని, రోమారోలాకు పరిచయం చేశాడు. రోలాకు ఎంతో ఆసక్తి జనించింది. "మీరు ఎప్పుడైనా పారిస్‌లో వున్నారా? మీ నవలకు ఇతివృత్తం ఎలా సంప్రాప్తించింది." అని అడిగాడు. అప్పుడు గోర్కీ నాకేసిఒకసారి చూచాడు; గోర్కీ నాకేసి 'జాగ్రత్తసుమా' అని హెచ్చరిస్తున్నట్లు ఉత్సుకత తొణికిసలాడే చూపులతో చూశాడు. నా సమాధానాలను వింటూ, తను ముందువున్న డ్రాయరుపై వేళ్ళతో వీణపై మెరుపుతున్నట్లాడించసాగాడు. సోవియట్ ప్రభుత్వం సేకరించిన రికార్డులు, గ్రంథాలను, పరిశోధనలను చదివి తెలుసుకోవడమేకాక, విషయ పరిజ్ఞానమున్న ఫ్రెంచిస్నేహితులతో పారిస్ కమ్యూన్ పై విశేషంగా చర్చించానని నేను సమాధానం చెప్పగా, గోర్కీ మందహాసం చేశాడు. చిరునవ్వులతో ఆయనమోము వెల్లివిరిసింది.

ఆయన ఒక విద్యాపీఠం

ఆయన వుండే అదే యింటిలోనే నేనూ, మిగిలిన రచయితలం, ఎంతో ఆనందంతో స్టాలిన్ కావించిన నిర్వచనాలను విన్నాము: "రచయితలు మానవాత్మలకు యింజనీర్లు"

సాయంకాలం గోర్కీతో కాలక్షేపమంటే, అదిఒక పాఠశాల. ఏవేవో విషయాలు, మాకు తెలిసిన వాటిపై కొత్తదృక్పథం, తెలియనివి మరెన్నో ఆయన నవ్వుతూ, సరదాగా చెబుతూవుండేవాడు. భోజనం చేస్తున్నపుడు సాహిత్యం, కళలు, విజ్ఞానం ఇవీ మా సంభాషణలు. గోర్కీతో ఎప్పుడూ రచయితలు, వైజ్ఞానిక శాస్త్ర నిపుణులు, కళావేత్తలు, జీవితంలో అనేక వృత్తులను చేపట్టినవారు విమర్శకులు వుంటూవుండేవారు. ఆయన గృహమొక గురుకులం. ఒక పరిశోధనాలయం; ఒక పఠన మందిరం.

నిండుమనము నవ్యనవనీత సమానము

ఆషామాషీగా, యథాలాపంగా కేవలం శిల్పసాంకేతిక విషయాలను గురించి ప్రసంగించటమంటే ఆయనకు యిష్టం వుండేదికాదు. తమైన మానవాళికి సంబంధించేసాధారణ సమస్యలను, జీవితాన్ని గురించి ఆయన ప్రసంగిస్తూ వుండేవాడు. కావ్యంలో సందేశమంటే ఏమిటి? పాఠకులకు ఏ విషయం ఏఅనుభూతిని ఏ రసార్ద్ర భావాన్ని, ఏ చైతన్యాన్ని, రచయిత అందిస్తున్నాడు? మన కావ్యాలు పరితృప్తాదయ చైతన్యాన్ని కలిగించలేకపోతున్నావా? అయితే యిందుకు హేతువులేవేవి? ఈ ధోరణిలో మా అందరి సంభాషణ దొర్లిపోతూవుండేది

"రచయితలంటే ఉదాత్తగంభీరవస్తువులను కళాకృతులతో అందిచ్చేవారని అర్ధం. మన శిల్పంలో వైవిధ్యం బహుళత వుండాలి;" అనేవాడు.

ఆయన కథలను మాతో చెబుతుండేవాడు. ఆ కథలు అందరూ చెప్తున్నట్లు కథనాత్మకంగా వుండేవి కావు. కథలో ఒక్కొక్క సన్నివేశం అందులో ప్రత్యేకత, ఆయనధోరణిలో పొడచూపేవి. ఆయన ఒక్కొక్క సన్నివేశాన్ని చక్కగా అభివర్ణించి చెప్పేవాడు. పాత్రలు విగ్రహాల వలె మూర్తులవలె, మానవుల వలె మా ఎదుట మసలుతున్నట్లనిపించేది. ఆయన చెప్పేది జాగ్రత్తగా వినడమే, రచనా మెలకువలను గ్రహించడం. ఆయనమాతో ప్రసంగిస్తున్నపుడు, తానొక రచనను తనలో తాను రచించుకోక, బయటకు మాటలను, వాక్యాలను అంటూ, కావ్య సృష్టి కావిస్తున్నట్లుండేది: ఆగు ఎకాడమీలలో ఎదురుగా ఒకమూర్తిని, విగ్రహాన్ని పెట్టుకొన్ని దాన్ని చెరుపుతూ, లేఖినితో రచిస్తూ, అధ్యాపకులు, తమ శిష్యులకు, ఇదేపద్ధతిలో విషయబోధం కావిస్తారనుకుంటాను

"చంపిరాణి" లో భానుమతి

ఆయనొక విషయాన్ని కథనంచేస్తున్నపుడు ఒకప్రత్యేకత విశిష్టత వుండేది. ఒక్కొక్కప్పుడు, ఆయన మాటలలో కత్తివున్న పదును, మంటవున్న వేడి వుండేది. సహచరులంటే, మానవులంటే యింత ఆప్యాయత, మమకారం వుండేవాడుగి, ఆయన కొక్కొక్కసారి క్రోధం కలిగేది. విమర్శ సూటిగా కత్తి మొనలా వుండేది. నీరసంగా, పేలవంగా, అతి చప్పగా, భావ వ్యక్తీకరణ కనిపించిందా, కథలో హుందాతనం లోపించిందా, ఆయన చిర్రుబుర్రులాడేవాడు. సాహిత్యమే ఆయన సర్వస్వం.అదే ఆయనధ్యేయం. పుష్కిన్, బెల్‌నుకోన్, బెలినస్కీ, టర్జినీవ్, టాల్‌స్టాయ్, చెకోవ్‌లు ఆయన దృష్టిలో పవిత్రులు. "వీరి సాహిత్య సంపదంతా మనకుపెట్టుబడి. దీనిని హెచ్చించుకోవాలి. ద్విగుణీకృతం కావించుకోవాలి. ఈ సంపదలను దుర్వినియోగం చేయడానికెవరికీ హక్కులేదు" అనేవాడు.

అపూర్వ ప్రతిభాశాలి

గోర్కీ పరమపదించినాడు; కాని ఆయన రచనలు నిత్య నూతనాలు; ఆయన సాహిత్యం ప్రపంచ సాహిత్యానికి భూషణం; చివరి రోజులలో గోర్కీ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ పత్రికా రచన సాగించాడు.. లోకంలో సత్యమనేదానికి ఆయన ఒక దివ్య వాణి. కొన్ని మిలియన్ల ప్రజలు ఆయన సహచరులు. సోవియట్ వాఙ్మయ చరిత్రలో గోర్కీ శకం అపూర్వమైనది. గొప్ప ప్రతిభతో ఆయన రచించిన లేఖావళి వినూత్న విషయాలను ప్రసాదిస్తుంది. జీవించడమంటే అర్థం మానవాత్మల రూపుదిద్దడమన్నీ, మానవ మేధస్సులను పోతపోయడమని ఆయన భావం. ఈ భావం ఆయన ఏ లేఖ వ్రాసినా, ఏ కథానిక రచించినా, యే పాత్రను సృష్టించినాప్రస్ఫుటమౌతుంది.

గోర్కీ అంటూండేవాడు "ఏదైనా రచిద్దామని కూర్చొనే ముందు నేను యీ ప్రశ్నలను వేసుకుంటాను నేనేమిటి వ్రాద్దామనుకుంటున్నాను? ఏలాగ వ్రాయాలి? ఏ ప్రయోజనాన్నర్థించి నా సాహిత్య సృష్టి."

చాలమందికివలె లోనోపమే తాను ప్రత్యక్ష వాస్తవిక జగత్తుకు సంబంధించని కావ్యాలను సృష్టించడం ఆయన మార్గం కాదు. ఏది రచించినా చింతనాత్మకమైనది; చేతనాత్మకమైనది.

ముందుకు, మున్ముందుకు పురోగమింప చేయడం, మార్చడం, సంపన్నవంతం చేయడం, పరిపూర్ణతను సాధించడం, ఇవీ కళపట్ల గోర్కీకి గల ప్రధాన సూత్రాలు.

ఇంతటి ప్రతిభగల, భావనాబలంగల తన దేశ భవిష్యత్తును, ప్రగతిని కాంక్షించే రచయిత ఇంతవరకు చరిత్రలో మనం ఎరుగము!

కర్ణాటక లేఖ

అక్టోబరులోగా కర్ణాటకరాష్ట్ర నిర్మాణం

పూర్తి కావాలని అఖిలపక్ష సమావేశ తీర్మానం

["విశాలాంధ్ర" ప్రత్యేక విలేఖరి]

మే 28వ తేదీన మైసూర్ స్టేట్‌లోని దవన్‌గిరిలో అఖిలపక్ష మహాసభ జరిగింది. ఈ సమావేశంలో, కాంగ్రెస్‌పార్టీలోని కొందరు ప్రముఖులు, కమ్యూనిస్టుపార్టీ ఫార్వర్డుబ్లాక్ ప్రజాసోషలిస్టు పార్టీలవారు పాల్గొన్నారు; కర్ణాటక స్టేటు నిర్మాణాన్ని గురించి వెంటనే ప్రకటించాలనీ,అగస్టు 9 వ తేదీలోగా సరిహద్దు నిర్ణాయక సంఘ నియామం జరగాలనీ, కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అఖిలపక్ష సమావేశం

ఈ సమావేశం ఎంతో ప్రాధాన్యత గలది. సత్యాగ్రహం, ఆకలియాత్రలు 30000 మందితోకూడిన పెద్దప్రదర్శనం. ఇలాటివెన్నో అయినతరువాత, తత్ఫలితంగా ఏర్పడిన సమావేశమిది. కర్నాటక కాంగ్రెస్ రాష్ట్రకమిటీ సమావేశమౌతున్నపుడు, 3 వేలమంది ప్రజలు బహిరంగ ప్రదర్శనంచేస్తూ కాంగ్రెస్ సభ్యులు తమతమ పదవులకు రాజీనామాలీయాలని ఒత్తిడి చేశారు. కర్ణాటక ప్రజలలో తమ రాష్ట్ర నిర్మాణ కోరిక ఎంత ప్రగాఢంగా వున్నదో ఈ ఉదంతమేచాలును.

అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ వారు విచ్చేయుటకుముందు అంగీకరించి, తర్వాత నిరాకరించారు. తమ సభ్యులెవరూ ఈ సమావేశంలో పాల్గొనరాదని తీర్మానించారు. కాని వారనుకున్నట్లు సమావేశం విఫలంకాలేదు. కర్ణాటక ప్రదేశంనుంచి మొత్తం 1500 మంది ప్రతినిధులు మహాసభకు విచ్చేశారు. ప్రతినిధులలో ఏకైకదీక్ష, నిశ్చల అభిప్రాయం కనిపించాయి. కాంగ్రెసు నాయకులు యిదివరకు, భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్యపట్ల చేసిన వాగ్దానాల నీలాగు భంగం కలిగించారనే క్రోధం [illegible] అనేకమంది ప్రతినిధులలో ద్యోతకమయింది. [illegible] ప్రధాన మంత్రి భాషారాష్ట్ర సమస్యపై గానించిన ప్రసంగం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం వారి క్రోధానికి గురి అయ్యాయి: గత నెల 27 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ గొప్ప ఊరేగింపును నడిపింది.

అఖిలపక్ష సమావేశానికి శ్రీకరంత్ అధ్యక్షత వహించాడు. కాంగ్రెసు నాయకులు గతంలోచేసిన వాగ్దానాల నెలా భంగం కలిగించారో, కర్నాటక ప్రజలు ఎలా మోసం చేయబడ్డారో వివరించారు. అన్ని పార్టీలు ఏకమై ఒకేమాటపై మెలగుతూ, కర్నాటక రాష్ట్రాన్ని సాధించుకో వలసినదిగా విజ్ఞప్తిచేశాడు. ఎస్. కె. ఉపాధ్యాయ, కక్కిలాయ, మహదేవప్ప, తదితరులు ప్రసంగించారు. హైద్రాబాదు నుండి విచ్చేసిన సిద్ధప్పహూషాసానీ జండా ప్రతిష్టాపన చేశాడు.

ప్రధాన తీర్మానం

కేంద్ర ప్రభుత్వం కన్నడ ప్రజలకు చేసిన అన్యాయాన్ని వివరిస్తూ,ప్రధాన తీర్మానం యిలా హెచ్చరించింది; కర్ణాటక ప్రదేశం ఛిన్నాభిన్నమై, దాని ఎముకల గూడుపై పంచవర్ష ప్రణాళికను నిర్మించనీయం; 20 మిలియనుల కన్నడిగుల హక్కులకు భంగంగా ఏమి చేసినా చూస్తూ కన్నడులు ఊరుకోరు; సహించరు; అట్టి ప్రతి ప్రయత్నాన్నీ ప్రతిఘటిస్తారు. అటువంటి ప్రయత్నాలను మానుకుని వెంటనే కర్నాటకరాష్ట్ర నిర్మాణ స్థాపనకై సత్వర ప్రయత్నాలను కావించాలని కేంద్ర ప్రభుత్వాన్నీ మహాసభ కోరుతున్నది.

కార్యాచరణ కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాంతియుత సత్యాగ్రహం అవసరమని భావిస్తే ఈ కమిటీ ప్రారంభించేందుకు [illegible] ఈయబడింది. "ఉన్నతాధికారకమిటీతో" సహకరించ [illegible] వలసిందని సమావేశం కోరింది. కేంద్ర ప్రభుత్వం నియమించినట్లయితే ఈ ఉన్నతాధికార కమిటీ కేవలం అసలు సమస్యను జాప్యం చేసి వెనుక్కు నెట్టడానికేనని సమావేశం అభిప్రాయపడింది. ఈ ప్రధాన తీర్మానంపై కమ్యూనిస్టు పార్టీ తరపున యస్. ఎల్. ఉపాధ్యాయ, బి. వి. కక్కిలాయ మోనయ్య ప్రభృతులు ప్రసంగించారు.

హుబ్లీలో జరిగిన కర్ణాటక కాంగ్రెస్ నాయకుల సమావేశం ముందు అసమ్మతి సూచకంగా ప్రజలు చేసిన ప్రదర్శనను చెదరగొట్టి లాఠీచార్జీలు, కాల్పులు కావించినందుకు ఈ సమావేశం తమ తీవ్ర అసమ్మతిని, నిరసనను తెలిపింది. ఆ సందర్భంలో అరెస్టుకాబడిన వారినందరినీ విడుదల చేయాలని సమావేశం కోరింది.

సినిమా వార్తలు

బూరెల మూకుడు

ప్రకాశ్ ప్రొడక్షన్స్‌వారు తయారు చేయుచున్న బాల చిత్రంపేరు "బూరెల మూకుడు" వినోదంగా వుండి 3 నెలల్లో పూర్తిగా చిత్రం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తున్నది యిదిగాక మరి రెండు బాలచిత్రాలు కూడ వీరు తయారుచేస్తున్నారు.

దేవదాసు

వినోదావారి "దేవదాసు" సెన్సారు గండం గడిచి బయటపడ్డది. ఈ నెల 26 న ఆంధ్రదేశములో విడుదల కావచ్చును. కథకు మూలం, శరత్ వ్రాసిన బెంగాలి దేవదాసు కథయే. నటులు : నాగేశ్వరరావు, సావిత్రి, మున్నగువారు.

"ప్రేమ లేఖలు"

రాజకపూర్ చే తయారుచేయబడిన "ఆహ్" అనే హిందీ చిత్రాన్ని తెలుగులో తీసి ప్రేమలేఖలు అని పేరు పెట్టినారు. ప్రస్తుతం [illegible] తెలుగు పాటలు రికార్డింగ్ జరుగుతున్నది. [illegible] నెలలో విడుదల [illegible] నవయుగ రిలీజ్.

3 రోజులలో గుణము గ్యారంటీ.

శుక్లనష్టము, స్వప్న స్ఖలనము, శీఘ్రస్ఖలనము, నపుంసకత్వము, నరముల నిస్సత్తువ, గుండెదడ, మొదలగు వానిని పోగొట్టి ధాతుపుష్టిని, పుంస్త్వమును, దాంపత్య సుఖమును కలుగజేయును

30 బిళ్ళల సీసా 3—0—0
(పోస్టేజీ ప్రత్యేకం)
దుర్గా ఫార్మసీ, అనకాపల్లి



శులేకా
ఫౌంటన్ పెన్ ఇంకు
లోకములో ప్రఖ్యాతిగాంచి వ్రాయుటకు తగిన ఇంకు.
(అన్ని షాపులలోను దొరుకును)
SULEKHA WORKS LTD. SULEKHA PARK, CAL-32
PHONE: PARK 4267

"జనతంత్ర సంఘటనలో చేరితే పార్టీల వ్యక్తిత్వం రద్దుకాబోదు"

శ్రీ జి. డి. ప్రాఫుకు బద్దం ఎల్లారెడ్డిగారి సమాధానం

హైదరాబాదు, జూన్ 18

జనతంత్ర సంఘటన (పీపుల్సు డెమాక్రటిక్ ఫ్రంట్) కార్యదర్శి పదవికి రాజీనామానిస్తూ శ్రీ జి. డి. ప్రాఫ్ చేసిన ఆరోపణలను శ్రీ బద్దం ఎల్లారెడ్డి (తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) ఖండిస్తూ చేసిన ప్రకటనలో "సమిష్టి కార్యక్రమాన్ని అంగీకరించడంతో ఫ్రంట్‌లో చేరినపార్టీలు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోవు"అని స్పష్టపరిచారు. "జనతంత్ర సంఘటన కొన్ని పార్టీల, సంస్థల సంఘటనయేగాని పార్టీ కాదు"— అన్నారు.

సోషలిస్టు వర్కర్స్‌లీగ్ నాయకుడు శ్రీ గోవిందదాస్ ప్రాఫ్ ఈ మధ్య పీపుల్సు డెమాక్రటిక్ ఫ్రంట్ కార్యదర్శిత్వానికి రాజీనామానిస్తూ చేసిన ప్రకటనకు తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బద్దం ఎల్లారెడ్డి నేడు సమాధానం ఇచ్చారు.

పార్టీ నాయకులు సంఘంలో లేకపోవటం సమాధానం ఇవ్వడం అవసరం అయిందని చెప్తూ స్వంత ప్రకటన ద్వారా జనతంత్రసంఘటన(ఫ్రంట్) సమస్యలు పరిష్కారం కాబోవనీ, తాము ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీపై చేసిన ఆరోపణలకు మాత్రమే సమాధానం ఇస్తున్నామనీ అంటూ వారు తమ ప్రకటనలో ఇలా వ్రాస్తున్నారు:

"రైతు, కార్మిక, విద్యార్థిరంగాలలో నేగాక, శాంతి, సంస్కృతికరంగాలలో కూడా ప్రజాతంత్ర పద్ధతులపై వ్యవహారం జరగడంలేదన్న ఆరోపణ సత్యదూరం. పరిస్థితులను సరిగా అర్థం చేసుకోక పోవడమూ ఇది.

"మేము వేరు నిర్మాణాలు సరిగ్గా పని చేయడం లేదని మేము ఒప్పుకొంటాం. సరిగ్గా పనిచేయకపోవడానికి కారణం కమ్యూనిస్టులు బుద్ధిపూర్వకంగా ప్రజాతంత్ర విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమేనని ఆరోపించరాదు. మామీదనున్న బాధ్యతలను నిర్వహించడంలో మేము చిక్కులుపడుతున్నాం. దానికి కారణం మేము [illegible], రహస్య జీవితంనుంచి బయటకు వచ్చి ఎంతో కాలంకాలేదు. ప్రభుత్వం ఇంతవరకు దారుణమైన నిర్బంధ చర్యలను సాగించింది. ఇప్పటికీ దాడులనూ అరెస్టులనూ సాగిస్తూంది. మా యిబ్బందులను సర్దుకొనేటందుకే మాకింత వరకు వీలు కలగలేదు. అతి కష్టం మీద వేర్వేరు సంస్థల్ని సరిదిద్ది, పునర్నిర్మించి పనిచేయించడం జరుగుతూంది. ఈ కార్యక్రమం ఇంకా ఒక కొలిక్కిరాలేదు.

"కార్మిక సంస్థలలోపనిచేస్తూన్న మా మిత్రులు మమ్మల్ని ఇంత విమర్శిస్తున్నారేగాని, ఆ సంస్థల భారాన్ని నిర్వహించడంలో మాకేమాత్రం సహకరించడంలేదు.

"ప్రజా సంస్థలు ప్రజాతంత్ర పద్ధతులపై పనిచేయాలనేదే మా కమ్యూనిస్టుల అభిప్రాయం. అలాగ పనిచేయక పోతే అవి ప్రజాసంస్థలే అనిపించుకోవు; ప్రజాతంత్ర పద్ధతులలో పనిచేయించాలనేది కేవలం 'సిద్ధాంత మాత్రంగా' నే వుండాలని కమ్యూనిస్టుపార్టీ అనుకోదు. ప్రజా సంస్థలను విస్తృత పరచడం, బలపరచడం వానిని సమర్థవంతంగా పని చేయించడానికి అవసరమని భావిస్తాము. మా లోపాలను సిద్ధాంతీకరించడం, సమర్థించుకోవడం వుద్దేశం మాకులేదు. ఆ లోపాలను తీవ్రంగా పరిశీలన చేసుకొంటాం సవరించుకొంటాం.

"పార్టీ నాయకులే, కార్మిక నాయకులు అని ఆలోచిస్తున్నారని మాపై ఆరోపణ చేస్తున్నారు. అది కాదు; కార్మికవర్గ నాయకులు పార్టీ సభ్యులే వుంటున్నారని మాట అన్నారు. అది చాలా ఆశ్చర్యకరం.

"శ్రామికవర్గమే కమ్యూనిస్టుపార్టీ యనిగాని, పార్టీసభ్యులే సర్వంఅని గాని మేమెన్నడూ అనలేదు. అది మా సిద్ధాంతానికీ, నిర్మాణానికీకూడ వ్యతిరేకం. ఇతరులను, ఇతర నిర్మాణాలను మాపార్టీ సభ్యులే నడిపిస్తారని మేము చెప్తామనడం హాస్యాస్పదం. కమ్యూనిస్టులు ఏదన్నా స్థానంలో వుండడానికి ఒప్పుకోవడం తామేదో గొప్ప వాళ్ళం గనక కాదు, వ్యక్తిత్వంతో కాదు. తమ ఓపిన పని చేయడం కోసమే. వేర్వేరు సంస్థలలో పని చేసే మిత్రులను కేవలం మా అనుచరులుగా చూస్తామనే ఆరోపణ జనతంత్ర సంఘటన అనుభవాలకూ, చరిత్రకూ వ్యతిరేకం. మా మిత్రులను సహచరులనూ, వారి భావాలను, దృక్పథాలను గౌరవించే టందుకు, కలుపుకొని పోయేటందుకు తీవ్రప్రయత్నం చేస్తున్న ఈ సమయంలోనే ఈ ఆరోపణలతో ప్రకటన వెలువడడం విచారకరం."

ఇక శ్రీ ప్రాఫ్ తమ ప్రకటనలో ఎత్తుకొన్న ఫ్రంట్‌కు సంబంధించిన సమస్యలు చర్చలో వున్నాయనీ, కొన్నింటిపై అంగీకారం కుదిరి, కొన్నింటిపై తకరారులున్నవనీ చెప్తూ శ్రీ ఎల్లారెడ్డి ఇలా అన్నారు:

"కొన్ని సమస్యలపై నేను శ్రీ ప్రాఫ్‌తో ఏకీభవించలేను. సమిష్టిగా అంగీకరించిన కార్యక్రమాన్ని ఫ్రంట్ ద్వారానే కార్యరూపంలో పెట్టాలనే శ్రీ ప్రాఫ్ వాదనను నేను అంగీకరించను. ఫ్రంట్ ఆమోదించి, అంగీకరించిన విధానాలను అన్ని పార్టీలూ బాధ్యత వహించి, అమలుజరుపవలసిందే. ఆ కార్యక్రమాన్ని ఫ్రంట్ వేదికపై ప్రచారము చేయాలనికూడా అంగీకరించాము. కాని దానిని ఫ్రంట్‌లోని పార్టీలు తమ తమ పార్టీల ద్వారా కార్యరూపంలో పెట్టరాదనే నిషేధాన్ని మేము ఆమోదించలేము. ఆ నిషేధానికి అర్థం ఆయా పార్టీలు తమ స్వతంత్ర పాత్రను వదులుకొని, రద్దు అయిపోయి, ఫ్రంట్‌లో కలిసిపోవాలనడమే. వేరు వేరు వర్గాల, సంస్థల, పార్టీల ఐక్య సంఘటనయే ఫ్రంట్. (జనతంత్ర సంఘటన.) అంతేగాని ఫ్రంట్ అనేదే ఒక పార్టీ కాదు. ఒక సమిష్టి కార్యక్రమాన్ని అంగీకరించిన మాత్రాన ఫ్రంట్‌లో చేరిన పార్టీలు వాటి వ్యక్తిత్వాన్ని కోల్పోవు. సమిష్టి ప్రకారం ఫ్రంట్ కార్యక్రమాన్ని ఫ్రంటులోని ప్రతిపార్టీ అమలుజరుపుతుంది. ఆ అమలు జరపడం ఫ్రంట్ వేదికలపైన, ఆయా పార్టీ వేదికలపైనా కూడా చేయవచ్చు. అందుకు విరుద్ధంగా వ్యవహరించడం పార్టీలను మూసి వేయడమూ, వ్యక్తిత్వాన్ని రద్దుపరచడమూ మాత్రమే అవుతుంది. ఈనాటి సమాజంలో విభిన్నవర్గాలు యున్నాయనే సంగతిని మరచిపోవడము అవుతుంది.

"ఫ్రంట్‌లోనికి కార్మిక - కర్షక సంస్థలను తీసుకురావడం అవసరమని కమ్యూనిస్టుపార్టీ భావించడం లేదనే ఆరోపణ అసత్యం. ప్రజా సంఘాలు, వర్గ సంస్థలు ఫ్రంట్‌లో చేరాలనేదే కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయం. కాని ఆ కారణంవలన ప్రజా, వర్గ సంస్థల ఐక్యతకు భంగం కలగరాదు. కమ్యూనిస్టులు, ఇతరులు కలిసి పనిచేస్తున్న కొన్ని సంస్థలను ఫ్రంట్‌లో చేర్చడానికి [illegible] చేయడంవలన ఆ సంస్థలలో చీలికలు రావచ్చు. కార్మిక ఐక్యమునకు విఘాతంగా, ఐక్యతకు విరుద్ధంగా పరిస్థితులు ఏర్పడవచ్చు. అట్లాంటి పరిస్థితులు లేని చోట ఆ సంస్థలు ఫ్రంట్‌లో చేరవచ్చు ననే కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయం.

"ఇది మా పరిస్థితి. ఏదెట్లావున్నా నేను పీపుల్సు డెమాక్రటిక్ ఫ్రంట్‌లో కలుగుతున్న ఇబ్బందులు తొలగగలవని ఆశిస్తున్నాము. అందుకై మా సర్వశక్తులనూ ధారపోస్తామని హామీయిస్తున్నాము.

"ప్రజల అవసరాలనుంచి ప్రజాతంత్ర సంఘటన పుట్టుకు వచ్చింది. అనివార్యంగానే పనిచేస్తూ వృద్ధి పొందుతుంది."



సొసైటీ ఎక్స్‌ప్రెస్‌వారి "ప్రపంచం"లో లీలగా జి. వరలక్ష్మి

టాటా కంపెనీ ఇనుము ఉత్పత్తి వివరాలు

జంషెడ్‌పూర్, జూన్ 18

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ మే నెలలో 80000 టన్నుల ముడి ఇనుము, 62000 టన్నుల ఉక్కు పరికరాలను, 95,000 టన్నుల ముద్దఇనుమును ఉత్పత్తి చేసింది.

పంచదార అదనపు ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 18

ఒకలక్ష టన్నులు పంచదార ఈ సంవత్సరం అదనంగా ఉత్పత్తి అయినట్లు కేంద్ర ఆహారశాఖా మంత్రి శ్రీ కిద్వాయి వెల్లడించారు. నెలకు దేశంలో ఖర్చు అయ్యేది లక్ష టన్నులని అయితే దేశంలోని మిల్లులు ఏటా 18 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి చేస్తున్నవనీ అన్నారు.

విజయవాడ విశేషాలు

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు సమావేశము

విజయవాడ, జూన్ 20

పై పరిషత్తు సమావేశము యిప్పటు పరిషత్తు అధ్యక్షులగు శ్రీ పాలంకి సత్యనారాయణ కవిగారి అధ్యక్షతను నిన్న జరిగినది.

శ్రీమాన్ కవిరాజ ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులు, డాక్టరు ఘంటసాల సీతారామశర్మ, డాక్టరు కె. ఎస్. కేసరిగార్ల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. వారి ఆత్మలకు శాంతిని కలుగజేయుగాక యని శ్రీ ధన్వంతరిని ప్రార్థించిరి.

కృష్ణమాచార్యులవారి స్మారక చిహ్నము ఏర్పాటు చేయుటకు కమిటీని నిర్ణయించారు.

గత మార్చి నెలయందు జరిగిన వైద్యవిద్వాన్ పరీక్షా ఫలితములు, పాఠ్య విధానము సమావేశంలో నిర్ణయించిరి.

రాబోవు పరిషత్ వార్షిక సమావేశము తెనాలి యందుగాని, [illegible] జరుపుటకు నిర్ణయించిరి.

వార్షిక సమావేశము జరుగుకరకు పరిషత్ కార్యదర్శిగా ఆయుర్వేదాచార్య ముక్కామల వెంకటశాస్త్రి గారిని నియమించిరి. సభ రాత్రి 8 గంటలకు ముగిసినది.

బళ్లారిలో 144 వ సెక్షన్

బళ్ళారి, జూన్ 19

బళ్ళారిలో నేటినుండి 15 రోజుల వరకు ఊరేగింపులు, పికెటింగు తదితర ప్రదర్శనాలను నిషేధిస్తూ, డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఉత్తర్వు జారీ చేశారు.

మా పశ్చిమ బెంగాల్ లేఖ

పశ్చిమ బెంగాల్ జూట్ కార్మికుల దుస్థితి

బ్రిటిష్ యజమానుల లాభకాంక్ష వలన 2 లక్షల మందికి పస్తులు

పశ్చిమ బెంగాలు జూట్ పరిశ్రమను గుప్పిట్లో పెట్టుకొన్న బ్రిటిష్ పెట్టుబడిదారులు తమ లాభాల రక్షణకు నేడు కార్మికులను తొలగించుతున్న ఫలితంగా సుమారు 2 లక్షలమంది జూట్ కార్మికులు, వారిభార్యాబిడ్డలు ఆకలితో అలమటించే పరిస్థితు లేర్పడ్డాయి.

బ్రిటిషు యజమానుల క్రింద ఉన్న జూటు పరిశ్రమలో మొత్తం 3 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

ఇప్పటికప్పుడే 20 వేలమంది పనుల నుండి తొలగించబడ్డారు. ఇంకొక 30 వేలమందిని తొలగించుతామని ఈ తెల్ల దొరలు ప్రకటించారు.

ఈ సంక్షోభం ఒక్క జూటు కార్మికులతోనే సరిపోలేదు. వీరు రెండులక్షల మంది నిరుద్యోగులయితే, వీరి కొనుగోలుశక్తి పడిపోతే వీరిపై ఆధారపడే వ్యాపారమంతా స్తంభించిపోయిందన్న మాటే. జూట్ మిల్లు ప్రాంతాల్లోని బజార్లు, కొట్లు పూర్తిగా మూతపడి పోయి వుండటమే దీనికి తార్కాణం.

అలీ అక్బర్ అనే (బిడ్డి బిడ్డి) టీ దుకాణదారుడు రోజుకు రు. 10, 12 సంపాదించేవాడు. ఇప్పుడు అతనికి రోజుకు రెండు మూడు రూపాయలు కంటే ఎక్కువ అమ్మకంలేదు. ఆవిధంగానే మిల్లుప్రాంతాల్లోని బీడి, కిరాణా కొట్ల పరిస్థితి ఉంది.

ఇంతేకాదు కోస్సిపూర్, బ్యారక్‌పూర్‌లమధ్య ప్రాంతంలో నెలకు 8, 9 వేలు మందులు అమ్మే ఇండియన్ ఫార్మస్యూటికల్ కంపెనీ ఇప్పుడు 3, 4 వేలు అమ్మకం మాత్రమే జరుపుతోంది. అంటె నిరుద్యోగం వ్యాప్తి ఇతర చిన్న పరిశ్రమలనుకూడా ఏ విధంగా సంక్షోభానికిదారితీయిస్తుందో బోధపడుతుంది.

కనాయి మిస్త్రీ అనే జూట్ కార్మికుడు గత సంవత్సరం 3 జతల పంచెలు, చీరలు కొన్నాడు. ఈ సంవత్సరం ఒక జతకూడా కొనే స్థితిలో లేడు. అంటే 30 వేలమంది జూట్ కార్మికుల కొనుగోలు శక్తి పడిపోయిన ఫలితంగా కనీసం ఒక లక్ష జతల బట్టలు కొనబడక తగ్గిపోయిందంటే బట్టల మిల్లు పనివారికి నిరుద్యోగం మూడిందన్న మాటేకదా!

తీవ్ర సంక్షోభం

ఈవిధంగా బ్రిటిష్ పెట్టుబడిదారుల లాభాల కాంక్షవలన, జూట్ ఉత్పత్తి విక్రయానికి అమెరికా ప్రాబల్యంక్రింద గల మార్కెట్‌పై ఆధారపడటంవలన పశ్చిమ బెంగాల్ జూట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభానికి గురి అయింది. పశ్చిమబెంగాల్ ఆర్థికవ్యవస్థ విషమ పరిస్థితిలో పడిపోయింది.

జూట్ యజమానులు మార్కెట్ సంకుచితమైపోయిందనీ గోలపెడుతున్నారు. అయితే [illegible] మరి ఎవరు దీనికి బాధ్యులు? ఉత్పత్తి ఖర్చులు తగ్గాలని వీరు అంటున్నారు. అందుకు కూడా కార్మికులే బలిచేయబడుతున్నారు. పనిభారం రోజురోజుకు హెచ్చిపోతున్నది. నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నకొలది యజమానులు ఈ నిరుద్యోగ సంఖ్యను అవకాశంగా తీసుకొని తామువిధించిందే దానికి కార్మికులను లొంగదీయటానికి ప్రయత్నిస్తున్నారు.

'ఉత్పత్తిఖర్చులు తగ్గించటం'తోనే కాక మార్కెట్ తగ్గిపోతున్నదనే సాకుతో ఉత్పత్తినే తగ్గించివేసి వేలాది కార్మికులను వీరు తగ్గించివేస్తున్నారు. ఇదే సాకుతో లోగడ నూటికి 12½ వంతులు మగ్గాలు కట్టివేశారు. పనిగంటలు 48 నుండి 42 తగ్గించారు. ఇప్పుడు 7½ వంతులు మగ్గాలు కట్టివేయడానికి, పని గంటలు 36 కు తగ్గించటానికి వీరు కుట్ర చేస్తున్నారు. ఇందువలన కార్మికులు నిరుద్యోగ పెనుభూతానికి గురి అవుతున్నారు. ట్రిబ్యునల్ తీర్పు నిర్ణయించిన కంటె తక్కువ జీతాలు వస్తున్నాయి.

కార్మికుల ఆందోళన

కలెడోనియన్ జూట్ మిల్లులో పనిచేస్తున్న ముక్తలాల్ అధికారి అనే కార్మికుడు వారానికి ప్రస్తుతం రు 13/- మాత్రమే వేతనం సంపాదించుతున్నాడు. ఇతనికి 4 గురు కుటుంబం వుంది. కుటుంబాన్ని పోషించటం సాధ్యం కావటం లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. పనిగంటలు గనుక 36 కు తగ్గించితే ముక్తలాల్‌కు వారానికి 10/- మాత్రమే జీతం వస్తుంది. 48 గంటల పని అయితే వారానికి రు18/- జీతం లభించుతుంది. ముక్తలాల్ గత 11 సంవత్సరాలుగా జూట్ మిల్లులో పనిచేస్తున్నాడు. వయస్సు 50 దాటుతోంది.

అందుచేత ముక్తలాల్, అతనితోటి కార్మికులు పనిగంటలు కనీసం 48 వుండాలని, కట్టివేసిన మగ్గాలు తెరవాలని, జూట్ వర్తకం సోవియట్ ప్రజా దేశాలలోకూడా సాగించాలనీ, అందుకు ప్రయత్నపూర్వకంగా యంత్రాలు ఆహార పదార్థాలు దిగుమతి చేసుకోవాలని కోరుతున్నారు. అప్పుడే నిరుద్యోగసమస్య పరిష్కారమవుతుందనీ, పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతుందని స్పష్టం చేస్తున్నారు.

జూట్ కార్మికులు సాగించుతున్న ఈ ఆందోళనకు, రోజు రోజు ప్రజా సానుభూతి హెచ్చుతున్నది.

చదవండి
సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలు - ఆచరణ
— అజయఘోష్ వెల : 0-10-0.

ఇటాలియన్ ఎన్నికలలో ప్రజాశక్తుల ఘనవిజయం

అభివృద్ధి నిరోధకపక్షాల ఆశల, అంచనాల వైఫల్యం

రోమ్, జూన్ 12

జూన్ 7 - 8 తేదీలలో ఇటలీలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఏ ఒక్కపార్టీ గాని, ఏ కొన్నిపార్టీల ముఠా గాని నూటికి 50 వోట్లను తెచ్చుకోలేక పోయిందని ఇటలీ దేశీయశాఖా మంత్రి కార్యాలయం జూన్ 10 నాడు ప్రకటించింది. దీనివలన ఎన్నికలకు కొద్దివారాల ముందు క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీ తయారుచేసిన ఎన్నికల సవరణ చట్టాన్ని ఇటాలియను ప్రజలు నిరాకరించారు.

ఇటాలియను ప్రతినిధి సభకు జరిగిన ఎన్నికలలో ఆయా పార్టీలకు ఈవిధంగా వోట్లు వచ్చాయి అధికారికంగా ప్రకటించబడింది. వారి లెక్కల ప్రకారం-

కమ్యూనిస్టుపార్టీకి — 61,22,038 వోట్లు, (స్థానాలు 143).

సోషలిస్టుపార్టీకి — 34,40,222 వోట్లు, (స్థానాలు 75).

ఇతర అతివాద పక్షాలకు-2,95,095 వోట్లు, (స్థానాలు లేవు.)

క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీకి - వోట్లు 1,06,59,554 (స్థానాలు 262).

ప్రభుత్వంలోని ఇతర పార్టీలకు - వోట్లు 26,27,484 (స్థానాలు 41).

రాజరిక వాదుల వోట్లు 18,56,661 (స్థానాలు 40).

'ఇటాలియన్ సోషల్ మూవ్‌మెంటు', వోట్లు 15,80,395 (స్థానాలు 29)

1948 ఏప్రిల్ 18 న జరిగిన ఎన్నికలలో అతివాద పార్టీలకు వచ్చిన వోట్లకన్న ఈ మారు 17,20,000 వోట్లు ఎక్కువ వచ్చాయి. ప్రభుత్వంలోవున్న పార్టీ వోట్లు 28,83,000 తగ్గిపోయాయి. ముఖ్యంగా క్రిస్టియన్ డెమాక్రట్లు 18,48,000 వోట్లు కోల్పోయారు.

సెనేట్ (పై సభలో) ఆయా పార్టీల స్థానాలు ఇలా వున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ	54
సోషలిస్టుపార్టీ	28

ఈ రెండు పార్టీలతో సమిష్టిగా సమర్థించిన మరో [illegible] ప్రతినిధులుకూడా ఎన్నికయ్యారు.

క్రిస్టియన్ డెమాక్రట్లు	116
ఇతర ప్రభుత్వ పార్టీలు	9
రాజరిక వాదులు	16
'ఇటాలియన్ సోషల్ మూవ్‌మెంట్'	9

ఇది దేశంలోని ప్రజాతంత్ర శక్తుల అఖండ విజయం. ప్రజావిరోధుల కుట్రలకు, ఎత్తులకు, ఆలోచనలకు చావుదెబ్బ.

ఫలితాల సమాలోచన

జూన్ 10 వ తేదీన 'యూనిటా' పత్రిక పామిరో టోగ్లియాటీ "ఎన్నికల ఫలితాల తొలి సమాలోచన" అనే సంపాదకీయంలో ఇలా వ్రాశారు.

"అంచనాలు, ఆలోచనలను మించిన విజయాన్ని కమ్యూనిస్టు పార్టీ సాధించింది.

"దేశంలోని అభివృద్ధి కాముకులయిన ప్రజానీకం అంతా మన ప్రక్కకు చేరింది. మన పార్టీకి వోటిచ్చింది.

"ఈ సత్యాన్ని గుర్తించి క్రిస్టియన్ పార్టీకి, దాని అనుచరులకు నాయకత్వం వహించే ప్రజా వ్యతిరేకులు దీని గుణపాఠాలు నేర్చుకోవడం మంచిది.

"ఇదివరకులాగే ముందుకూడా మన పార్టీ యొక్క గొప్ప కర్తవ్యాన్ని [illegible] ప్రజా[illegible] సాధించడంలోనే వినియోగిస్తాము."

కుట్రల వైఫల్యం

అభివృద్ధి నిరోధకులు వున్న క్రిస్టియన్ [illegible] ఎన్నికల్లో ప్రవేశించింది. అతిశయోక్తులు [illegible]. మతం ధర్మం [illegible]. [illegible] స్వాతంత్ర్య [illegible]. పోటీలు [illegible]. కాని, ప్రజలు ముందు [illegible]. అభివృద్ధి నిరోధకుల కుట్రలను, ఆయుధాలను ప్రజలు ధ్వంసం చేశారు.

ఈ ఎలక్షన్లలో ఏం తేలింది?

ఒకటి: శాంతినీ, ప్రజాతంత్రాన్నీ కోరుతూన్న ప్రజానీకం యొక్క అభిప్రాయాలను పెడచెవినిపెడుతూన్న ప్రభుత్వాన్నీ, ప్రభుత్వంలోని పార్టీల నాయకులను ప్రజలు వదిలిపెడుతున్నారు. మాటలలోగాక, చేతలలో ఇటలీ శాంతియుత విధానాన్ని అనుసరించి చూపాలి అంటున్నారు.

రెండు: మోసం పద్ధతులతో తక్కువ వోట్లతో, చాలా ఎక్కువ సీట్లను సంపాదించేటందుకై క్రిస్టియన్ డెమాక్రట్లు ఎన్నికల చట్టంలో తెచ్చిన మార్పులను ఇటాలియన్ ప్రజలు నిరాకరించారు. (సవరణ ప్రకారం ఎన్నికలలో ఏ పార్టీయునాగాని, కొన్ని పార్టీల ముఠాగాని సగానికిపైన ఒక్క వోటు తెచ్చుకున్నా మొత్తంసీట్లలోమూడింట రెండు వంతులు వారికి దఖలుపరచబడతాయి.)

మూడోది: పెట్టుబడి దారుల, భూస్వాముల పార్టీయైన క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీవారి ఈ అయిదేళ్ళ పరిపాలనలో ప్రజలు దేశంలోని ఆర్థిక దుస్థితికి, నిరుద్యోగానికి, కరవులకు కారణం ఎవరో గుర్తించారు.

అతివాద పార్టీలను ప్రజానీకానికి దూరం చేయడం కొరకై మతబోధకులు, వారి సహచరులయిన మితవాద సోషలిస్టులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి. ప్రభుత్వ పార్టీల ముఠాకు వోట్లువేయడానికినిరాకరించి, లక్షల ప్రజలు "అట్లాంటిక్" ఆరాటానికి, కమ్యూనిస్టు వ్యతిరేక కల్పనలకు తగిన సమాధానం ఇచ్చారు.

ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీకి ప్రజానీకంతో గల సంబంధాలు అభేద్యమని ఈ ఎన్నికలు రుజువుపరిచాయి.

కమ్యూనిస్టుపార్టీ ఒక ఘనవిజయాన్ని సాధించింది. ప్రజానీకం యొక్క [illegible] సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీలు సన్నిహిత సహకారంతో పనిచేసి, ఈవిజయాన్ని సాధించాయి.

ఈ విజయాన్ని కలిగించిన ప్రజలకు టోగ్లియాటీ నాయకత్వాన ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ తన అభినందనలను తెలిపింది:

"తమ వోట్లనిచ్చి మాకు విజయం చేకూర్చిన అన్ని తరగతుల శ్రామికులకు, బుద్ధిజీవులకు, స్త్రీలకు, పురుషులకు, పెద్దలకు, పిన్నలకు అందరికీ మా అభివందనాలు. మా విజయం శాంతికి విజయం. ప్రజాతంత్రానికి, సోషలిజానికి విజయం. అందుచేత ఈవిజయం తమ విజయంగా ప్రజాతంత్ర వాదులయిన ఇటాలియను ప్రజలు భావిస్తారు."

రేడియో

జూన్ : 22 సోమవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం.వా); 1-50 (తె.వా); 4-0 గానసుధ; సాయంత్రం: 5-30 శిష్ట్లా ప్రభాకర కృష్ణమూర్తి; 5-50 వై. శాంతమ్మ (క్లారినెట్); 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థులకార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం; 7-30 శిష్ట్లా ప్రభాకర కృష్ణమూర్తిశాస్త్రి; 7-45 సారస్వతశిల్ప విశేషములు - (హాస్య రచన) ప్రసంగం: కొక్కుపాటి నరసింహశాస్త్రి; 8-0 మారెళ్ళ కేశవరావు (వయొలిన్); 9-0 (ఆం.వా); 9-15 ఆంగ్లప్రసంగం; 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా); 7-15 కున్నక్కుడి వెంకట్రామయ్యర్; 7-30 రాజలక్ష్మి; మధ్యాహ్నం: 12.0 కార్మికులకార్యక్రమం; 12-20 వేణువు; 1-0 గీతమాలిక; 1-30(ఆం.వా); 1-40 గానమంజరి; 1-50 (తె.వా); 2-0 క్లారినెట్; 2-15పాలఘాట్ కె. ఆర్. మణిఅయ్యర్; 4-0 ఎస్. ఆండాళమ్మాళ్; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం: 5.30 మాలతి; 6-20 సాయంసంగీతం; 6-30గ్రామస్థులకార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జంత్రసమ్మేళనం; 7-45 పుస్తకసమీక్ష (మలయాళం); 8-0 ఎమ్. కల్పకం; 8-30 శ్రీనివాసన్; 9.15 పరీక్షా ఫలితాలు (నాటిక); 9-30 చాలిపత్తి పచ్చిహారి (వాదస్వరం); 10-30 సమాప్తి.

హైదరాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము: 6-55 ప్రభాతగీతి; 7-0 (తెలుగున వార్తలు); 7-15 డి. రత్నమాచారి (త్యాగరాజ కృతులు); 8-0 (ఆం.వా); 8 15(హిం.వా); 8-30 విఠల్ రావ్; 8-45 వి. వి. పతంకర్; 9-5 హషీమ్ అలీ, సాధీ; మధ్యాహ్నం: 12-30 భక్తిరస్; 12-50 (మ.వా); 1-0 మహిళాసమాజం; 1-30 డి. కె. పట్టమ్మాళ్; 1-44 జలతరంగం; 1-50 (తె.వా); సాయంత్రం:5-30 కన్నడమున కార్యక్రమం; 6-0 హషీమ్అలీ, సాధీ; 7-10 స్థానిక ప్రకటనలు; 6-15 మీ ఉత్తరం అందింది; 6-20 ఎ. మృణాళిని; 6-45 గ్రామసీమ, గీతావళి; 7-0 (తె. వా); 7-15గ్రామసీమ; 7-45 (క.వా); 8-0 (ఉ.వా); 8-15 ఉర్దూలో ప్రచురణల సమీక్ష; 8-30 విఠల్ రావ్; 8-45 వి. వి. పతంకర్; 9-0 (ఆం.వా); 9-15 హషీమ్ అలీ, సాధీ; 9-30 గులామ్ జఫర్‌ఖాన్: సారంగి; 9-45 వి. వి. పతంకర్; 10-15 సమాప్తి.

ప్రభాతప్రెస్-నెల్లూరు
పెండ్లి పత్రికలు
అచ్చువేయబడును

వరినారు
మా వద్ద G. 12, పొట్టి బసంగి నారు అమ్మకమునకు సిద్ధముగా వుంది. కావలసినవారు త్వరపడి తీసుకోండి.
కాట్రగడ్డ
మధుసూదనరావు
మొగల్రాజపురం-విజయవాడ-2

బీహార్ పరిశ్రమల దుస్థితి

(5,వ పేజీ తరువాయి)

నుంచి ఎగుమతి చేయనీయరాదని నిషేధించడానికి ప్రభుత్వం తిరస్కరించింది. తత్ఫలితంగా లక్క పరిశ్రమలు మూలపడ్డాయి. ఎన్నో ఫ్యాక్టరీలు మూసివేయబడ్డాయి. అదేవిధంగా మైకా ఎగుమతులను నిషేధించ ప్రభుత్వం అంగీకరించని కారణంగా మైకా గనుల పరిశ్రమలు స్తంభించి పోయాయి. ఎడతెరపి లేకుండా, విదేశాలకు ముడి పదార్థాలు ఎగుమతి అయిన కారణంగా, "పుల్‌వారీ-షరీఫ్" అనే చోట సైకిల్ ఫ్యాక్టరీ మూసివేయబడింది. ఎగ్రికో కూడా యిదే విధంగా మూసివేయ బడింది.

పాకిస్తాన్ భారత దేశ వాణిజ్య సంబంధాలు అనేక నిబంధనాలతో బిగింపబడి వుండడం వలన స్తంభించి పోయింది. బ్రిటిషు బొగ్గు కంపెనీలపై భారత ప్రభుత్వానికి వున్న అభిమాన ప్రోత్సాహాల కారణంగా, మన భారతీయ బొగ్గుగనుల పని హుళక్కి అయింది.

సోవియట్ యూనియన్, చైనా తదితర దేశాలతో వర్తక సంబంధాలను పెంచుటందుకు ఇష్టపడని కారణంగా లక్క మొదలగు పరిశ్రమలు సంక్షోభంలో పడిపోయాయి.

పారిశ్రామిక సంక్షోభం

జంషెడ్‌పూర్‌లోని ఎగ్రికో కంపెనీలోని కార్మికులనుకూడ ఉద్యోగం నుండి తొలగింపబడుతూనే వున్నారు. కాని వ్యవసాయిక పనిముట్లు టెక్నికల్ కార్పొరేషన్ ఎగ్రిమెంటు ప్రకారం, అమెరికా నుండి దిగుమతి అవుతూనే వున్నాయి. అదేవస్తువులను మన దేశంలోని ఫ్యాక్టరీలు [illegible] చేయగలవు. కాని వాటిని విదేశాలనుండి దిగుమతి కానిచ్చుకుంటున్నారు.

ఎంతగానో గొప్పగా చెప్పుకుంటున్న బీహార్‌లోని దామోదర లోయ ప్రాజెక్టు బండారం బయటపడుతోంది. దామోదర లోయ నుండి ఎంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలిగే అవకాశంవున్నా ఆ విద్యుచ్ఛక్తితో పరిశ్రమలను స్థాపించాలనే ప్రయత్నమే లేదు. అందువలన పవర్‌హౌస్‌లను మూసివేయ తలపెట్టారు.

బీహార్‌లో పంచవర్ష ప్రణాళిక క్రింద ఖర్చుపెట్టదలచుకున్న మొత్తం 119 లక్షలు. ఇందులో 59 లక్షలు కుటీరపరిశ్రమలకు, 60 లక్షలు పెద్ద పరిశ్రమలకు వెచ్చిస్తారట. అయితే, ఇవి ఏయే ప్రాంతాలలో వినియోగింపబడతాయో ఇంతవరకూ ప్రభుత్వం నిర్ణయించుకోలేదు.

పరిశ్రమలు ఈ విధంగా పతనమవుతున్నవో గ్రహించినట్లయితే వినియోగించదలచుకొన్న ఈ స్వల్పమొత్తం ఎందుకూ కొరగానిదని తెలగలదు.

మంఘేర్ టుబాకో ఫ్యాక్టరీలోని కార్మికులకు వారానికి 3 రోజులు మాత్రమే పని కల్పించబడింది. బొగ్గు, మైకాల పరిశ్రమలలో కార్మికుల నిరుద్యోగ సంఖ్య హెచ్చింది.

కార్మికులచే కొన్ని గంటలే పని చేయించుకుని, ఆ గంటలకే కూలి ఎప్పటికప్పుడు యిచ్చేపద్ధతి అవలంబింపబడింది. విస్తృత సంఖ్యలో పనినుండి కార్మికులను తొలగించేమాట అలా వుండగా సంక్షోభ బాధ్యతను కార్మికుల మీదకు నెట్టదలిచారని యజమానులు ప్రయత్నిస్తున్నారు. దాని అర్థం వారి జీవితస్థాయి మీద దెబ్బతీయడమే.

కథియార్ జూట్ మిల్లులో 2200 మంది కార్మికులలో 1000 మంది తొలగింపబడ్డారు. కాని ఉత్పత్తి టన్ను మాత్రం తగ్గలేదు. దీన్నిబట్టి కార్మికులను ఎలా పీడిస్తున్నారో అర్థం కాగలదు.

టాటా అయిరన్ స్టీల్ వర్క్సు 5 వేలమందిని తొలగించారు; రోటాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్మికులను 2000 మందిని తగ్గించారు. వర్కులోడును హెచ్చించారు. బోనసు ఇస్తామని ఆశచూపి, హెచ్చు శ్రమనుదోచుకుంటున్నారు.

గత రెండు సంవత్సరాల కాలంలో ఇండియన్ స్టీల్ అండ్ వైర్ ప్రాడక్ట్సులో జంషెడ్‌పూర్‌లో 600 మందిని పని నుండి తీసివేశారు. 400 మందిని సస్పెండు చేశారు.

అమెరికన్ పద్ధతులు

అమెరికన్ ఫర్మ్‌రూపొందించిన బోనస్ స్కీమ్‌పద్ధతిని మిగిలిన కంపెనీలు అవలంబిస్తున్నాయి. వీని ప్రకారం అనుకున్న సరుకుల ఉత్పత్తిచేయడానికి కార్మికుల సంఖ్యను తగ్గించి వున్న వారితోనే వర్కులోడ్ హెచ్చుచేయడం. బోనసులు యిస్తామని 'ఎర' చూపడం - వీని ప్రకారం వర్కులోడ్ హెచ్చు అయింది. కార్మికులకు నిరుద్యోగం ఏర్పడింది.

బీహార్ ప్రభుత్వం ఈ పద్ధతుల నామోదించింది. బీహార్ మంత్రి ఈ పద్ధతి అవలంబించకపోతే వున్న పరిశ్రమలన్నీ మూసివేసే పరిస్థితి వస్తుందని [illegible] బోర్డు ముందు ప్రకటించాడు.

బ్రిటిష్ యాజమాన్యంక్రింద వున్న ఇంపీరియల్ టుబాకో కంపెనీలో 1200 మంది కార్మికులను తొలగించారు. గత సంవత్సరమునుండి రోజుకు ఒక పూట మాత్రమే ఇక్కడ పని జరుగుతోంది.

ప్రతి ఒక్క పౌరునికీ పూర్తి ఆరోగ్యవసతి

సోవియట్ రష్యాలోని పరిస్థితులపై రాజకుమారి అమృతకౌర్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 19

ఆరోగ్యవసతులు లేని ఒక్క గ్రామంకూడా – అది మారుమూల గ్రామమైనాసరే – సోవియట్ రష్యాలో లేదని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నేడు తెలియజేశారు.

ఇటీవలనే సోవియట్ రష్యాలో పర్యటన జరిపి, అక్కడ ఆరోగ్య వసతులను పరిశీలించి వచ్చిన శ్రీమతి రాజకుమారి, సోవియట్‌లోని ఆరోగ్య వసతుల నిర్వహణను రష్యా అత్యద్భుత విజయంగా పత్రికా గోష్ఠిలో వర్ణించారు.

శ్రీమతి రాజకుమారి సోవియట్ రష్యాలో ఉన్నప్పుడు విదేశాంగమంత్రి మొలటోవ్‌ను, ఆరోగ్యశాఖామంత్రిని, ఆరోగ్యశాఖకు సంబంధించిన అనేకమంది అధికారులను కలుసుకొని మాట్లాడారు. మారుమూల ప్రాంతాలనుకూడా దర్శించారు. అనేక రకాలైన ఆరోగ్య సంస్థలను పరిశీలించారు.

అక్కడి పరిస్థితులను గురించి ఆమె ఇలా తెలియజేశారు:

"గత 30 సంవత్సరాల్లో సోవియటు రష్యాలో ప్రతి ఒక్క పౌరునికీ అవసరమైన ఆరోగ్యవసతి నిశ్చితంగా లభించేటట్లు చేశారు. పశ్చిమరాజ్యాల్లో బాగా అభివృద్ధిచెందిన అమెరికా బ్రిటన్‌లను సోవియట్ రష్యాతో పోల్చిచూసేటప్పుడు ఒక విషయాన్ని మనం గమనించాలి. అదేమంటే రష్యాలో ప్రతి ఒక్కటి ఆదినుండి మొదలుపెట్టవలసి వచ్చింది. ఈ దృష్టితో చూస్తే సోవియట్ రష్యాలో సాధించబడినది ఊహాతీతమైన అత్యద్భుత సంఘటనగా వర్ణించవలసి వస్తుంది."

పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ తాను రాసిన నోట్సును అప్పుడప్పుడు చూశారు. సోవియట్ రష్యాలో ఆమె పర్యటన చేస్తున్నప్పుడు అక్కడి పరిస్థితులనుగురించి ముఖ్యంగా ఆరోగ్య వ్యవహారాలను గురించి ఆమె నోట్సు తీసుకొన్నారు.

ఆరోగ్యవసతులపట్ల ప్రభుత్వ శ్రద్ధ

ఆమె యింకా ఈ క్రింది విశేషాలను తెలిపారు:

తన 50000 కోట్ల రూబుల్సుకు పైగా ఉన్న బడ్జెట్టులో రక్షణశాఖకు ఖర్చుపెట్టేది నూటికి 22.2 పాళ్ళు అయితే ఆరోగ్య విద్యా వసతులకు నూటికి 26.2 పాళ్ళు కేటాయించబడి ఖర్చు పెట్టబడుతున్నది. ఇందులో ఆరోగ్య వసతులకోసం 6300 కోట్ల రూబుల్సు, విద్యకోసం 6300 కోట్ల రూబుల్సు ఖర్చుపెట్టబడుతున్నవి. కేంద్రంలో ప్రత్యేకంగా ఆరోగ్యశాఖా మంత్రి ఉంటాడు.

సోవియట్ రష్యాలో 72 మెడికల్ కాలేజీలున్నాయి. ఏడాదికి 20 వేల నుండి 24 వేలవరకూ డాక్టర్లు ఈ కాలేజీలలో తయారై బయటకు వస్తారు. వెనుకబడిన ప్రాంతమైన ఉజెబెక్‌స్తాన్‌లో విప్లవానికిముందు 31000 మందికి ఒక డాక్టరు చొప్పున ఉంటే నేడు 890 మందికి ఒక డాక్టరు చొప్పున ఉన్నారు. అలాగే [illegible]లో 490 మందికి ఒక డాక్టరు చొప్పున ఉన్నారు. జార్జియాలో 873 మందికి ఒక డాక్టరుచొప్పున ఉన్నారు.

తరువాత శ్రీమతి రాజకుమారి ప్రతి గ్రామంలోనూ, తాలూకా, జిల్లాల్లోను ఉండే ఆసుపత్రులు, డాక్టర్లు మొదలగు వివరాలను విపులంగా తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగుల జీతాలకోతరద్దు

మద్రాసు, జూన్ 19

మూడువందల రూపాయలకు పైబడి జీతం తీసుకునే రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలలో ఈ జనవరినుంచి ప్రభుత్వం అమలుపరచిన నూటికి 10 వంతుల కోత రద్దుచేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో ఈ కోత అమలు పరచినప్పుడు అఖిలభారత సర్వీసులలోని ఉద్యోగుల జీతాలలో కూడా కోత పెట్టడానికి అనుమతి కోరుతూ కేంద్రానికి వ్రాసింది. ఇందుకు తాము అంగీకరించమని కేంద్రం ఇప్పుడు జవాబిచ్చింది.

ఈ కారణంవల్ల మద్రాసు ప్రభుత్వ ఆఫీసర్ల జీతాలలో కోతనుకూడ రద్దు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇంతవరకు ఈ కోతద్వారా రాబట్టబడిన సొమ్ము ఆయా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండుకు జమకట్టబడుతుంది.

శాంతి ఉద్యమంపట్ల కృపలానీ వైఖరి

భోపాల్, జూన్ 19

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కృపలానీ శాంతి ఉద్యమంపట్ల తన భేదాభిప్రాయాన్ని ప్రకటించారు. మహాత్మాగాంధీవలె అహింసా ప్రచారం చేసినప్పుడే శాంతి ఏర్పడగలదని తెలియజేశారు.

బేతుల్ నుండి ఢిల్లీకి వెడుతున్న కృపలానీని ఇక్కడ స్టేషన్‌లో విలేఖరులు ప్రశ్నించగా పైవిధంగా తెలియజేశారు.

పి. యస్. పి. సభ్యులు శాంతి ఉద్యమంలో చేరడాన్ని నిషేధిస్తారా అని అడుగగా అలా చేయమనీ, అది వ్యక్తిగత నిర్ణయానికి వదలివేయబడుతుందని చెప్పారు.

నాయకుల రాజీనామాల ఉదంతాన్ని గురించి ప్రశ్నించగా, తాను నేటికీ అధ్యక్షుడుగా ఉండటమే అంతా సవ్యంగా ఉన్నదని చెప్పడానికి తార్కాణమన్నారు. పార్టీలో అభిప్రాయ భేదాలు ఉన్నమాట వాస్తవమే నన్నారు.

కాలనిర్ణయం లేకుండా కొరియాచర్చలువాయిదా

సింగ్మన్‌రీ విడిచిపెట్టిన ఖైదీల నందరినీ తిరిగి పట్టుకోవాలని ఉత్తరాదివారి కోరిక

పాన్‌మున్‌జాన్, జూన్ 20

ఉత్తర కొరియా, అమెరికా ప్రతినిధివర్గాలు ఈవేళ తిరిగి సమావేశమయ్యారు. దక్షిణ కొరియాలోని యుద్ధ ఖైదీ శిబిరాల్లో నుంచి ఉత్తరాది ఖైదీలను విడుదల చేసినందుకు ఉత్తరాది ప్రతినిధివర్గం తీవ్ర ఆక్షేపణను తెలిపింది. అలా విడిచిపెట్టిన 26,000 మంది ఖైదీలను తిరిగి స్వాధీన పరచుకోవాలని కోరారు.

యుద్ధ విరమణ ఒడంబడికకు సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటున్న ఉత్తరాదివారు, తమ పనులను ఆపి వేశారు. యుద్ధ విరమణ సంప్రతింపుల క్షేత్రములకై ఉద్దేశింపబడిన గుడారాలను కూడా తీసి వేశారు.

ఈవేళ కొద్దిసేపు సమావేశం జరిగిన తరువాత, ఉత్తరాదివారి కోరికపై, సమావేశాన్ని కాలపరిమితి లేకుండా వాయిదా వేశారు. ఉభయ పక్షాలలో ఎవరో ఒకరు కోరిన మీదటనే తిరిగి సమావేశం కావాలన్నారు.

నేటి సమావేశం ప్రారంభం కావడానికి కొద్దినిమిషాలు ముందే, దక్షిణ కొరియాలో మరికొంతమంది ఉత్తరాది ఖైదీలనువిడిచిపెట్టారన్న వార్తవచ్చింది.

చేపలవేటకు వెళ్లిన 250 మందిజాలర్లకుప్రమాదం

మద్రాసు తీరంలో దుస్సంఘటన: విమాన,నౌకాసహాయంతో 128గురి రక్షణ

మద్రాసు, జూన్ 19

నాలుగురోజుల క్రితం సముద్రంలో చేపలు పట్టడానికి వెళ్లిన సుమారు 250మంది జాలర్లు తుపానుగాలిలో ఒడ్డుచేరలేకపోయారు. వీరికోసం అన్వేషిస్తున్న రెండు ఓడలు 68 మందిని రక్షించగలిగాయి. 60 మంది తమంతటతామే నేటి ఉదయం ఒడ్డు చేరుకున్నారు.

ఈ రోజుల్లో సమృద్ధిగా దొరికే "శాల" అనే చేపలను పట్టడానికి జూన్ 16 వ తేదీ రాత్రి జాలరులు సుమారు 50 పడవలలో బయలుదేరి వెళ్ళారు. ఒక్కొక్కదానిలో అయిదారుగురు వున్నారు.

నాలుగురోజులతర్వాత కూడ జాలరులు తిరిగి రాకపోయేసరికి వారి బంధువులు ప్రభుత్వ మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టరువద్దకుపరుగెత్తుకువెళ్ళి ఈ ఉదంతం తెలిపారు. అటుతర్వాత వారు మంత్రినికూడా కలుసుకుని తమబంధువులను అన్వేషించడానికి ప్రభుత్వ సహాయం కోరారు. అప్పుడు ప్రభుత్వాధికారులు నౌకా, వైమానికశాఖాధికారులకు వర్తమానంపంపి "రాణా" అనే నౌకను, ఒక విమానాన్ని అన్వేషణకై పంపడానికి ఏర్పాట్లు చేశారు.

అదృష్టవశాత్తు ఒడ్డుకు కొట్టుకువచ్చిన అయిదారుగురు జాలరులు తాము పడ్డ బాధలను వివరించారు. చేపలుదొరికే స్థలానికి వీరు చేరుకోగానే తీవ్రమైన గాలి ప్రారంభమైందట. ఒడ్డుకు చేరడానికి ప్రయత్నిస్తే తెరచాపలుకొన్ని కొట్టుకుపోయాయి. మిగిలినవాటిని యెలాగో తీసుకొని నానాబాధలుపడి వీరు ఒడ్డుకు చేరుకున్నారు. తుపానుగాలిలో చిక్కుకోవడం అప్పుడప్పుడూ జరుగుతూనే వున్నా, ఇంతమంది ప్రమాదానికి గురికావటం ఇదే మొదటిసారి అని ఒక జాలరి చెప్పాడు.

జాలరులను వెదకడానికి వెళ్ళిన విమానం తిరిగివచ్చి, మద్రాసుకు ఈశాన్యంగా 20 మైళ్ళలో 12 పడవలు పడవకు అయిదారుగురు చొప్పున మనుష్యులతో కనబడ్డాయని తెలిపింది. ఈ వార్త "రాణా" నౌకకు తెలియజేయబడగా అది వెంటనే ఆ స్థలానికి వెళ్ళింది. నిన్న రాత్రి 10 45 దాకా 36 మంది జాలరులు రక్షింపబడ్డారు. రాత్రంతాకూడా సెర్చిలైట్లతో నౌక అన్వేషణ సాగించుచూనే వుంది. నేటి ఉదయానికి మరొక నౌక సాయంతో మొత్తం 68 మంది ఒడ్డుకు చేర్చబడ్డారు. 60 మంది తమంతటతామే ఒడ్డుకు చేరారు. మిగతావారికోసం అన్వేషణ సాగుతోంది.

సమ్మెచేసే హమాలీలపై పోలీసు లాఠీచార్జి

8 మందికి గాయాలు: సికింద్రాబాద్ రైల్వేస్టేషను చుట్టూ పోలీసు కాపలా

హైదరాబాద్, జూన్ 19

సికింద్రాబాద్ గూడ్స్ షెడ్ దగ్గర సమ్మె చేస్తూన్న హమాలీలపై నేడుపోలీసులు లాఠీచార్జి చేశారు. తత్ఫలితంగా 8 మంది హమాలీలకు గాయాలు తగిలాయి. అందులో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

గూడ్సుషెడ్లలో సామాను ఎత్తడం [illegible] దించడాలకు ప్రభుత్వం గుత్త పద్ధతి ప్రవేశపెట్టింది. [illegible] సికింద్రాబాదు స్టేషన్లలో హమాలీలు ఈ గుత్త పద్ధతికి తమ నిరసన తెలుపుతూ అది రద్దుకావాలని నాలుగు రోజుల నుండీ సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో మొత్తం 400 మంది హమాలీలు పాల్గొన్నారు.

రైల్వే అధికారులు వీరి కోరికలను మన్నించడానికి మారుగా ఇతర స్థలాల నుంచి కిరాయి హమాలీలను తెచ్చి వారితో పని చేయించుకోవాలని చూశారు. కాని సమ్మె చేస్తున్న హమాలీలు కొత్తగా వచ్చిన కిరాయి హమాలీలను పనిలోకి వెళ్ళి తమపట్టు కొట్టవద్దని బతిమాలుకొంటూ వుండగా పోలీసులు బెత్తాలతో విరుచుకొని

హమాలీలను చెదరి పోవలసిందిగా తొలుత పోలీసులు హుకుం చేశారని, హమాలీలు ఆ హుకుమును మన్నించకుండా పోలీసులపై రాళ్ళురువ్వారని అందుమీదట పోలీసులు బెత్తాలతో హమాలీలను బాదవలసివచ్చిందని అధికారులంటున్నారు.

సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసుదళాలు కాపలా కాస్తున్నాయి. లాఠీచార్జి అనంతరం హమాలీ యూనియను అధ్యక్ష, కార్యదర్శులను పోలీసులు అరెస్టు చేశారు.

హమాలీలకు రైల్వే అధికారులకు వచ్చిన ఈ తగాయిదాలో వెంటనే జోక్యం కలిగించుకుని సమస్యను సమరసంగా పరిష్కరించవలసిందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ గిరిగారికి పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. రామస్వామి ఒక టెలిగ్రాం పంపించారు.

హమాలీల కోర్కె తీరేదాకా సమ్మె సాగుతుందని చర్యాసంఘం సభ్యుడు శ్రీ మల్లిఖార్జునరావు పత్రికల వారికి విశదీకరించారు. హమాలీల కోర్కెలు యివి: (1) గుత్తపద్ధతి రద్దుకావాలి. (2) హమాలీ సహకార సంఘాన్ని గుర్తించాలి. (3) ప్రతిరోజు మజూరుల వేతనం 30 రూపాయిల చొప్పున యివ్వాలి. (4) రైల్వేవారి క్రొత్త [illegible] రేట్లలో నూటికి 5 [illegible].

ఇదే సమస్యపై వరంగల్లులోకూడా హమాలీలు సమ్మె చేస్తున్నట్లు తెలుస్తోంది.

విమాన కంపెనీల మేనేజింగ్ డైరక్టర్ల, జనరల్ మేనేజర్ల సమావేశం ఢిల్లీలో జూన్ 21వ తేదీన జరుగుతుంది.

ప్రజా-సోషలిస్టు పార్టీ కొత్త కార్యదర్శి

అశోక మెహతా స్థానే శ్రీ గోరే నియామకం

బేతుల్, జూన్ 19

ప్రజా-సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నేడు కార్యదర్శి అశోక మెహతాకు సెలవు గ్రాంటుచేసి ఆ స్థానంలో శ్రీ ఎన్. జి. గోరేను పార్టీ కార్యదర్శిగా నియమించింది.

తూర్పు బెర్లిన్‌లో కర్ఫ్యూ గంటల తగ్గింపు

బెర్లిన్, జూన్ 19

తూర్పు బెర్లిన్‌లో సోవియటు అధికారులు విధించిన కర్ఫ్యూ కాలాన్ని రెండు గంటలు తగ్గించారు. ఇదివరలో రాత్రి తొమ్మిదినుండి ఐదు వరకు కర్ఫ్యూ ఉండేది. ఇప్పుడు పదినుండి నాలుగు గంటలకు కర్ఫ్యూ మార్చబడింది.

తూర్పు బెర్లిన్‌లో అల్లరుల వైఫల్యం

మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, జూన్ 18

తూర్పుజర్మనీప్రభుత్వం సకాలంలో తీసుకొన్న చర్యల ఫలితంగా తూర్పు బెర్లిన్‌లోని అల్లరులు విఫలంచెందాయని మాస్కో రేడియో చేసిన ప్రసారాన్ని మాస్కో పత్రికలు ప్రచురించాయి. బెర్లిన్‌లోని ఫాసిస్టులూ, ఇతర అభివృద్ధి నిరోధక వ్యక్తులూ, విదేశ గూఢచారులూ, తూర్పు బెర్లిన్‌లో శాంతికి భగ్నం కలుగచేశారనికూడా మాస్కో రేడియో ప్రకటించింది.

తూర్పు జర్మనీ ఉప ప్రధాని విడుదల

బెర్లిన్, జూన్ 19

తూర్పు జర్మనీ ఉపప్రధాని ఓటో నూష్‌కే తూర్పు జర్మనీకి తిరిగి వచ్చాడు. బుధవారంనాడు దొమ్మీగాళ్లు ఈయనను పశ్చిమ బెర్లిన్‌కు లాక్కు వెళ్ళగా అచట అధికారులు అరెస్టు చేశారు.

నూష్‌కేను ఎత్తుకుపోయినందుకు పశ్చిమ జర్మనీకి తూర్పు జర్మనీ, సోవియటు అధికారులు నిన్న అసమ్మతి తెలియజేశారు.

పశ్చిమ బెర్లిన్ వాసికి మరణశిక్ష

బెర్లిన్, జూన్ 18

తూర్పు బెర్లిన్‌లోని సోవియట్ సైనికాధికారులు, ఒక పశ్చిమ బెర్లిన్ వాసికి నిన్నటి దొమ్మీల్లో పాల్గొన్నందుకు మరణ శిక్షవిధించారు. సోవియట్ కమాండెంటు సైన్యాధికారి జనరల్ డిబ్రోవా ఈ మరణశిక్షను ప్రకటించారు. తూర్పు జర్మనీ అధికార వార్తా సంస్థ ఈ విషయం ప్రచురించింది.

[illegible] మరణ శిక్షను అమలు జరిపినట్లు కూడా [illegible] పశ్చిమ జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది.

పశ్చిమ సేనానుల అభ్యర్థన

బెర్లిన్ జూన్ 19

పశ్చిమ జర్మనీలోని మిత్రరాజ్య సేనానులు ముగ్గురూ, బుధవారం నాటి అల్లరులలో పాల్గొన్న పశ్చిమ బెర్లిన్ వాసులకు ఇకముందు మరణ శిక్ష విధించరాదని సోవియట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కర్నూలుకు ఇద్దరు అధికారులపయనం

భవనాల పరిశీలనకు

మద్రాస్, జూన్ 19

కర్నూలులో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయ వసతుల పరిశీలనకై మద్రాసు ప్రభుత్వ డెవలప్‌మెంటుశాఖ కార్యదర్శి శ్రీ [illegible] ప్రభూ, డిప్యూటీ సెక్రటరీ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఫ్రెడరిక్‌గార్లు పంపబడగలరని తెలుస్తున్నది. భవనాల వసతుల పరిశీలనకై మద్రాసు ప్రభుత్వం ఇద్దరు ఉద్యోగులను పంపగలదని ముఖ్యమంత్రి [illegible] చెప్పారు.

పై యిద్దరు ఉద్యోగులు కర్నూలు, నంద్యాల, డోన్, బనగానపల్లెలు పర్యటించుతారని కూడా తెలుస్తున్నది. (పి. [illegible])

ఈజిప్టు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

కైరో, జూన్ 19

కొత్తగా తీసుకోబడ్డ ముగ్గురు విప్లవ సమితి అధికారులతో సహా ఈజిప్టు యొక్క మంత్రివర్గం నేటిరాత్రి రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ మహమ్మద్ నజీబ్ ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం తర్వాత మంత్రులు మంత్రివర్గ కార్యాలయానికి వెళ్లి రిపబ్లిక్ వ్యవస్థలో మొదటి మంత్రివర్గ సమావేశం జరిపారు.

ఈజిప్టు బాలరాజుకు ఇంతవరకు రీజెంటుగావున్న మహమ్మద్ అబ్దుల్ మునీమ్ నేడు క్రింది ప్రకటన చేశారు:

"రిపబ్లిక్ అధ్యక్షపదవిని స్వీకరించినందుకు జనరల్ నజీబ్‌ను అభినందిస్తున్నాను. రిపబ్లిక్ రాజ్యాన్ని [illegible] ఎల్లప్పుడు కోరుతూవున్నాను. ఇకమీదట కూడా ఈజిప్టుపౌరుడుగా నాదేశంపట్ల విశ్వాసంతో వుంటాను."

రిపబ్లిక్ ఉత్సవాలకోసం రేపు సెలవుగా ప్రకటించబడింది. అయితే అధికారపూర్వకంగా జూన్ 18 రిపబ్లిక్ దినంగా వుంటుంది.

కృష్ణానది నీటిమట్టం

[illegible] 3 [illegible]

విజయవాడ, జూన్ 20

కృష్ణానది నీటిమట్టం నేడు ఉదయం ఎగువ 3.1 అడుగులున్నది. నేడు 12 గంటలకు యిక్కడ అందిన సమాచారాన్ని బట్టి కర్నూలువద్ద నది నీటి మట్టం 1½ అడుగులవరకు పెరిగిందని తెలుస్తోంది.

కృష్ణా ఈస్టర్న్ డెల్టా హెడ్ స్లూయిస్‌వద్ద నీటిమట్టం 9 అడుగులు; వదిలినది 3965 ఘనపుటడుగులు. కృష్ణా వెస్టర్న్ డెల్టా మెయిన్ కెనాల్ (సీతానగరంవైపు) 7.6 అడుగులు. వదలిన నీరు 1880 ఘనపుటడుగులు.

ఏలూరు కాలువ నీటిమట్టం: 8.[illegible] అడుగులు; వదలిన నీరు 790 ఘన అడుగులు. రయివస్ కాలువ నీటిమట్టం 7.3 అడుగులు; వదలిననీరు: 1880 ఘనఅడుగులు. బందరుకాలువనీటిమట్టం 8 2 అడుగులు; వదలిన నీరు 1495 ఘన అడుగులు.

ప్రస్తుతం కాలువలకు వదలిన నీరు వ్యవసాయానికి బాగా సరిపోతుందని తెలుస్తోంది.

రైళ్ళ రాకపోకలలో ఆలస్యం

వర్షంవలన రైల్వేలైనులకు గండ్లుపడిన ఫలితంగా

విజయవాడ, జూన్ 20

గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలవలన రైళ్ళ రాకపోకలలో ఆలస్యం జరుగుతోంది. గత రాత్రి కలకత్తానుండి మద్రాసువెళ్ళే మెయిల్ 5 గంటలు ఆలస్యంగా వచ్చింది. ఈస్టర్న్ రైల్వే లైనుకు వర్షంవలన అచ్చటచ్చట గండ్లుపడడం వలన ఈ అంతరాయం కలిగింది. నేటి ఉదయం మద్రాసు మెయిల్, జనతా ఎక్స్‌ప్రెస్‌లుకూడా గంట ఆలస్యంగా వచ్చాయి.

ఏజెంట్లు కావలెను
సోవియట్ తదితర అభ్యుదయ సాహిత్యములను అమ్ముటకు ఏజెంట్లు కావలెను. వివరాలకు:
PROGRESSIVE TRADERS,
134 Shambazar Street,
CALCUTTA - 5

నగరంలో సినిమాలు
21—6—53

శ్రీదుర్గాకళామందిరం
పావుకారు
యన్. టి. రామారావు, జానకి
3 ఆటలు

శ్రీమారుతిసినిమా
హమారి దునియా
కిషోర్ సాహూ, [illegible]
ఉదయంతో 4 ఆటలు

శ్రీసరస్వతి
ఇన్‌స్పెక్టర్ (తెలుగు)
అంజలీదేవి, బాలచందర్, [illegible]
4 వ వారం మూడు ఆటలు

శేష్ మహల్
అనార్కలీ (హిందీ)
బీనారాయ్, ప్రదీప్‌కుమార్
ముబారక్
2 వ వారం ఉదయంతో 4 ఆటలు

శ్రీలీలామహల్
పంచరంగుల చిత్రం
TEXAS CARNIVAL
ఉదయంతో 4 ఆటలు

నవ చైనా అధినేత
మావో జీవిత చరిత్ర
బాల్య — యౌవ్వన
భారతదేశంలో మొదటి సారిగా ప్రచురింపబడినది
పేజీలు: 116 వెల: 1—0—0
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ:— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్‌హాంపేట, విజయవాడ
సంపాదకవర్గం:— మద్దుకూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు